www.vaaradhionline.com

విఘ్నాంతి

ఆచార్య ఆత్రేయ

www.vaaradhionline.com

ప్రశ్నార్థకం

[నాటకం]

రచన

ఆచార్య ఆత్రేయ

అరుణారేఖా పబ్లికేషన్స్

నెల్లూరు

www.vaaradhionline.com

కృతజ్ఞత :

" విశ్వశాంతి " ప్రారంభంలో వినిపిస్తున్న

" ఏ దేశచరిత్రజూచినా " అన్న గేయం

మహాకవి : శ్రీ శ్రీ గారి మహాప్రస్థానాన్నానుండి తీసుకున్నందుకు-

★

శ్రమ అనుకోకుండా తమ పత్రికలో వరుసగా "విశ్వశాంతి"ని

ప్రకటించిన జనవాణి పత్రికాధిపతులకు -

★

దీర్ఘకృషితో, తొలిసారిగా "విశ్వశాంతి" ని ప్రదర్శించి

ఏలూరి సంస్కృతి మహాసభల్లో ప్రథమ బహుమాన

ప్రాప్తతకు, కారకులైన విజయవాడ

ఆర్ట్థియేటరు వారికి -

మొదటికూర్పు

1953 జనవరి

ప్రకాశకులు :

నారపరెడ్డి

ఆంక్షం

"యుద్ధం కావాలి"

అనే

'మనుష్యులకు'

ప్ర కా శి క

★

ఆచార్య ఆత్రేయగారు రచించిన "విశ్వశాంతిని" పుస్తక రూపంలో ప్రకటించే గౌరవం మాకు లభించింది. ఆత్రేయగారు అనేక అభ్యుదయ నాటకాలు వ్రాసి ఆంధ్రదేశానికి అందించారు. అందించడమే కాదు, తెలుగు నాటకరంగానికి, నూతన పోకడలను ప్రవేశపెట్టారు.

ఆయన రచనలను నాటకాలనడంకంటే, జీవితాలు, విప్లవాలు, జ్వాలలు అంటే సరిపోతుందేమో? కోటానుకోట్ల పీడితజన బాధావేదనంతో జ్వలించిపోతున్న అగ్నిపర్వత మాయన హృదయం. విభిన్న ప్రకృతులైన, రాక్షసునకు- మానవునకు జరుగుచున్న అనుదిన సంఘర్షణతో, మానవవిజయానికి, మానవపురోగమనానికి మార్గాలు అన్వేషించింది. ఆవేదనపడ్డది.

అందుకనే ఆయన కలం విసిరిన ప్రతిమాటా, అణగారిపోతున్న జనహృదయంలో విప్లవ జ్వాలలు వెలిగిస్తుంది. భూకంపాలు పుట్టిస్తుంది. నిరాశా సముద్రాల్లో తుపానులు రేపుతుంది. నరహంతకుల గుండెలపై పిడుగులు కురిపిస్తుంది.

కరుణామూర్తి గౌతమబుద్ధుని ధర్మాలనుంది – అహింసాశీలి గాంధీమహాత్ముని పలుకుగల పరివర్తనా సూత్రాలతో, మానవజాతిని పీడిస్తున్న సమస్యా పరిష్కారానికి ప్రయత్నం జేశాడు నూతన జాగృతితో, ఆత్మపరిశీలనకు ప్రేరేపించాడు.

తాత్కాలిక సమస్యల నాధారం జేసికొని, హృదయాలపై సంఘం కప్పిన మాయ పొరలను చీల్చి పీడక స్వరూపాలను నగ్నంగా చూపించాడు. జనాన్ని వుద్భూత లూగించాడు అవి మహోజ్జ్వల తేజంతో వెలిగాయి, అంతే.

కానీ యేదో అసంపూర్ణత, అస్పష్టత, జనంలో మిగిలింది.

ఆయన్నూ వేధించింది. ఆ వేదనా తపస్సుకు,— వరము — ఆ దీర్ఘాన్వేషణకు. ఫలితము విశ్వశాంతివంటి వుత్తమ నాటకం మనకులభించింది.

విశ్వశాంతి ద్వారా ఈ సమస్యలకు మూలకారణమైన వ్యవస్థోపనాదులనుండే బయలుదేరి, మానవజాతికి మహా అపాయంగా పరిణమించిన యీ వ్యవస్థాక్రిమాన్ని, దాని అంతిమ ఫలితాలైన, నిజ్ఞానపు వెల్తితలలను, మన కళ్ళయెదుట నగ్నంగా ప్రదర్శించి, సూక్ష్మంగా తప్పినివారణోపాయాలను సూచించి, మనలను కార్యోన్ముఖులను గావించాడు.

ఒక కుటుంబాన్నాధారంగా జేసుకొని, విశ్వజన జీవనసమస్యనే కదిపిన యీ నాటకంలో — మాతృమూర్తి భూదేవి కన్నబిడ్డలే పెద్దాడు— చిన్నాడుకూడా, అయితే. పెద్దాడు కొద్దిమందిగావున్న నరరక్త భోక్తల ప్రతివిధి తన దోపిడి సాగడానికి, తన నిధులు పెంచడానికి, ధనబలంతో, సంఘం తనకిచ్చిన అవకాశాల నుపయోగించుకొని, విజ్ఞానాన్నే మానవమారణ సాధనాలుగా మారుస్తున్నాడు. చిన్నాడు పీడింప బడుచున్నకోటానుకోట్ల మానవుల జీవనవాంఛా ప్రతిబింబం.

ఈ రెండు భావాల సంఘర్షణలో కరుణామయి భూదేవి, స్వేచ్ఛా శాంతులకోసం పోరాడుతున్న తన చిన్నబిడ్డలపైపు నిలిచి మానవ మారణాయుధాలతోపాటు, పెద్దాణ్ణి, శాంతిస్థాపనకు అడ్డం తొలగిస్తులది ప్రజాబలం — పశుబలాన్ని జయిస్తుంది.

యుద్ధ వాతావరణంతో, ప్రపంచ హృదయమే కల్లోలితమౌతున్న యీ సమయంలో, ఒక మహత్తర సందేశాన్నందిస్తున్న "విశ్వశాంతి" ని పుస్తక రూపంలో ప్రకటించి మీకు సమర్పించే భాగ్యము గలిగినందుకు మేము సంతోషిస్తున్నాము.

ఇట్లు,
ప్రకాశకులు.

విశ్వశాంతి

ఏలూరులో ఆంధ్రిరాష్ట్రి శాంతి కమిటీవారిచే జరుపబడిన సాంపక్రృతిక మహాసభల్లో ఆంధ్రి ఆర్టు థియేటరు – విజయవాడ వారిచే 31–8–52 న ప్రిదర్శింపబడి ప్రిదర్శనములోను, రచనలోను ప్రిథమ బహుమతి పొందబడినది.


నాటి నటీనటులు

★

పెద్దాడు :—	అదిశేషయ్య.
చిన్నాడు (విశ్వం) :—	సత్యం.
సిపాయితాత (అమరయ్య) :—	వెంకటేశ్వర్రావు.
సైంటిస్టు :—	హరినారాయణ.
మాష్టరు :—	వీరయ్య.
సుబ్బయ్య :—	శివరామకృష్ణయ్య.
కార్మికుడు :—	అప్పలస్వామి.
హోటల్ బాయ్ :—	కృష్ణమూర్తి.
తోటి సైనికుడు :—	రెంటాల.
స్వాములవారు :—	చలపతిరావు.
భూదేవి :—	సూర్యరత్నకుమారి.
సమత :—	మృణాళినీదేవి.
శాంతి :—	సుశీల.

———

— విశ్వశాంతి —



6

భూదేవి ఇల్లు. చాలా పెద్దదే. ఒక పెద్దహాలు. హాలులోనికి మేడ మెట్లు దిగుతూన్నాయి. మేడమెట్ల దగ్గరగా ఒక బ్లాక్‌బోర్డు. గోడలో పెద్ద కిటికీ లున్నాయి. రెండు భూగోళ పటాలున్నాయి. ఒకమూల రేడియో. ఒక టేబిల్. దాని మీద పెద్దగ్లోబు. దాని కిరుప్రక్కల రెండు మరఫిరంగుల బొమ్మలు. దాని ముందు ఒక ఏరోప్లేన్ బొమ్మ. ఒకవైపు పుస్తకాలు పేర్చిన షెల్ఫు.

(తెర ఎత్తక పూర్వం. ఒక గంభీర కంఠం)

ఏదేశ చరిత్ర చూచినా
ఏమున్నది గర్వకారణం ?
నరజాతి చరిత్ర సమస్తం
పరపీడన పరాయణత్వం.

నరజాతి చరిత్ర సమస్తం
పరస్పరాహరణోద్యోగం :

నవజాతి చరిత్ర సమస్తం
రణరక్త ప్రవాహ సిక్తం.
బీభత్సరస ప్రధానం!
పిశాచగణ సమవాకారం!

నరజాతి చరిత్ర సమస్తం
దరిద్రులను కాల్చుకుతినడం.

బలవంతులు దుర్బలజాతిని
బానిసలను కావించారు:

నరహంతలు ధరాధిపతులై
చరిత్రమున ప్రసిద్ధికెక్కిరి.

రణరంగం కానిచోటు-
భూస్థలమంతా వెతికిన దొరుకదు:

గతమంతా తడిసె రక్తమున!
కాకుం టే కన్నీళ్ళులతో.

(పాట కాబోయే ముందుగానే తెర మెల్లగా విడిపోతుంది. మొదట గిర్రున తిరుగుతూంటే గ్లోబు కనుపిస్తూంది. తరువాత దాని కిరుప్రక్కలావున్న మరఫిరంగులు; ఆతరువాత బల్లదగ్గర కుర్చీలోకూర్చున్న ఒక 12 యేళ్ల అమ్మాయి కనుపిస్తూంది. ఆ అమ్మాయి కలమూ, తలా ఒకచేత్తో పట్టుకొని, ఇంకొకచేత్తో గ్లోబును తిప్పుతూ, తదేకధ్యానంగా బల్లమీదవున్న పుస్తకంవైపు చూస్తూంది. తెర పూర్తిగా విడిపోయింది. పాట అయిపోయింది. ఒక్కక్షణం)

అమ్మాయి

యుద్ధం! యుద్ధం! పాడుయుద్ధం! నాశనమైన యుద్ధం! నల్ల

బొగ్గులైన యుద్ధం ! తాడు తెగిన యుద్ధం ! వెధవ యుద్ధం ! (ఇంకా రోటికొచ్చిన తిట్లుతిడుతూ, పుస్తకం విసిరికొట్టి, కాళ్లు కొడుతూ మారాంపెట్టే పిల్లలా నగం ఏడుపు నగం కోపంగా అంటుంది.)

(భూదేవి పచ్చింది మెల్లగా. ప్రశాంతమైన ముఖం. మంచి అందగత్తె ఎప్పుడూ చిరునవ్వు . ఆమె కెంత వయసయిందో ముఖాన్ని పట్టి చెప్పలేం. నిరా డంబరంగావుంది.)

భూదేవి

సమా! ఏమిటమ్మా అది?

సమత

అమ్మా! ఏంటమ్మా యీాయుద్ధం! పాడు యుద్ధం! ప్రాణాలు తీసేస్తుంది.

భూదేవి

ఏంటమ్మా? యుద్ధం ఏమిటి?

సమత

అది కాదమ్మా! యుద్ధమంటే ఏమిటి? ఎందుకొస్తుంది యుద్ధం? దానివల్ల ఏంలాభం?

భూదేవి

సమా! నీకు పిచ్చేం! రా! స్కూలుకెళ్దువు!

సమత

నేను పోను పోనూ! నేనీరోజు స్కూలుకెళ్లను. స్కూలు కెళ్తే పంతులుగారు కొడతారమ్మా!

భూదేవి

ఎందుకు?

సమత

పంతులుగారు యుద్ధాన్ని గురించి కాంపోజిషన్ రాసుకు రమ్మన్నారు. వెధవయుద్ధం. ఆయనకింకేమి దొరకలా రాయమన టానికి!

భూదేవి

(నవ్వి) స్కూల్లో కాంపోజిషన్లే లోకీ పాకిసయా యుద్ధాలు? హుఁ- మిమ్మల్నన్నా శాంతిని గురించి రాయమనకూడదూ?

సమత

అవునమ్మా! శాంతయితే బలేగా రాసేసేదాన్ని!

భూదేవి

నీకేం తెలుసు శాంతిని గురించి?

సమత

తెలుసమ్మా! నాన్నగారేం అప్పుడు మంత్రాలు చదివేవారు, చివరేం ఎప్పుడూ ''ఓం శాంతి శ్శాంతి శ్శాంతి'' అనేవారు. ఏంటి నాన్నా శాంతంటే అని అడిగాను. చెప్పారు. నాకు బాగా తెలుసు.

భూదెవి

చెప్పు...శాంతంటే ఏంటి?

సమత

శాంతంటే...మరి.. శాంతంటే అందరూ బాగా హాయిగా వుండటం. కదమ్మా?

భూదేవి

(ప్రేమగా దగ్గర చేర్చుకొని) అంతే తల్లీ!

సమత

మరి యిప్పుడు చెప్పమ్మా యుద్ధమంటే ఏంటి?

భూదేవి

యుద్ధమంటే శాంతిగా లేకపోవడం. అంటేమంటి చెప్పు!

సమత

అంటే అందరూ బాగా హాయిగా, లేకపోవడం, అంతే గదమ్మా

భూదేవి

అందరూ కాదమ్మా, కొందరు - కాదు - చాలామంది.

సమత

అయితే యుద్ధంలో కొందరు బాగాహాయిగా వుంటారమ్మా?

భూదేవి

ఆఁ-

సమత

ఆళ్లెవరూ ?

భూదేవి

అదంతా నీ కెందుకు లేమ్మా. నీ కర్థంకాదు. వద్దులే.

సమత

ఏంటోమ్మా వెధవయుద్ధం !

భూదేవి

యుద్ధంఎప్పుడూ వెధవ దేతల్లీ !

సమత

ఉండమ్మా రాసుకుంటూ - యుద్ధంఎప్పుడూ వెధవదే (రాసుకొంటుంది)

భూదేవి

రాయకు తల్లీ రాయకు. పెద్దదానివై బాగా చదువుకొంటే నీకే తెలుస్తుంది. ఇంతలో బహుశా నీకన్నీదటే ఇంకో యుద్ధం నువ్వు చూస్తావు !

సమత

యుద్ధం వస్తుందామ్మా ?

భూదేవి

వస్తుందటతల్లీ! పెద్దవాళ్లందరూ వస్తుందంటున్నారు, కనీసం పెద్దవాళ్లందరూ కలసి రప్పిస్తారు.

సమత

పెద్దవాళ్లంటే ఎవరమ్మా ?

భూదేవి

మీ పెద్దన్నయ్యలాంటివాళ్లు. మీ పెద్దన్నయ్య యీవూరికి పెద్ద. ఇలాంటివాళ్లూ. అంతకుమించినవాళ్లూ చాలామంది ఉన్నారు. ప్రపంచలో వాళ్లందరూ కలిసి యుద్ధాన్ని తప్పక రప్పిస్తారులే...

సమత

బలే... ఇంకేం... యుద్ధాన్నిచూస్తూ రాసేస్తా. ఫస్టు మార్కులు దంచేస్తా...

భూదేవి

(బాధగానవ్వి) పిచ్చితల్లీ! (గ్లోబును అప్రయత్నంగా తిప్పుతూ)

విశ్వశాంతి

యుద్ధాన్నిగురించి నువ్వు నిజంరాయలేవు రాస్తే మీ పంతులు మార్కులివ్వడు. యుద్ధాన్నిగురించి ఇంతవరకూ ఎవరూ నిజం రాయలేదు.

సమత

నేనురాసేస్తా... నిజంరాసేస్తా... చెప్పమ్మా, మార్కులివ్వకపోతే మాస్టారుతో పోట్లాడుతా-

భూదేవి

వినమ్మా! ప్రపంచముపుట్టిననాటినుండి నేటిదాకా యుద్ధాలు ఎక్కడోచోట, దేనికోఒకదానికి. ఎవరో ఒకరు, ఏదోఒక విధంగా చేస్తూనేవున్నారు; ప్రతియుద్ధం శాంతి ఒడంబడికలతోనే ముగిసింది. ముగిసిందని అనుకున్నాం. కానీ ఆగలేదు. యుద్ధం ఒక విచిత్రమైన పుండు.

సమత

ఉండమ్మా .. మెల్లగాచెప్పు .. యుద్ధం ఒక విచిత్రమైన పుండు. (రాసుకోబోతుంది)

భూదేవి

రాయకమ్మా! విను. ఈ పుండు పైకి మానిపోయినట్లే అగుపించేది. కాని లోలోపలే పురుగులా తొలుచుకొనిపోయి, ఎక్కడో మళ్లాపైకిలేచేది. ప్రతియుద్ధం అంతకుపూర్వపు యుద్ధంకన్నా భయంకరంగా, బాధగా, బీభత్సంగా తయారై వ్యాపించేది. ఎందరో జయించారు. ఎందరో ఓడారు. ఎందరో చచ్చారు. ఎందరో బ్రతికీచావకుండా బైటపడ్డారు. అయినా యుద్ధాలు ఆగలేదు, జరుగుతూనే వున్నాయి.

సమత

ఉండమ్మా రాసుకుంటా. బాగా చెప్తున్నావు.

మంచిది

రాసుకోకు. ఇదంతా రాస్తే నీకు మార్కులురావు. విను. ఈ భూమిమీద ప్రాణం ఎప్పుడు మొదలిందో ఎవ్వరూ ఎరగరు. కానీ ఆనాటినుంచి, ప్రాణంమొదలిన నాటినుంచి, యుద్ధం జరుగుతూందట. తిండికోసం యుద్ధం, ఉండడానికి నీడకోసం యుద్ధం, ఆడదానికోసం యుద్ధం...ఆస్తికోసం-పిల్లలకోసం-ప్రేమకోసం-డబ్బుకోసం-కీర్తికోసం-యుద్ధం! యుద్ధం! వేదాంతులు చెప్తారు. జీవితానికి మృత్యువుకూ ఎప్పుడూ యుద్ధం జరుగుతూందని. చివరికి మృత్యువే గెలుస్తుందట. దాంతో యుద్ధం ఆగిపోతుందట.

సమత

అమ్మా ఏంటమ్మా! ఏదో గొడవగా చెప్తున్నావు?

మంచి

లేదు. వినమ్మా! (అ పేగంతో) పెళ్లాంకోసం ఏమీ శోకర్యం లేని కొన్ని వేలమంది అమాయకుల్ని బలిజేసిన రాముడు, ఒక్క ఆడదాని కోసం తన ప్రజల్ని నాశనంజేసిన రావణుడు శూరులు. ఇంటిగొడవ లేవో పెంచుకొని, ఏ జోలీ శొంటీ ఎరగని జనాన్ని యుద్ధం పేరిట, ధర్మంపేరిట కురుక్షేత్రంలో బలిపెట్టిన పాండవులూ, కౌరవులూ మనకు వీరాధివీరులు. కీర్తికోసం రాజ్యాలను జయిస్తూ అందువల్ల ఏ లాభమూ పొందని జనాన్ని లక్షలు లక్షలుగా మారణహోమం చేసిన సీజరు, అలెగ్జాండరు, గజ్నవీ అందరూ మనకు భ్రూజ్యాలు, వాళ్ళని. ఆ నరహంతకుల్ని కన్నవాళ్ళందరూ వీరమాతలు. దేశా

నికి వాళ్లకి దివ్యమణులు (ఆవేశం అదుపుతప్పింది) రాజభక్తి, దేశభక్తి, దైవభక్తి, ఇవన్నీ మనకుండాల్సిన గొప్పగుణాలు. ఈగొప్పగుణాలతోనే మనం యుద్ధాలు చేసాం. రక్తనదులు పారించాం భూమాతను నెత్తురుతోనే అభిషేకం చేసాం. (బలహీనంగా నవ్వి) మొదట - మొదట అసిసీతికి కొంత సీతిని, అకృత్యానికి కొంత కృత్యాన్ని, అధర్మానికి కొంత ధర్మాన్ని ఏర్పరచుకొన్నాం. కుళ్ళిన పుండుకు సెంటుపూసుకున్నట్లు యుద్ధాలకు కొన్ని నియమాలను నియమించుకున్నాం. పిల్లల్ని, ఆడవాళ్లని, ముసలీ ముతకనీ చంప కూడదన్నాం. రాత్రిపూట యుద్ధం కూడదన్నాం. ముందుగా చెప్పికానీ పై బడకూడదన్నాం. అంతా...పోయింది ...లీగ్ ఆఫ్ నేషన్స్ అన్నాం. భద్రితా సంఘం -యు. ఎన్. ఓ. అన్నాం. అంతర్జాతీయ యుద్ధ సూత్రాలన్నాం ..పోయింది...సివిలియన్స్‌ను చంపకూడదన్నాం. తప్పా. అట్టుంభాంబు వేయకూడదంటున్నాం... వేసేస్తాం...మనం యిప్పుడు కేవలం బొమ్మలాపట్టి ఎలుకలం. మృత్యువు ఏరూపంలో, ఎప్పుడు వస్తుందో ఎరగం, మనం మనుష్యులం - నాగరికులం.. మనంమునుముకుపోతున్నాం...

(ఇక మాట్లాడలేక కూలబడుతుంది. గ్లాడ్ తిరుగుతూనేవుంది.)

సమత

(ఇంతవరకూ తెల్లముఖంవేసి వింటూంది. రాతిబొమ్మలా నిలబడిపోయింది. మెల్లగా అమ్మ దగ్గరకుపోయి చాలా మెల్లగా) అమ్మా!

భూదేవి

తల్లీ! (కన్నీళ్ళు తుడుచుకొంది.)

సమత

ఎందుకమ్మా ఏడుస్తున్నావు?

చూచాయి

ఏమీలేదు...ఏమీలేదు. లేమ్మా ఇంకెప్పుడూ యుద్ధాన్ని గురించి నన్నడక్కు...

సమత

లేదమ్మా.

(సిపాయి తాత; పేరు అమరయ్య– పచ్చాడు. సన్నగా పొడుగ్గా వున్నాడు. కళ్లకు జోళ్లు. ఎంతో అనుభవం కల ముఖంలా అగుపిస్తూంది. గడ్డం కొద్దిగా ఎదిగుంది. వాకిలి పగ్గర ఆగి)

అమరయ్య

నమస్కారంమ్మా!

చూచాయి

అమరయ్యా! కూచో...వస్తా... (చరచరలోపలి కెళ్ళింది.)

అమరయ్య

(కాస్త విస్తుపోయి, ఆమెపంక చూచాడు. ఆమె వెంబడే వెళ్తాన్న సమును చూచి) సామ్రాజ్యమ్మా!

సమత

ఏంటి సిపాయితాతా! నన్నా పేరుతో పిలవ్వొద్దు.

అమరయ్య

ఏంమ్మా ఏం?

సమత

అది మా పెద్దన్నయ్య పెట్టినపేరు. ఏంబాగోలా!

అమరయ్య

మరి ఏమని పిలవమన్నావు?

సమత

మాచిన్నన్నయ్య, అమ్మాపిలిచేటట్టు ''సమా'' అని పిలు.

అమరయ్య

''సమా'' అంటే?

సమత

మాచిన్నన్నయ్య పెట్టాడు. ''సమత''అని. ఎంతో బాగుంది.

అమరయ్య

''సమత! సమత!'' (సవ్వి) బాగానేవుంది అయినా మాచిన్నన్నయ్యకు ఇట్లాంటిపేర్లే దొరుకుతుంటాయి. మొన్న మాళ్ళో ఆచివర ఓచైనా అమ్మాయి వుంది చూచావ్?

సమత

ఆఁ ఆఁ తెల్లగా - ఇట్టావుంటుందే.

అమరయ్య

ఆఁ, ఆ అమ్మాయికి పిల్లపుడితే ''అభ్యుదయం'' అని పెట్టాడు పేరు. వాళ్లు నోరుతిరక్క అల్లాడిపోతున్నారు. (పెద్దగా నవ్వాడు, సముకూడా నవ్వింది) అదిసరేగానీమ్మా - అమ్మేంటి అలా వెళ్లారు? నన్ను చూచీ చూడకుండా వెళ్లారు? సిపాయివికాద భూదేవమ్మకు కోపంరాలేదుగదా?

సమత

నీవిూదేంలేదు తాతా! నావలే అమ్మకు...

అమరయ్య

ఏంచేసావేం? ఇంట్లోవున్న కూరానారా డబ్బూ దస్కం అందరికి పంచిపెట్టేసావా?

సమత

అట్లాచేస్తే అమ్మకెప్పుడూ కోపం రాదుతాతా

అమరయ్య

మరి?

సమత

మరి- ఈరోజు మా మాస్టరుగారు యుద్ధాన్ని గురించి కాంపోజిషన్ రాసుకు రమ్మన్నారు.

అమరయ్య

కాంపోజిషన్! అంటే ఏంటమ్మా!

సమత

కాంపోజిషన్! తెలీదు? యుద్ధమంటే ఏమిటి? యుద్ధం ఎప్పుడు? ఏలా పుట్టింది? యుద్ధంవల్ల లాభమా, నష్టమా? యుద్ధం వుండాలా? వుండకూడదా? ఇదంతా రాయాలి!

అమరయ్య

అదాహో!

సమత

అమ్మనడిగాను, ఏంచెబుతో చెప్పి వేడుస్తూ కూచున్నాది.

అమరయ్య

పిచ్చితల్లీ! అమ్మ నడిగావా యుద్ధాన్ని గురించి?

సమత

తెలీక అడిగాతాతా!

అమరయ్య

పోనీలే! నీకు యుద్ధాన్ని గురించి నే చెప్తానమ్మా ఎన్ని పుస్తకాలు కావాలన్నా రాసుకో!

సమత

నిజంగానా తాతా?

అమరయ్య

అవునమ్మా! అసలు సిపాయి తాతని నాకు పేరెందు కొచ్చిందో! తెలుసా?

సమత

ఎందుకు?

అమరయ్య

నేను రెండు యుద్ధాలు చూచాను. చూట్టంకాదు యుద్ధా లలో పనిచేసాను. ఎన్నో దేశాలు చూచాను. ఎన్నోఏంటి! అన్ని దేశాలూ చూచాను. అన్ని దేశాల మనుష్యులూ పుట్టటం-చావటం-నవ్వటం-ఏడవటం-అన్నీ చూచాను. నాకిప్పుడు డెబ్భై ఏళ్లు పైబడింది.

సమత

డెబ్భై ఏళ్లే!

అమరయ్య

అవునమ్మా- డెబ్భై ఏళ్లు! ఇన్ని ఏళ్లకి, ఇన్ని దేశాలు తిరిగి రెండు యుద్ధాలలో పనిచేసి, చావకుండా బైటపడి, నేనునేర్చు కున్నది ఒక్కటేవిషయం తల్లీ. ఒక్కటే ఒకటి! చెప్పమన్నావా?

నమత

ఏమిటితాతా అంత గొప్పవిషయం?

అపురవ్యా

ఏమిటంటే... మనుష్యులందరూ ఒక్కటే అని...అన్నిదేశాల్లో చూచాను. అందరూ మనలాగే నవ్వుతారు. ఏడుస్తారు. మనలాగే తింటారు. అందరికీ సుఖం దుఃఖం ఆకలి అన్నీ ఒకటే. అందరికీ ప్రాణాలంటే తీపివుంది. అందరికీ సుఖంగా బతకాలనివుంది. కూడూ గుడ్డా అందరికీ కావాలి. రంగులు తేడా, మాటలు తేడా, ఆచారాలు: అలవాట్లు తేడా అంతే. అందరూ యీబ్రతుకును హాయిగా చేసుకోవాలనే ప్రయత్నిస్తూన్నారు. ఎట్లా ఆలోచించినా, ఎట్లాచూచినా, చివరికి అందరూ ఒకటే అనిపిస్తుందమ్మా.

నమత

(నవ్వి) ఓ- ఇంతేనా? ఇదెప్పుడో బుద్ధుడు, ఏసుక్రీస్తు చెప్పారట. మాపుస్తకాల్లో వుంది.

అపురవ్యా

పుస్తకాల్లో వుందేమోకానీ ఇదేరకంగా అన్నిదేశాల్లో అందరూ, నాతోపనిచేసిన వాళ్లందరూ అనుకొంటున్నారు. ఏపుస్తకాలు చదవకుండానే మాలోమాకే వచ్చేసింది తీర్మానం. పెద్దాళ్లల్లో ఎట్లావుంటుందో నాకు తెలీదు కానీ మాబోటి వాళ్లందరిలో ఇదేఇదివుంది. నాకు చూడబోతే లోక మంతా ఒకనాటికి ఒక్కటై పోతుందని పిస్తుందమ్మా!

నమత

పోతాతా! యుద్ధాన్నిగురించిచెప్పుమంటే ఇదానువ్వు చెప్పేది?

అపురూప్య

చెప్తాతల్లీ చెప్తా. చెప్పటంకాదు యుద్ధమంటే! ఏంటో నీ కళ్లకు కట్టినట్లు చూపిస్తా. తొందరపడకు. పెద్దాణ్ణికదూ? ఏదో చెప్పబోయి ఏదో చెప్తున్నా!

సమత

యుద్ధం చూపిస్తావా?

అపురూప్య

యుద్ధంలో మంచి మంచి కథలున్నాయి. చెప్తా. ముందు యుద్ధమంటే ఏంటో చిన్న చిట్కాలో చెప్పనా? చూడమ్మా - ఇది నాకాలు - ఇది నాచేయి - ఇది నాకన్ను -(ఒక కన్ను కాలు- చేయి తీసి బల్లమీద పెడ్తాడు.)

సమత

(దెయ్యాన్ని చూచినట్టు) తాతా! (కళ్లు మూసుకుంది.)

అపురూప్య

భయపడకమ్మా! ఏమీలేదు. యుద్ధంలో ఇవినూరోవంతు లేదు. ఈలా రోజుకు కొన్నివందలు, వేలు పోతుంటాయి. ఈ మాత్రానికే భయపడితే ఎట్లా?

సమత

! (ఇంతవరకు కళ్లుగట్టిగా మూసుకున్నది. మెల్లగా కళ్ళుతెరచి ఆ కాలు, ఆచేయి. కన్ను ఒక టొకటిగా తీసి చూస్తూంది. ఆమె ముఖంలో భయమూ దుఃఖమూ అధికమవుతున్నాయి. తనకాలు, కన్ను, చేయి చూచుకొంది)

అపురూప్య

(బల్లమీద అనుకొని నవ్వుపంక చిరునవ్వుతో చూస్తూన్నాడు.)

సమత

(ఆతిదీనంగా తాతవైపుచూచి) తాతా!

అమరయ్య

ఏంమ్మా!

సమత

ఇంకా చెప్తానా తాతా!

అమరయ్య

వద్దా తల్లీ?

సమత

(ఇటటు తిరిగి) చెప్పు తాతా! ఇంకా చెప్పు.

అమరయ్య

మరి ఇట్లా భయపడితే ఎట్లా?

సమత

భయపడనులే తాతా! చెప్పు. ఇంకా ఎంతసేపు చెప్తావు?

అమరయ్య

గంటన్నర—

సమత

సరే చెప్పుతాతా.

అమరయ్య

ఆలాగే కూచోతల్లీ! ఇవన్నీ తొడుకోకూనీ... అప్పుడు కానీ నీకు యుద్ధం చూపించలేను. (అవన్నీ తొడుకొంటున్నాడు. బయట కారు ఆగినచప్పుడు) పెద్దన్నయ్య వచ్చాడేమో!

సమత

వస్తే ఏం?

అమరయ్య

ఆఁ ఏంలేదుతల్లీ !

(పెద్దాడు టకటక వచ్చాడు. మంచి ఒడ్డూ పొడుగు—మనిషి చాలా గంభీరంగా వున్నాడు. కమ్మగా నవ్వుతాడు.)

పెద్దాడు

ఏంటోయ్ ఏవో కబుర్లు చెప్తూన్నావు మా సామ్రాజ్యానికి!

సమత

అన్నయ్యా ? నీకెన్నిసార్లు చెప్పాను నన్ను సమత అని పిలవాలని.

పెద్దాడు

సమతలేదు వంకాయ్ లేదు ! వూరోక్కో ! వెధవపేరు.

సమత

ఊఁ— అయితే నీతో నే మాట్లాడను.

పెద్దాడు

ఊఁ— ఏంటోయ్ కబుర్లు ?

అమరయ్య

ఏంలేదుబాబూ అమ్మాయిగారు యుద్ధాన్నిగురించి అడిగితే నాకు తెలిసింది, చెప్తున్నా.

పెద్దాడు

యుద్ధాన్ని గురించి యిూ కాలంలో ఒకరు చెప్పడమేమిటి ? ఏం సామ్రాజ్యం ! నీకు తెలీదూ ? ఛీ ! ఏం పిల్లవి ? పేపరు చదివితేనా! మొన్న టీ యుద్ధం అయిపోయింది.

అమరయ్య

ఎక్కడైపోయిందిబాబూ ! ఏదో మూల జరుగుతూనేవుంది.

పెద్దాడు

అవున్లే ఇప్పుడు కొరియాలో జరుగుతూంది, ఇంకా దేవుడు మేలుచేస్తే రేపు మళ్ళా ఓ ప్రపంచయుద్ధం వస్తుంది.

సమత

ప్రపంచ యుద్ధమే !

అమరయ్య

అవునమ్మా: అన్నయ్య చాలా రోజులనుంచి చెప్తూనేవున్నారు.

పెద్దాడు

చెప్పడ మేంటోయ్ ! తప్పదు. ఇంతలో (చిన్నాడు వస్తూ)

చిన్నాడు

తప్పదు కాదోయ్ పెద్దన్నయ్య తప్పక రప్పిస్తాడ్తోయ్ —

పెద్దాడు

నేను రప్పించే దేంటి నీముఖం ?

చిన్నాడు

మరి తప్పదు అని అంత గట్టిగా చెప్తూఁ కే ఏమనుకోవాలి ?

పెద్దాడు

ఆఁ.— లేకుంటే వచ్చేదాన్ని వీడు ఆపేస్తాడు. రామమూర్తి శాండో రైలాపినట్లు.....

(ఇంతలో స్వాములవారు వస్తూ)

స్వాములవారు

అదంతా మాయ! వచ్చేదాన్ని ఏవ్వరూ ఆపలేరు, రాని దాన్ని ఎవ్వరూ రప్పించలేరు! ఆపటానికి, రప్పించటానికి నువ్వెవరు నేనెవరు? కేవలం నిమిత్త మాత్రులం. వచ్చేదెటూ వస్తుంది. రానిదెటూ రాదు!

చిన్నాడు

ఓహోహో! ఆలాగా! మా అన్నయ్య ఈరోజు కొట్టుతాళం తెరవక పోసీండి. మీకు బిక్ష తానే నడిచొస్తుందేమో చూద్దాం.

స్వాములవారు

ఆలా అనుకోటమే నాయనా అహం... మాయ...

చిన్నాడు

నాకేం మాయలేదు. పుట్టినవెంటనే తీసేశారు. (వెళ్ళాడు)

స్వాములవారు

(నవ్వి) పసితనం!

పెద్దాడు

పసితనంకాదు. ఆలా అనుకునే వూర్కున్నాం ఇంతకాలం కానీ వీడు ఏకుమేకై పోతున్నాడు.

స్వాములవారు

కాస్త దుడుకు!

పెద్దాడు

మనూళ్ళో కుర్రకారంతా వీధివెంబడి పడుతూన్నట్లున్నారు.

(చాలా సీరియస్ అయ్యాడు. సిగరెట్ తీసి వెలిగిస్తూ కుర్చీనుంచి ఇటటు పచారు చేస్తున్నాడు. అందరూ సీరియస్‌గానే వున్నారు. భూదేవి వచ్చింది.)

భూదేవి

ఏంరా పెద్దాడా! ఇంత పొద్దెక్కివస్తే ఎట్లా?

పెద్దాడు

ఏం? ఏంకొంపమునిగింది?

భూదేవి

కొంపలు మునిగితేనా? అన్నిగదుల తాళంచెవులూ నీదగ్గరే వుండిపోయాయి. ఆ సామాన్లగది తాళంచెవులైనా నా దగ్గర పడేసి పోకూడదూ?

పెద్దాడు

ఇప్పుడేంకావాలి?

భూదేవి

బియ్యం అయిపోయింది. పంటచేసి దానికంతపెట్టి స్కూలు కుపంపాలా?

పెద్దాడు

ఏమునిగిపోలా? స్కూలు తాళంచెవులుకూడా నాదగ్గరే వున్నాయి.

చిన్నాడు

(వస్తూ) అవునమ్మా! ఇప్పుడు మనింటికేకాదు— మనూరికే—ఆహా రక్షాఖామంత్రి, విద్యాశాఖామంతి), ఆర్థికశాఖామంతి) అన్నీ మన పెద్దన్నయ్యే అయిపోయాడు. జనం గడ్డిమేసి పోతున్నారు.

పెద్దాడు

ముయ్ నోరు.

బూజేవి

ఎందుకురా వాడిమీద విరుచుకు పడతావు?

పెద్దాడు

నువ్వెందుకువాణ్ణి పై వేసుకొస్తావు?

బూజేవి

ఇప్పుడు వాడేమన్నాడని? వున్నవిషయం చెప్పాడు.

పెద్దాడు

వున్నవిషయంకాదు. నన్ను చూస్తే వాడికి కన్నుకుట్టు.

చిన్నాడు

నన్నుచూస్తే నీకు కడుపుమంట.

పెద్దాడు

ఆఁ నీ ఘనతను నీ ఐశ్వర్యాన్నిచూచి నేనే కడుపుమంట పడాలి?

చిన్నాడు

అవేవీలేకున్నా ఫూళ్లో నలుగురిలో మంచిపేరుందని...

పెద్దాడు

ఏంటి నీ మంచిపేరు? నీపలుకుబడి? పైసాకు కొరగాని బికారిముండా వాళ్లను నలుగుర్ని వెంటేసుకొని తిరిగితే సరిపోయిందా.

చిన్నాడు

నన్ను తిడితే తిట్టావుగానీ వాళ్లను తిట్టకు.

పెద్దాడు

(రెచ్చిపోయి) ఏం? ఏంచేస్తారోయ్ తిడితే?

చిన్నాడు

(మరి రెచ్చిపోయి) గూబపగల తన్నారు, (పైకిదూకాడు)

పెద్దాడు

(నర్రుమని పిస్టల్‌లాగి గురిపెట్టాడు.)

భూదేవి

ఒ రే! చిన్నాడా!

సమత

అన్నయ్యా (పెద్దాడిచెయ్యి పట్టుకొంది.)

పెద్దాడు

ఏ! అవతలికి! దరిద్రపుగుండ! (నమూనా విసిరికొట్టాడు. నము పడబోయింది. చిన్నాడు కాపాడాడు. పెద్దాడు తల్లిమీదికిపోతూ) నువ్వే వాణ్ణం తదూరం తెచ్చింది.

భూదేవి

(విసురుగానే) నేనేం కాదు. నువ్వే చిన్నప్పటినుంచి వాణ్ణి మేపి చుకుతింటూంటే వాడిట్లాఅయ్యాడు.

పెద్దాడు

చిన్నప్పుడే సన్నిపాతజ్వరం వచ్చింది. చస్తాడనుకున్నా చావలా. దరిద్రుడు చచ్చుంటే పీడావదిలేది.

భూదేవి

(కోపంగా) పెద్దాడా!

పెద్దాడు

(ఒక్క క్షణకాలం ఆమెవంక ఆలాగే చూచాడు. వెళ్లబోతున్నాడు)

చిన్నాడు

పెద్దాడినుద్దేశించి) ఇదిగో ఇంకోసారి చెప్తున్నా...

భూదేవి

ఒరే! నువ్వూర్కోరా!

చిన్నాడు

నువ్వుండవమ్మా! నువ్వెన్నిసార్లు కోరుకున్నా, దేవుడికి కొబ్బరికాయలు కొట్టుకున్నా, తిండిలేకుండా మాడ్చినా నేను చావను! చావను! చావను! తెలిసిందా?...ఇక వెళ్లు! (ఒక్కక్షణం ఇద్దరూ అలాగే చూచుకొన్నారు. పెద్దవాడు పర్యిన వెళ్ళాడు.)

(ఒక్క క్షణకాలం అంతా నిశ్శబ్దం. సడు వెక్కి వెక్కి ఏడవటం మాత్రం అర్ధరాత్రిలో గడియారం మోతలా వినిపిస్తూంది. స్వాముల వారింతవరకు కంగారుపడుతూనే వున్నాడు. ఈ గొడవలుతీరి ఇతరులు తన్నుచూచే సమయం వచ్చేటప్పటికల్లా ప్రశాంతంగా కళ్ళుమూసుకొని కూర్చున్నాడు.)

చిన్నాడు

నమో! ఏడవకమ్మా ఏడవకు! పిచ్చిదానా!

భూదేవి

ఏంరా చిన్నాడా! మాతగవు లెప్పటికీ తీరవా?

చిన్నాడు

మాతగవులు కావమ్మా ఇవి!

భూదేవి

కాక ప్రపంచం తగవులా?

చిన్నాడు

నిజంచెప్పావమ్మా! ఇవి కేవలం నీచిన్నకొడుక్కి పెద్దకో

డుక్కి మధ్యతగవులు కావమ్మా! రెండుసిద్ధాంతాల సంఘర్షణ - రెండువర్గాల పోరాటమమ్మా అది నీయింట్లోనే కాదు - ఈవూళ్లో - పట్నంలో, హిందూదేశములో యూరప్‌లో, ప్రపంచమంతా వుందమ్మా ప్రపంచం యీనాడు రెండు పాయలుగా చీలిపోతూంది. ఆ రెండుపాయల్లో మేమూ రెండు చుక్కలం అంతేమ్మా!

అమరయ్య

చినబాబు చెప్పేవి అక్షరాల నిజం తల్లీ!

భూదేవి

ఏం నిజమో! వీళ్ళిద్దరూ వుప్పూ నిప్పూ అయిపోతున్నారు.

చిన్నాడు

కాక ఇంకేమవుతామమ్మా! రెండూ రెండు ధ్రువాలు. నాయింట్లోనే దేశంవుంది. అంటాడన్నయ్య. దేశంలో మన యిల్లుందంటాను నేను. చెప్పమ్మా సమా! ఏది నిజం?

సమత

నువ్వు చెప్పిందే నిజం అన్నయ్యా!

చిన్నాడు

(నవ్వాడు.)

భూదేవి

ఊఁ— ఈ కొంపలో ఏనాడు శాంతి ఏర్పడుతుంది?

సమత

అమ్మా! ఆకలే!

చిన్నాడు

(ఒక్కక్షణం సార్థకంగా నమువంకచూచి) ఆకలి... పరిపంచమం తటా ఇదేవ్యాధి ..ఆకలి...ఆకలి...సమూ! ఇంకాస్సేపు అమ్మ అన్నం పెట్టకుంటే ఏంచేస్తావు?

సమత

ఏడుస్తా.

చిన్నాడు

అప్పుడూ పెట్టకుంటే

సమత

అప్పుడూ పెట్టకుంటే...

భూదేవి

ఏంచేస్తుంది గిచ్చుతుంది— రక్కుతుంది— కొడుతుంది.

సమత

అప్పుడూ పెట్టకుంటే నేనేవెళ్ళి వంటిల్లు తెరిచి అన్నం తినేస్తా...

చిన్నాడు

వంటిల్లు తాళంవేస్తే

సమత

తాళం పగలగొట్టేస్తా...

భూదేవి

ఆఁ-ఓసి...తాళం పగలగొట్టేస్తావూ!

సమత

ఆకలి కదమ్మామరి

చిన్నాడు

(నవ్వి) ఆకలి అంతేనమ్మా! నముచెప్పినసమాధానం ప్రపంచానికంతా వర్తిస్తుంది, ఆకలిమంటల్లో శాంతి ఎక్కడిదమ్మా?

స్వాములవారు

ఒక్కమాట నన్ను మాట్లాడనిస్తారా?

చిన్నాడు

ధారాళంగా.

స్వాములవారు

శాంతి లోపలినుంచి రావలసిన ఒకమహత్తర యోగఫలం!

సమత

ఆకలిమాత్రం లోపలినుంచికాదూ వచ్చేది?

అమరయ్య

(నవ్వి) వయసులో చిన్నైనా మంచిమాట అడిగావుతల్లీ... మీకేం తెలుస్తుంది బాబూ ఆకలిబాధ!

స్వాములవారు

[చిరునవ్వుతో] ఆకలి- అన్నం- బాధ- సుఖం- అన్నీమనసులో వున్నాయి.

సమత

ఆకలి మనసులో కాదు కడుపులోవుంటుంది.

అమరయ్య

[నవ్వాడు]

చిన్నాడు

అన్నం మాపెద్దన్నయ్య చేతుల్లో వుంటుంది.

అమరయ్య

భాధమాది - సుఖంవాళ్లది...

స్వాములవారు

తిండికోసం పశువుకూడా తాపత్రయ పడుతుంది. మానవు నిలో గొప్పతనం ఏమిటి?

చిన్నాడు

పశువు తన కడుపు నిండిన తర్వాత్తైనా ఇంకో పశువుని తినని స్తుంది, మానవుడు అదీచేయటంలేదు ఇంకొకడి ఆకలితో తన కడుపు నింపుకుంటున్నాడు.

స్వాములవారు

మానవుడు జానెడు పొట్టకాదు.

చిన్నాడు

మానవుడు రూపాయిబిళ్లకూడా కాదు.

స్వాములవారు

ఆధ్యాత్మికదృష్టి క్షీణించిపోవడమే యింత అనర్థానికి కారణం భౌతికవాదం మానవుణ్ణి దురాశాపూరితుణ్ణిచేస్తుంది.

చిన్నాడు

కాదు. ఆధ్యాత్మికదృష్టి అధికమై యీఅనర్థం తెచ్చింది. కర్మవాదం దోపిడివర్గానికి మంచి శ్రీరామరక్షఅయింది.

స్వాములవారు

అజ్ఞానులు...

చిన్నాడు

అజ్ఞానుల్ని మోసంచేసి పొట్టబోసుకొంటూన్న దగాకోర్లని మీరు.

స్వాములవారు

సరే..... నాకెందుకీ వాగ్వివాదం... వెళ్లొస్తా... నాకు భిక్షయిస్తావా తల్లీ?

సమత

ఇంతామాట్లాడి భిక్షఇవ్వమంటూ రేమమ్మా స్వామి?

స్వాములవారు

అందులో పరమార్థం నీకిప్పుడు తెలీదులేమ్మా...

[అందరూ నవ్వారు.]

భూదేవి

లోపలికి దయచేయండి.

(స్వామి ముందు వెళ్తున్నాడు అతని వెంబడే భూదేవి వెళ్తూ)

భూదేవి

రామ్మా! సమా! అన్నంపెడతా!

సమత

[అమ్మ వెంబడే వెళ్తూ తిరిగి] తాతా! భోజనానికొస్తావా?

అమరయ్య

నాకైందిలేమ్మా-వెళ్ళిరా!

సమత

అయితేవుండు. ఇప్పుడేవస్తా... (వెళ్ళింది)

చిన్నాడు

అమరయ్యా!

అమరయ్య

బాబూ!

చిన్నాడు

అమ్మతో చెప్పావా విషయం?

అమరయ్య

లేదుబాబూ! చెబుతామనుకుంటుండగా పెద్దబాబు వచ్చేశారు.

చిన్నాడు

మనవాళ్లందర్నీ రమ్మన్నావా?

అమరయ్య

ఏర్పాటు చేశాబాబూ! ఇంకో పదినిముషాల్లో వచ్చేస్తారు.

చిన్నాడు

ఇదిగో మనం గొడవేం చేయొద్దు న్యాయంగా అడిగిచూద్దాం కాదంటే ఊళ్లో నలుగురు పెద్దమనుషుల ఎదటా పెడదాం.

అమరయ్య

పెద్దమనుషులెవరుబాబూ! అందరూ పెద్దబాబుగారి మద్దతుదార్లేగా. పంచాయితీలోనూ ఆయన మాచేతినీళ్లు తాగేవారే. పెద్దమనుషులేగనకుంటే పెదబాబు ఆటలీలాసాగుతాయా; ఏనాడో ఈవూరు బాగుపడేది. మొన్న రహస్యంగా కొన్ని పుట్ల ధాన్యం కాల్చేయించారట – విన్నారా బాబూ!

చిన్నాడు

(సవ్వాడు)

అమెరికాలో కొన్ని వేలఫుట్ల గోధుమలు కాల్చేశారు.

ఆపరయ్య

ఉత్తదేనా ?

చిన్నాడు

అమెరికాలో కొన్ని వేలఫుట్ల గోధుమలు కాల్చేశారు.

ఆపరయ్య

అడిగితే — " నా పంటనిచ్చి పరిపంచాన్ని మేపాల్సిన అవసరం నాకేంలేదు " అన్నాట్ట పెదబాబు.

చిన్నాడు

జనం తిండితిన్నా చస్తారు; తినకున్నా చస్తారు. తినకుంటానే చావనీ అని.

(శాస్త్రి వచ్చాడు. 50-60 పరింతం వయసు. బక్కపల్చగా ఉన్నాడు. ప్యాంటు, షర్టతో ఉంటాడెప్పుడూ. ఆరుదుగా ఒక ఓపరాల్లాంటి లాంగ్‌కోటు తొడుగుతుంటాడు. కళ్ళు లోతుకుపోయి, చాలా తీక్షణంగా ఉన్నాయి. విశాలమైన నుదురు. బాగా ముడుతలు పడిఉంది. కాళ్ళకు సాచా స్లిప్పర్లు — చాలా పాతవి— తొడిగున్నాడు. కుడికాలు బొటనవేలు మొదలు పాదం కొంత భాగంపై వరకు కట్టుకట్టి ఉన్నాడు. కొద్దిగా కుంటుతూనడుస్తున్నాడు. కుంటుతున్నా, నడకలో వేగం, ఆవేశం, అత్యుత్సాహంకనుపిస్తాయి. తల ఎప్పుడూ ఎదిగి చింపరవందరగా ఉంటుంది. మనిషితో పరిచయం లేనివాళ్ళకు అతని మాట కాస్త కటువుగా, పరివర్తన వింతగా, చూపుకూరంగా ఉంటుంది. తోపలికి వచ్చినవాడు ఎవరో ఉన్న చిన్నవాడిని అమరయ్యను గమనించకుండానే సీదా మెడ మెట్లవైపు వెళ్తున్నాడు.)

చిన్నాడు

నమస్కారం శాస్త్రిగారూ!

శాస్త్రి

(తలెత్తి చూచాడు. కాని, ఎక్కడో పరధ్యానంలో ఉన్నందువల్ల వెంటనే ఎదుటున్న మనిషిని గుర్తించలేకున్నాడు. ఒక్కక్షణం అలాగే చూస్తున్నాడు. తరువాత ఏమిపట్టించుకోనట్లు) నమస్తే ! (అంటూ మొదటిమెట్లు ఒకటిరెండు ఎక్కి ఆగి) మిస్టర్.... (పేరు గుర్తుకు రానట్లుంది.)

చిన్నాడు

విశ్వాయండి నా పేరు.

శాస్త్రి

ఆఁ ఆఁ...మిస్టర్ విశ్వం - మీ బ్రదరన్నారా!

చిన్నాడు

వున్నారండి

శాస్త్రి

పైనేనా?

చిన్నాడు

పైనే (నెత్తిమీద అన్నట్లు చెప్పాడు.)

శాస్త్రి

వెళ్లొచ్చా!

చిన్నాడు

అందరూ పైకెళ్లే అవకాశం లేదండి ఇప్పట్లో

శాస్త్రి

(అర్థం ఏదో స్ఫురించినట్లు నవ్వాడు.)

చిన్నాడు

కూచోండి వస్తారు.

శాస్త్రి

కాస్త ఇన్‌ఫారమ్ చేయి (అంటూ బల్లదగ్గర కొచ్చాడు)

(సుబ్బయ్య బంట్రోతు గట్టి శరీరం భారీ మనిషి ఇంట్లోనుంచి మేడమీదికి వెళ్తున్నాడు పిడోపనిగా)

చిన్నాడు

సుబ్బయ్యా! అయ్యగారితో శాస్త్రి వచ్చాడని మనవిచేయి.

సుబ్బయ్య

అట్టాగేయ్యా - (వెళ్లాడు)

చిన్నాడు

అమరయ్యా! శాస్త్రిగారి నెరగవూ నువ్వు?

అమరయ్య

ఆయన్నే నెరుగుదును గానీ, నన్నే ఆయ నెరగరయ్యా.

చిన్నాడు

(శాస్త్రిగారి పక్కన కుర్చీలో కూచుంటూ) అలాగా.....శాస్త్రి గారూ - ఇతను అమరయ్యని పాత పందిరోక్కు సిపాయి. రెండు యుద్ధాల్లో పని చేశాడు. చాలా అనుభవం కలవాడు

శాస్త్రి

(వినుపించుకొంటున్నాడు)

చిన్నాడు

అన్ని దేశాలు చూచాడు, మూడవ ప్రపంచయుద్ధంవస్తే కావాలంటే తానొక్కడే ఒక్కచేయివీరుడ నడపగలడు...

అమరయ్య

అంతే కదండి. ఉన్నదొక్క చేయేగా...

చిన్నాడు

(నవ్వాడు.)

శాస్త్రి

సిపాయివా.....రెండు యుద్ధాల్లో పనిచేశావూ...

అమరయ్య

చిత్తమండి.

శాస్త్రి

గడచిన యుద్ధంగురించి నీ అభిప్రాయమేమిటి?

అమరయ్య

ఏ యుద్ధాన్ని గురించైనా నా అభిప్రాయం ఒక్కటేనండి...

శాస్త్రి

(ఏమిటన్నట్లు చూచాడు.)

అమరయ్య

(ఏదో చెప్పబోయాడు.) యుద్ధం.....

చిన్నాడు

(అడ్డుపడి) ఆఁ.....అతని అభిప్రాయాలతో మన కేమిటి శాస్త్రిగారూ.....మీరు చెప్పండి ..... ఇంకో యుద్ధం వస్తుందంటారా... ..

శాస్త్రి

వచ్చేదేమిటి? ఎక్కడనుంచి రావాలేం యుద్ధం. ప్రతిదేశం బహిరంగంగానో, రహస్యంగానో యుద్ధానికే తయారవుతూంది.

కాకుంటే ఏదో ఒక కారణం దొరకాలి బైటపడి అది మూడవ ప్రపంచ యుద్ధంగా మారటానికి. అంతే.....

చిన్నాటు

మా అన్నయ్య ఏదో పెద్ద ఫ్యాక్టరీ కట్టాలనుకొంటున్నాడట. ఏం ఫ్యాక్టరీ అండీ అది.....

శాస్త్రి

పోర్సలిన .....

చిన్నాడు

మీరేదో కొత్త పరిశోధనలు చేస్తున్నారట.—

శాస్త్రి

యస్ ..బ్రిహ్మాండమైన పరిశోధన చేశాను. ఇన్నాళ్లూ మీ దాపున్నే అంతటి విలువైన వస్తువుంచుకొని మీరు తెల్సుకోలేక పోయారు.

చిన్నాడు

ఆఁ...మేమేం సైంటిస్టులమా పాడా...

శాస్త్రి

అదెలాజరిగిందంటే... ఒకరోజు మన ఏటివడ్డున్నే నడచి పోతున్నాను...పరధ్యానంగా వున్నాను...

చిన్నాడు

ఎప్పుడూ వుండేదేగా...

శాస్త్రి

అలా నడుస్తూంటే ఒక రాయికి కాలు బలంగా కొట్టుకుంది

...ఏదోలే అనుకొని వెళ్లాను...ఇంటికి వెళ్లిన కాస్సేపటి కంతా... గాయం తగిలినచోట... (వున్నట్టుండి అగాడు తప్పుచేసినట్లు గుర్తించాడు. కాస్త కంగారుపడి తెప్పరిల్లి) కాదు ..కాదు...ఏదో చెప్పబోయి ఏదో చెప్తున్నా ...కాలికి దెబ్బతగిలింది ... ఎందుకో ఆ రాయిని పరధ్యానంగా చేతికి తీసుకొని ఇంటికొచ్చాను. రాయి చాలా అందంగా వుంది. టేబిల్‌మీద పేపర్ వెయిట్‌లా పెట్టాను—ఒకరోజు.—

చిన్నాడు ..

ఏలాగైతే ఏం అగదులోంచి పింగాణి తయారుచేయొచ్చని కనిపెట్టారు అంతేగా—

శాస్త్రి

అవును— అవును— కానీ, ఆ కనిపెట్టడమే చాలా విచిత్రం —ఏలాజరిగిందంటే— ఒకపోటో తగిలించటానికి మేకుదించాల్సి వచ్చింది. ఆరాయి తీసుకొని మేకు దింపుతున్నాను—

(సుబ్బయ్యవచ్చాడు. శాస్త్రి మాటలు ఆపాడు)

సుబ్బయ్య

రమ్మంటున్నారయ్యా—

శాస్త్రి

(పెద్దరిలీఫ్ ఫీలవుతూ) వస్తా— (వెళ్లాడు.)

చిన్నాడు

అమరయ్యా— చూచావా సైంటిస్టును—

అమరయ్య

ఊఁ—

చిన్నాడు

ఈ పిగాణీ ప్యాక్టరీ కథంతా ఏదో కట్టుకథలా అనిపిస్తుం
దమరయ్యా ఎంచేతనో—

అమరయ్య

శాస్త్రిగారుకూడా ఏదోకాస్త కంగారుపడ్డాడు చిన్నయ్యా—

చిన్నాడు

ఊఁ— ఏప్యాక్టరీ అయితేనేం - మనం ఆ స్థలం ఇవ్వాటం
వీలుపడదు. అది ఖచ్చితమేనా!

అమరయ్య

ఇంకా సందేహమా—

చిన్నాడు

మొత్తంమీద ఏదో పిత్తలాటం ఉందనిపిస్తుందినాకు—

అమరయ్య

చూద్దాంగా—

(ఇంతలో మాష్టరుపచ్చాడు. ముదురుమనిషి. పంచి, షర్టు, కళ్లకుబోడు,
చేతిలో పేపరు, పుస్తకాలు.)

మాష్టరు

నమస్కారం చినబాబు!

చిన్నాడు

నమస్కారం మాష్టరుగారూ! రాండి— కూచోండి.

మాష్టరు

పెదబాబుగారు—

చిన్నాడు

గారెందుకులెండి. వున్నాడు.

మాష్టరు

ఊఁ. ఏఁ అమరయ్యా మళ్లా ఛాన్సు కొట్టేట్టున్నావే?

అమరయ్య

ఏం ఛాన్సు బాబూ?

మాష్టరు

ఏముంది? ఇంకో యుద్ధం నీ చేతులమీదుగా జరిపించగాని పోయేట్టులేవు నీవు!

అమరయ్య

అవునుబాబూ! ఇంకా ఒకచెయ్యి, ఒకకాలు, ఒకకన్ను మిగిలి వుంది.

మాష్టరు

అయితే అమరయ్యా! ఇంకో ప్రపంచయుద్ధం తప్పనట్లేనా?

అమరయ్య

ఏమోబాబూ! మీరే చెప్పాలి.

మాష్టరు

ఆఁ— నాకేం తెలుస్తయి యీ రాజకీయాలన్నీ.

చిన్నాడు

తెలియక్కాదులెండి మాష్టరుగారూ! అసలు తెలుసు కోవాలన్న అక్కర లేదనండి బాగుంటుంది.

మాష్టరు

అది నిజమే. ఎంచేతంటే మాబోటివాళ్ళకి యుద్ధమైనా శాంతయినా ఒకటే. రాముడేలినా రావణుడేలినా ఒకటే. యుద్ధం వల్ల వరిగేదీలేదు, శాంతివచ్చి సింహాసనం ఎక్కేదీలేదు.

చిన్నాడు

కాని మీ అయ్యగారు ఏదో ఫ్యాక్టరీ కడతారటగా. దాంతో మీ నెత్తికి కిరీటాలొస్తాయి కదండీ?

మాష్టరు

అదీలేదు.

చిన్నాడు

మరి ప్లానుగీయించటం, రాయబారాలెళ్లటం, యీ హడావుడిలో పడ్డారేం, పిల్లలకి చదువుచెప్పటం మానేసి?

మాష్టరు

చినబాబూ! ఒక్కమాట మేము దాసానుదాసులం. పెదబాబు మా అధికారి. ఆయన నందంటే నందంటాం, పొమ్మంటే పొందంటాం. అంతే.

అమరయ్య

అదేంటి పంతులుగారూ! మరీ అంతఅన్యాయం చేసుకోకండి. సొంతబుద్ధి పూర్తిగా వదులుకుంటే ఎట్టా?

మాష్టరు

అమరయ్యా! సొంతంలేదు, బుద్ధిలేదు. వ్యక్తిత్వం వెలగబెట్టాలనుకున్న వాడెవ్వడూ తిన్నగా బతకలేడు తెలుసా!

అమరయ్య

అది కాస్తా చంపుకున్న తరవాత మనిషే కాదు!

మాష్టరు

మనిషో మాళో బతకాలి నాయనా, బతకాలి. అంతే.

అమరయ్య

బతికి చేసేపని?

మాష్టరు

ఆఁ—పనేముంట! మనం ఏం హిట్లర్లా, పరమహంసలమా – రెండూ కాము...! బతకటం...బతికి బతికిచావటం అంతే – ఎందుకు లేవయ్యా, వెధవయుద్ధం గొడవలు, శాంతిగోలలు. ఏదైనా మంచి సినిమా విషయం మాట్లాడండి.

చిన్నాడు

పంతులుగారూ! ఇవి ప్లానులే అనుకొంటా.

మాష్టరు

అవునవును మరచిపోయా! అన్నగారున్నారా?

చిన్నాడు

ఉన్నారు. వస్తారుకానీ, మేంకాస్త దర్శించుకోవచ్చా యీ పాను.

మాష్టరు

నా అభ్యంతరం ఉండదు కానీండి...

చిన్నాడు

ఫర్వాలేదు, మేమూ సంతోషిస్తాం (మాష్టరు చేతినుంచి ప్లాన్లు

తీసుకొని, వాటినివిప్పి గొడకు, లేక బ్లాకుబోర్డుకి తగిలించి, మన ఫ్యూరు రాను రాను ఒక పెద్ద పారిశ్రామిక కేంద్రం అవుతూంది. ఎన్నిపరిశ్రమలు వెలుస్తున్నాయి! న్యూయార్కుపట్టణమై పోతూంది, ఇక తొందరోజుల్లో.

మాష్టరు

అవునవును. ఈ కొత్త ఫ్యాక్టరీ నిర్మాణంతో మనూరికే ఒక హుందా కలుగుతుంది.

అమరయ్య

చచ్చేంత హుందాఅయితేనూ!

చిన్నాడు

మాష్టరుగారూ!—ఏదీ యీ ప్లాను కాస్త వివరించండి. ఇది మనూరి నది...

మాష్టరు

ఇది మనూరు...ఇది ఇప్పుడున్న సిమెంటు ఫ్యాక్టరీ. ఇటు వైపు గ్లాసుఫ్యాక్టరీ...ఇలా నదిఒడ్డునే రెండు మూడు ఫర్లాంగులు వెళ్తే—ఈ బండాలు పాతియున్న చోటు కొత్తఫ్యాక్టరీ స్థలం.

చిన్నాడు

అంతా ఎన్నెకరాలుంటాయండీ?

మాష్టరు

మూడువంద లెకరాలు.

అమరయ్య

ఇక్కడేం దొరుకుతుందండీ?

పంపాష్టరు

ఆఁ-వల్లకాడు! ఆ శాస్త్రిగాడేదో కొత్తరకం రాయి కని పెట్టారట. అందులోంచి పింగాణీ తయారు చేయొచ్చుట...

అమరయ్య

బతకటానికావలసిన తిండిగింజలు కూడా యిక్కడే పండు తాయి కదండీ?

మూష్టరు

పండకేం, బంగారంటి భూమి అయితే.

చిన్నాడు

రైతులు యిక్కడ ఆనకట్ట కట్టించాలనుకున్నారు. తెలుసా, రైతులుగారూ?

మూష్టరు

అవునవును. ప్రభుత్వంతో రాయబారాలు సాగిస్తున్నారుగా.

అమరయ్య

ఈ ఫ్యాక్టరీ కడితే అదేంసాగుతుంది? ఇక్కడతప్పితే ఆనకట్ట కట్టడానికి వేరేస్థలం లేదు. ఈ దెబ్బన ఇరవై మూడ్నాలుగు గ్రామాల నోట మన్ను. ఇదెప్పుడైనా ఆలోచించారా మీరు?

మాష్టరు

నా ఆలోచనలతో ఏమి తెగుతుంది అమరయ్యా.

చిన్నాడు

పోనీండి, జనసామాన్యం బతకడానికి కావల్సిన తిండి గింజలు

పండించడం మంచిదంటారా? వద్దో కొందరికి అవసరమైన పిలగాణి తయారు చేయటం మంచిదంటారా?

మాష్టరు

నేననటం అనక పోవటంతో ఒకటి ఆగుతుందా? ఏమిటో పెద్దవాళ్లు చేస్తున్నారు చేయనీ...

(పెద్దవాడు, శాస్త్రి వస్తున్నచప్పుడు. మాష్టరు కంగారుగా ప్లానులన్ని గబ గబా తీసివుంచాడు. పెద్దాడు, సైంటిస్టూ వచ్చారు. పెద్దాడు అందరినీ ఒకసారి పరకాయించి చూచాడు.)

మాష్టరు

నమస్కారం.

పెద్దాడు

(ఊరక్కే తలపూపి. కుర్చీలాగి దూరంగా వేసుకు కూర్చున్నాడు) ఊఁ ఏమిటి పంతులుగారూ! ఏమయింది?

మాష్టరు

తీసుకొచ్చా బాబూ! (ప్లాను ముందు పెడుతాడు)

పెద్దాడు

ఊఁ ...(ప్లానువిప్పి కొద్దిగాచూచి) శాస్త్రిగారూ! మీరు రాత్రి 8 గంటలకంతా వస్తారుకదూ... వాళ్ళందర్నీ రమ్మంటాను...

శాస్త్రి

ఆలాగే.... (వెళ్తున్నాడు, భూదేవివచ్చింది. శాస్త్రిగారు వెళ్ళటంచూచి)

భూదేవి

శాస్త్రిగారూ! వెళ్తున్నారా?

శాస్త్రి

(ఆగి) నమస్కారమమ్మా...

భూదేవి

కనబడకుండా వెళ్తున్నా రే...

చిన్నాడు

అంతే లేమ్మా వాళ్లు. కనబడకుండానే పోతారు...

పెద్దాడు

(గుర్రుగా చూచాడు)

భూదేవి

ఏమండీ మీ ఆవిడగారు అసలు కనపట్టం లేదు...ఒకసారి రమ్మనండి...

శాస్త్రి

ఈ రోజు బయల్దేరుతున్నా రే అమ్మా కూతురూ...ఇంకా రాలేదూ? ఈ పాటికి వస్తుంటూరనుకుంటా...

చిన్నాడు

శాంతికూడా వస్తుందా?

శాస్త్రి

ఆఁ...

పెద్దాడు

(కాస్త పులికిపడి తెప్పరిల్లి) శాస్త్రిగారూ మీ అమ్మాయి పేరేంటి?

శాస్త్రి

శాంతి...

పెద్దాడు

అబ్బ! ఏంపేరు పెట్టారండీ వెతికి వెతికి...మా ర్చేయండి...

భూదేవి

ఆ పేరుకేం కమ్మగా వుంటుంది...

విన్నాడు

పెద్దవ్వయ్యకు కర్ణకఠోరంగా వుంటుంది...

పెద్దాడు

(కారంగాచూచి) శాస్త్రిగారూ యిక మీరు వెళ్లిరాండి...

శాస్త్రి

ఆఁ—వస్తాతల్లీ...

భూదేవి

శాంతినైనా రమ్మనండి తప్పక...

శాస్త్రి

అలాగే....(వెళ్ళాడు. భూదేవికూడా వెళ్ళింది.)

పెద్దాడు

మాష్టరుగారూ...రాత్రి 8 గంటలకల్లా- సిమెంటు అట్లయ్యను, గుడి కొండయ్యను, సత్తెయ్యను రమ్మనిచెప్పండి....(మేడమీదికి వెళ్ళ బోతూండగా బయట జనంచేరిన సంపడి....ఏదోగోల. వెళ్తున్నవాడల్లా ఆగి తిరిగి) ఎవరువాళ్ళు?

మాష్టరు

(అమరయ్యవైపు చూచాడు)

అమరయ్య

(చిన్నాడివైపు చూచాడు.)

చిన్నాడు

(ఊఁ కానీమని సైగచేశాడు)

పెద్దాయన

ఎవరని అడుగుతూంటే మీ మొహాలు చూసుకొంటూ కేం?

అమరయ్య

తమ కోసమే వచ్చారయ్యా!

పెద్దాయన

ఏమో?

అమరయ్య

ఏముంది బాబూ! ఆ ఫ్యాక్టరీగురించి మాట్లాడాలని.

పెద్దాయన

మాట్లాడే దేముంది? ప్లానులన్నీ తయారయి పోయినయ్. కొద్దికోజుల్లో పని ప్రారంభమవ్వాకుంది.

అమరయ్య

అదే బాబూ! అక్కడ ఫ్యాక్టరీ కట్టటానికి వీల్లేదని చెప్పటానికే వచ్చారు

పెద్దాయన

ఆజ్ఞాపిస్తున్నారా?

అమరయ్య

లేదు, మనవి బాబూ.

పెద్దాయన

అమరయ్యా ఇన్ని దేశాలు తిరగొచ్చినవాడివి నువ్వే యిలా మాట్లాడితే ఏమనాలి? చూడు- మన దేశం పారిశ్రామికంగా చాలా వెనుకబడింది. పరిశ్రమలు దేశ సౌభాగ్యం. పాశ్చాత్య దేశాలన్నీ

-ఈనాడు పరిశ్రమలధికంగా ఉండటంవల్ల మన నెత్తిని ఎక్కి కూర్చుం టున్నాయి. మన దేశంలో కావలసినంత వస్తుసంపద ఖనిజసంపదవుంది.

అవన్నీ వృధా పోకుండా వుపయోగించుకొని ఆర్థికంగా బల పర్చ కోవాలంటావా కాదా?

మాష్టరు

నిజమేకదూ అమరయ్యా?

అమరయ్య

కాదని ఎవరంటారు బాబూ! ఇదివరకు సిమెంటు ఫ్యాక్టరీ, గ్లాసు ఫ్యాక్టరీ, ఇన్నీ పెడితే సంతోషించాంగా.

పెద్దాడు

మరి యీ ఫ్యాక్టరీ చేసుకున్న పాపమేమిటో?

అమరయ్య

పాపంలేదయ్యా ... ఫ్యాక్టరీమీద మాకే కోపమూలేదు. పైపైగా ఫ్యాక్టరీ పెడితే పదిమందికి పనులు దొరుకుతాయని కూడా తెలుసు ...కానీ...మీరే ఆలోచించండి! రిజర్వాయరు కట్టడానికి అక్కడతప్ప వేరే స్థలమేలేదు. మహామహా ఇంజనీర్లు చూచి పోయారు... ఇప్పుడా రిజర్వాయరు మానుకొని కొన్నివేల ఎకరాలు బీళ్ళుచేసుకొని తండి పోగొట్టుకోటం మంచిదా...పింగాణీ ఫ్యాక్టరీ మానుకోటం మంచిదా? ఆలోచించండి...

పెద్దాడు

ఆలోచించే దేమీ లేదు. అన్నీ సిద్ధమై పోయినయి. మీరు

నయంగా భూములిచ్చారాసరి. లేదా ఎలా తీసుకోవాలో మాకు తెలుసు...

అమరయ్య

ఎలా ఇవ్వకుండా ఉండాలో మాకూ తెలుసు.

పెద్దాడు

బెదిరిస్తున్నారా?

చిన్నాడు

ఫ్యాక్టరీ కట్టడానికి వీల్లేదంటున్నాం.

పెద్దాడు

ఏమిటి మీ ఆజ్ఞ! భూములున్నవాళ్ళు ఇవ్వటానికి ఒప్పుకుంటున్నారు, కడుతున్నాం మీరెవరు కాదనటానికి.

(బయట) భూమిని సాగుచేసేవాళ్ళం మేము, తరతరాలుగా కాలుకు చేస్తున్నాం ఈ ఫ్యాక్టరికడితే మా నోటికాడకూడు పోతుంది.

చూపరు

మీకందరికీ ఫ్యాక్టరీలో పనులిస్తారని అయ్యగారు అంటున్నారుగా. అయ్యగారు మిమ్మల్నంతా అలా వదిలేస్తారా? వెళ్ళండి వెళ్ళండి.

పెద్దాడు

అమరయ్యా! కాస్త తాపీగా ఆలోచించు. మీరేకాదు వ్యవసాయం లేక, కూలీనాలీ కూడా లేక, అల్లాడే జనం వున్నారు వాళ్ళందరికీ ఈ ఫ్యాక్టరీలో జీవనాధారం ఏర్పడుతుంది.

(బయట) అయ్యోపాపం! ఎంతదయా! మాకేం అక్కర్లేదు. ఫ్యాక్టరీ మానేయండి. (కేకలు)

మూర్ఖుడు

అదికాదు కానీ, మీ రెవరో నలుగురొచ్చి కాదంటే మానేస్తారా? మీ ఇరుగుపొరుగు వైతులంతా వొప్పుకున్నాదుగా! సొంత భూములివ్వడానికి కూడా వొప్పుకున్నారు మరి దీనికేమంటారు

చిన్నాడు

మోసంతో, దౌర్జన్యంతో వొప్పజెప్పారు.

పెద్దాడు

చుట్టుపక్కల గ్రామాలవాళ్లంతా ఏమయ్యారు?

అమరయ్య

మాతో తేలని పక్షంలో వాళ్లూ తయారుగా వున్నారు.

పెద్దాడు

ఆఁ- ఇదంతా మీరిద్దరూ నడిపిస్తున్న నాటకం.

చిన్నాడు

నాటకం ఏమీకాదు. ఉన్నట్లుండి మీకిప్పుడు పుట్టిందీ ఫ్యాక్టరీ తెగులు. కాని, మీకంటే పూర్వం వైతులందరూ కలసి అక్కడ ఆనకట్ట కట్టాలని ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నాడు. ఆనకట్ట కట్టడానికి అక్కడతప్ప వేరేస్థలంలేదు. అందువల్ల కొన్నివేల ఎకరాలు పంట పండుతుంది. మీరీనాడు తాతాలు బిర్లాలతో, అమెరికన్ పెట్టుబడిదార్లతో కలసి మీ లాభాలకోసం ఈ ప్లాన్ వేశాడు. మనుష్యులను బతికించే తిండి పండించాలంటాం మేము.

పెద్దాయన

అవున్లేవోయ్; మీరే మహాబతికించేవాళ్ళు. మేమంతా చంపుకు తినేవాళ్లం.

చిన్నాయన

అక్షరాలా.

పెద్దాయన

ఆఁ— ఇటు అటు బుసలుకొడుతూ చూచాడు. తన బలం తక్కువని గ్రహించాడు. తగ్గబం ఇష్టంలేదు. తప్పించుకోవాలి ఈ సమయానికి) ఇదిగో ముందు వాళ్ళను వెళ్ళమను.

అమరయ్య

అడేదో తేలండే.

పెద్దాయన

తేలడంకాదు. ఇంకానేపు కాకిమూకలా కేకలేస్తే తలలు పేల్తాయి.

అమరయ్య

ఎవరివి? మీవాళ్ళా?

పెద్దాయన

ఏయ్ స్కౌండ్రల్ (పిస్తోలు లాగాడు.)

అమరయ్య

ఊఁ కానీ — పేల్చు చూద్దాం దమ్ములుంటే పేల్చు.

పెద్దాయన

(తగ్గాడు ఒక్కక్షణం) ఇదిగో చివరిచాన్సు ఇస్తున్నా. బాగా ఆలోచించుకొని చెప్పండి. (వెళ్లాడు.)

(భూదేవి వస్తుది.)

భూదేవి

వినుమయ్యా! మూడవ ప్రపంచ యుద్ధం మనింట్లోకే మొదలెట్టేట్లుంది.

చిన్నాడు

యుద్ధానికి కాలుదువ్వుతుంది మీ జ్యేష్ఠ కుమార రత్నం అమ్మా.

భూదేవి

ఏమో; ఈ కొంపలో శాంతెప్పుడు కుదురుతుందో.

మాష్టరు

ఊఁ... వస్తాబాబు, వస్తానమ్మ. (వెళ్తాడు)

చిన్నాడు

అమరయ్యా! రా! వాళ్ళనిట్లకు పంపిద్దాం...

అమరయ్యా

వస్తానమ్మా. (ఇద్దరూ వెళుతున్నారు.)

నమత

తాతా! యుద్ధం చూపించకుండానే వెళుతున్నావు కదూ?

అమరయ్యా

మనింట్లో ఇంతసేపు చూచావు కదమ్మా!

నమత

అదికాదు పెద్ద యుద్ధం.

అమరయ్యా

ఉండమ్మా! ఇప్పుడే వస్తా. (వెళ్తాడు)

సమత

అమ్మా! ఈ రోజు స్కూలుకు సెలవు పెడతానమ్మా!

భూదేవి

ఏం! ఎందుకు?

సమత

తాత మంచి యుద్ధం కథ చెపుతానన్నాడమ్మా.

భూదేవి

సరేలే (వెళ్ళింది.)

సమత

(వంటరిగా) యుద్ధం విచిత్రమైన పుంజు. యుద్ధం ఎప్పుడూ వెధవదే. మనుష్యులంతా ఒకటే...

(బయటనుంచి ఒక తెల్లటి పావురాయి హాల్లోకి ఎగిరొచ్చింది, హాల్లోవున్న సమత. పావురాయినిచూచి ఆలోచనలో నుంచి ఉల్కిపడింది. ఇంతలో పావురాయి తిన్నగా లోపలికి ఎగిరిపోయింది.)

సమత

(బయటవ్వారం వేపుచూచి)ఏయ్! దొంగా! రామ్మారా! నువ్వొచ్చావని తెలుసులే! రా!

(శాంతి కిల కిల నవ్వుకొంటూ పరుగెత్తుకొచ్చి సమును ఎత్తుకుంది)

శాంతి

(చాలా అందమైన అమ్మాయి అతి నవ్యనాగరికతా లక్షణాలేమీ లేవు. చక్కగా తలదువ్వుకుని జడవేసుకుంది. ఎప్పుడూ నవ్వుతూ హాయిగా వుంటుంది. సామాన్యంగా తెల్లటిచీర, అంచులు కలది వాడుతుంది. తలలో మల్లెపూలుతప్ప ఇంకేమీవాడదు. నుదుట ఎర్రని బొట్టు ఆభరణాలేమీలేవు. చెవులకు చాలా సామాన్యమైన ఆభరణంవుంటుంది. కాళ్లకు ఆకుపచ్చరంగు జోళ్లు)

శాంతి

నేనొచ్చానని నీ కెలా తెలుసు?

సమత

నీ తెల్ల పావురాయివస్తే నువ్వా వచ్చినట్టేకదా! నాకు తెల్సి దనుకున్నావామ్మా?

శాంతి

మీ అన్నయ్య వున్నారా?

సమత

చిన్నన్నయ్యా? పెద్దన్నయ్యా?

శాంతి

ఎవరైనా?

సమత

కాదులే దొంగ! నువ్వుచిన్నన్నయ్యనే అడుగలం.

శాంతి

(నవ్వింది వయ్యారంగా) ఊఁహూఁ- (బిల్లవైపు చూచింది. మత పరంగులు మొదలయిన బొమ్మలు కనుపించాయి. తటాలున ఆగి, నమునుదింపి బిల్లదగ్గర కెళ్ళి వాటిని నిదానించిచూచి) సమూ! ఎవరు తెచ్చారిన్నీ?

సమత

మా పెద్దన్నయ్య, అమెరికానుంచి తెచ్చాడు. ఇంకా పెద్ద పెద్ద టాంకులు బాంబర్లు ఉన్నాయి.

శాంతి

నీకీ బొమ్మలంటే చాల యిష్టమా?

సుమత

ఊహు! - అన్నీ తీసి మూలపడేస్తే, ఇది మాత్రం పెట్టన్నయ్య తీసి వుంచాడు. ఆయనవి అందంగా ఉన్నాయట.

శాంతి

ఉహూ?

సుమత

అదికాదొదినా—

శాంతి

వొదినేమిటి?

సుమత

మరి వొదినెవు కావేం? ఫ్రాబ్లో అందరూ అంటూంటే! బావుందమ్మా!

శాంతి

ఏమని?

సుమత

విశ్వం పెళ్లాం శాంతి అని.

శాంతి

ఏయ్! తన్నా,

సుమత

ఏయ్! ఏయ్! విశ్వంశాంతి! విశ్వం, శాంతి!

(చప్పట్లు కొడుతూ గెంతుతుంది.)

భూదేవి

ఏమిలే అల్లరి?

సుమత

చూడమ్మా: తన్ను వొదినా అనకూడదట?

భూదేవి

ఏఁ (నవ్వుతూ) ఏమమ్మా! శాంతీ! అపరూపమైపోయావే! మీ అమ్మకాలా?

శాంతి

అమ్మెక్కడో స్తుంది! తెల్లజుట్టు నల్లబడితేనా!

భూదేవి

అదేమిటి?

శాంతి

మీకు తెలీదేం? అమ్మతలలో నాలుగు వెంట్రుకలు నెరసిన వట. ముసలిదై పోతుందనే భయం పట్టుకుంట. అప్పట్నుంచి నాన్నతో ఒకటే పోరు, "ఇంత పెద్ద సైంటిస్టువి. ఇవి నల్లబడటానికేదన్నా కనిపెడ్తావా? లేదా" అని.

నమత

(నవ్వింది)

భూదేవి

అవి నల్లబడందే బైటపడిగాదా ఏ.?

శాంతి

ఊహూ!

భూదేవి

మీ నాన్నేమంటారు?

శాంతి

"నీ అందంచూచి ఆనందించాల్సినవాణ్ణి నేనేకదా? నాకేం పర్వాలేదు తెల్ల వెంట్రుకలుంటే" అంటారు. పైగా-అమ్మకంటే

పెద్దవయస్సుట మీకు, మీకొక్క వెంటు కైనా నెరవలేదాయె. ఎట్లా వస్తారు?

(అందరూ సవ్వితూంచగా చిన్నవాడు వచ్చాడు.)

సమత

అన్నయ్యా! నీకోసం శాంతివచ్చింది.

చిన్నాడు

నాకోసంకాదులే. సమత ఉంటే శాంతి వస్తుంది.

సమత

పోనీ మనిద్దరికోసం. సరేనా?

శాంతి

నేనెవరికోసంరాలా – నాకోసమే వచ్చా.

చూచెవి

(చిరునవ్వునవ్వి వెళ్ళింది)

చిన్నాడు

ఎవరికోసం వచ్చినా నీతో చాలా పనుంది. కూర్చో – చెప్తా.

శాంతి

నిలుచుంటే చెప్పకూడదా?

చిన్నాడు

తెలివేలే – సరేగాని – మీ నాన్నగారేదో పెద్ద పరిశోధనలు చేస్తున్నారట? ఏమిటో నీకేమన్నా తెలుసా?

శాంతి

వీవో చాల్లూ రప్పలూ

చిన్నాడు

అంత తేలిగ్గా తీసేయకు. దయచేసి వాటినిగురించి వివరాలే మన్నా చెలిసుంటే శలవియ్యండి.

శాంతి

చాలా సీరియస్సా?

చిన్నాడు

సీరియస్ కనకనే?

శాంతి

(కాస్త ఆలోచించి) ఏమైందంటే ఒకరోజు...

చిన్నాడు

కాలికి దెబ్బతగిలింది - తరువాత?

శాంతి

ఇంటికొచ్చాడు. వచ్చిన అయిదు నిమిషాలకంతా కాలువాచి, నల్లగారంగువూరి - బొబ్బలు బొబ్బలుగా ఏమో వచ్చేసినయి.

చిన్నాడు

ఆఁ!

శాంతి

మేమంతా చాల కంగారుపడ్డాం. కాని, ఆయనమాత్రం వెంటనే గబగబా పరుగెత్తిపోయి, రాళ్ళుకొన్ని మూటకట్టుకొచ్చుకున్నాడు. అంతే - ఆ తరవాత మూడు నెలలదాకా మానాన్నను నేను చూడలా.

చిన్నాడు

ఎక్కడికెళ్లారు?

శాంతి

ఎక్కడికెళ్లలా, గదిలో తలుపు లేసుకొని కూచున్నారు. మూడునెల్ల తర్వాత బైటకొచ్చినఆమెన్నుచూస్తే అబ్బ - భయంకరంగా—

చిన్నాడు

(చాలా దీర్ఘాలోచనలో వున్నాడు.)

శాంతి

ఏమిటా ఆలోచన?

చిన్నాడు

ఇలాకా - చెప్తా (వెళ్లాడు)

శాంతి

సమతా! మళ్లావస్తా, అమ్మతోచెప్పా. (వెళ్ళింది)

సమత

(కొంచం ఆగి లోపలకెళ్ళింది)

(ఒక్కక్షణం - పెద్దాడు. శాస్త్రి వచ్చారు. పెద్దాడు నిప్పులు చెరుగుతున్నాడు శాస్త్రి చాలా దీర్ఘాలోచనలో ఉన్నాడు.)

శాస్త్రి

ఇక వాళ్ళను బెదరించి లాభంలేదు.

పెద్దాడు

అయితే వదులుకుంటావా? ఈ పీకలోపా ణంవుండగా...

శాస్త్రి

అలాటిదెన్నడూ జరుగకూడదు.

పెద్దాయన

(బుసలుకొడుతూ, ఇటూ అటూ తిరిగి) ఆలోచించండి- వేరేమార్గం. ఈ వెధవలను లొంగదీయకుంటే మనం బ్రతికేంలాభం?

శాస్త్రి

ఆలోచించి ఎప్పుడో అయిపోయింది. ఇక ఆచరణే.

పెద్దాయన

ఏమిటది?

శాస్త్రి

ఒక్క ముఖ్యసూత్రం గుర్తించుకోండి. అమెరికాకెళ్ళొచ్చిన మీకిది తెలిసే వుంటుందనుకోండి., — అయినా...

పెద్దాయన

సరే, చెప్పవయ్యా—

శాస్త్రి

ఆకలి - ఆశ - యివిరెండే మానవ జీవితాన్ని నడుపుతూన్న శక్తులు. ఈ ముక్క తాత్కాళ్ళకు ఎంతటి వాళ్లైనా లొంగుతారు.

పెద్దాయన

అయితే—

శాస్త్రి

మన రెండు ఫ్యాక్టరీలు బంద్ చేయించండి.

పెద్దాయన

ఎలా?

శాస్త్రి

అదెంత చాలా సులభం.

పెద్దాయన

చేస్తే!

కాస్త్రి

నిరుద్యోగం డబ్బుకు యిబ్బంది.

పెద్దాయ

ఆఁ... ..

శాస్త్రి

వెంటనే ధాన్యంధర పెంచండి. ఆశకొద్ది అమ్మేస్తారు. స్టాక్ చేయండి. ఇక వున్నపైరులా? చాలాసులభంగా నాశనంచేయొచ్చు- ఫలితం - కరువు, కాటకం, ఎంతకాలం ఆగుతారు - దిగుతారు - చచ్చినట్లు, మనకాళ్ల దగ్గిరకొస్తారు.

పెద్దాయ

(కాస్త ఆలోచించి) భేష్!... బలేప్లాను...మీరొట్టి సైంటిస్టే అనుకున్నా..

శాస్త్రి

ఎకనామిష్టు - ఇంకా ఎన్నోఇష్టులున్నాయి లెండి.

పెద్దాయ

(శాస్త్రిని వీపుతట్టి) కరువు, కాటకం. ఇన్నాళ్లు ఇవి దేవుడుకల్పించే వనుకున్నా. ఇప్పుడు తెలిసిందోయ్- మనమూ సృష్టించవచ్చని ..

(పెద్దగా నవ్వాడు - తెర పడింది.)

— తెరపడిన వెంటనే

— ఒక కంఠం

శాస్త్రిసలహా అక్షరాలా ఆదరించాడు పెద్దాయ. ఉన్న గింబలు కాస్తా ఆశకొద్ది అమ్ముకున్నారు. ప్రకృతికూడా పెద్దవాడికే

సహాయంచేసింది. మొదట అనావృష్టి, తరువాత అనవసరవృష్టి పైరుల్నినాశనంచేశాయి. అరగొరగా పండుతుండనున్న పంటలను కూడా పాడుచేయించాడు పెద్దాడు. ఫలితం కరువు కాటకం. మనుష్యులు, మూకులు, పశువులు, పక్షులు మల మల మాడి పల పల రాలిపోతున్నాయి నీటి చుక్కకూడా కరువైపోయింది. ఆకలి, దాహం - ఆర్తారావం! ఎవరో కొద్దిమంది పూటతిండి తింటున్నారు. భూదేవి గుండెలు బీటలు వారిపోయింది. మనుష్యులు తిండి లేక చావటం ఆమెకు అమానుషంగా వుంది ఆమె హృదయం తల్లడిల్లిపోతూంది.

(తెర విడిపోయింది.)

www.vaaradhionline.com

(భూదేవి ఇల్లు. మొదటిరంగంలో హాలే. అన్నీ పూర్వంలాగే వున్నాయి. భూదేవి మాత్రం చాలా నీరసంగా వుంది. ముఖంలో అతి విషాద చాయలగుపిస్తున్నాయి. తల కాస్త రేగుంది.

అమరయ్య ఆమె యెదుట నిలబడివున్నాడు. అతనూ కళ్లల్లో ప్రాణాలు నిలుపుకొని వున్నాడు. అందరి ముఖాల్లో కరువు ప్రతిబింబిస్తూంది. భూదేవి అలా మ్రాన్పడి కూర్చుంది.)

అమరయ్య

కాస్త ఎంగిలిపడవమ్మా!

భూదేవి

ఫర్వాలేదులే అమరయ్యా? ఇందరు – తిండిలేకుండా మాడి చస్తూంటే ఏమైంది! నేను పస్తుంటే మాత్రం ఏమవుతుంది? నా బిడ్డలతో పాటే నేనూ!

(పెద్దిలోంచి కాబోలు పశువుల ఆర్తారావం అంబా అని వినిపించింది.)

భూదేవి

(తటాలున ఎలక్ట్రిక్‌షాక్ తిన్న దానిలా అయింది.) అమరయ్యా! (కళ్లనీళ్లు బొటబొట రాలిపోతున్నాయి) నోరులేని జీవాలమరయ్యా! నేను బతికుండగానే, నాకళ్లెదటే ఎంతటిఘోరం చూడాల్సొచ్చింది. ఇంతకన్నా...

అపురయ్య

తల్లీ! ఏం చేస్తామ్మా! గడ్డిపోచ లేదెక్కడా! మనం చచ్చినా... పశువులు... (అపురయ్య, ఇక మాట్లాడలేక పోయాడు)

(ఒక్క క్షణం నిశ్శబ్దం)

అమరయ్య

(ఏదో ఆలోచన తట్టింది) ఇప్పుడేవస్తా తల్లీ!

(బయల్దేరి పోతూన్నాడు. కొద్దిదూరం వెళ్లేప్పటికి తూలి పడబోయి, ద్వారం పట్టుకొని నిలబడ్డాడు. భూదేవి చూచింది)

భూదేవి

అమరయ్యా! ఎక్కడికెళ్తావు నాయనా! తూలిపడుతున్నావు. వెళ్లకు.

అమరయ్య

(తమాయించుకొని) ఫర్వాలేదులేమ్మా! (వెళ్తాడు)

(ఒక్క నిమిషం భూదేవి నిశ్శబ్దంగా వుంది)

(ఇంతలో సమత అరుస్తూ పరుగెత్తు కొచ్చింది. సమత పాలిపోయివుంది. ఆమె ముఖంలోకూడా కరువు తాండవిస్తూంది)

సమత

అమ్మా! అమ్మా!

(పరుగెత్తుకొచ్చి భూదేవిమీదపడి ఏడుస్తూంది)

భూదేవి

ఏమమ్మా! ఎందుకు!

సమత

అమ్మా! వెంకయ్యతాత పాప - పాపమ్మా, పాప...

భూదేవి

ఏమైందమ్మా!

సమత

పాలులేవట - అన్నంలేదట - నీళ్లులేవట. పాపం... (బోరున ఏడుస్తూ) చచ్చిపోతుందమ్మా!

భూదేవి

ఆఁ.... (అలాగే లేచి తడబడుతూ) వుండమ్మా! మన గోమాతే మన్నా కాస్త పాలిస్తుందేమో అడిగిచూస్తా! (లోపలికెళ్లింది)

సమత

(కంగారుపడుతూ, కన్నీళ్లు తుడుచుకుంటూ, దుఃఖాన్ని దిగమింగుతూ చేతులు జోడించి) తల్లీ! గోమాతా! ఇన్నాళ్ళూ పాలిచ్చి కాపాడావు. ఈ రోజుకి, చిట్టెడు పాలీవమ్మా! నీకు దండంపెడతా! (చాలా ఆదుర్దాగా ఎదురు చూస్తుంది. ధ్యానంలో లీనమై ఆలాగే కూచుంది)

భూదేవి

(వచ్చింది)

సమత

వున్నాయమ్మా!

భూదేవి

మంచినీళ్ళుకూడా లేవే పశువులకి! ఏమని ఇస్తాయమ్మా పాలు...

సమత

(కంగారుపడుతూ) అమ్మా! అన్నయ్య మేడమీద బిస్కెట్లు దాచుంటాడు. (పైకిపరుగెత్తింది. భూదేవి సంతోషంగా చూస్తుంది. కొద్దిసేపటికి నము ఒకచేతిలో బిస్కెట్లు, ఇంకో చేతిలో మంచినీళ్ళసీసా పట్టుకొని దిగి వచ్చింది. బయటికి పరుగెత్తుతూ) వున్నాయమ్మా! నీళ్ళుకూడావున్నాయి!

పెద్దాడు

(ఎదురుగా వచ్చాడు) ఏయ్! ఎక్కడికెడుతున్నావు! (నడుము పట్టుకున్నాడు.)

సమత

(ఇటుచూచి పెద్దవాడిచేయి కొరికింది. అతను పడిలేశాడు. పారిపోయింది)

పెద్దాడు

(అదేదర్జాలో వున్నాడు. తాంబూలం నములుతూ, సిగరెట్టుపీలుస్తున్నాడు ఒక్కక్షణం పారిపోయిన నడువంక, తరువాత భూదేవివంక ఎర్రగా చూచాడు. ఏం తోచిందో నర్దుకొని) తిన్నావా?

భూదేవి

వూరంతా తినలేదు. నా బిడ్డలతోపాటు నేనూ!

పెద్దాడు

(నవ్వి) నీ బిడ్డలు! కన్నావు పట్టి అపరయోజకుల్ని! సరే! చావండి అందరూకలిసి...(అంటూ పైకివెళ్లాడు;

(భూదేవి అలాగే కూలబడివుంది. చిన్నాడు వచ్చాడు)

చిన్నాడు

(వచ్చి భూదేవిని చూచాడు. కళ్ళనీళ్ళు తిరిగినవి) అమ్మా?

భూదేవి

(తిరిగి చూచింది.)

చిన్నాడు

(వెళ్ళి ప్రక్కన కూర్చొని) అమ్మా! కాస్త అన్నం తినమ్మా! అరవైమైళ్ల దూరంనుంచి మంచినీళ్లుతీసుకొచ్చి పోయటానికి లారీ ఏర్పాటుచేశాను. మంచినీళ్లయినాతాగి ఈ పూట బతుకుతారు!

భూదేవి

మంచినీళ్లు తాగి ఎంతకాలం ప్రాణాలు నిలుపుకుంటారా?!

చిన్నాడు

జరగనీ చూద్దాం.

భూదేవి

ప్రభుత్వం ఏంచేస్తూందిరా?

చిన్నాడు

ఆలోచిస్తుందమ్మా!

(ఇంతలో బయటనుంచి కరువుగీతంవినిపిస్తుంది. పాడుతూ శాంతి వస్తుంది)

చిన్నాడు

శాంతీ!

శాంతి

నన్నాపేరుతో పిలవక్క. వూరంతా ఇట్లా అశాంతితో వుడికి పోతూంటే నాపేరు నాకే వెక్కిరింతగావుంది. పద! వూరూరూ పోదాం, బిచ్చం ఎత్తుదాం. ఈ జీవాలను నిలుపుదాం! షద విశ్వా...

చిన్నాడు

పద...

(ఇద్దరూ పాడుతూ వెళ్తున్నారు.)

(స్వాములవారు వచ్చాడు. భూదేవి అతన్ని చూచి, భోరుమని వస్తున్న దుఃఖాన్నాపుకొని తటాలున ఆయన కాళ్లమీద పడ్డది.)

స్వాములవారు

తల్లీ! తల్లీ! లేమ్మా!

భూదేవి

స్వామీ! ఈ కరువు నుంచి బైటపడేదారి లేదా! ఈ చచ్చి పోతూన్న జనంకోసం మీరేమీ చేయలేరా? రక్షించండి స్వామీ!

స్వాములవారు

మనం ఏంచేస్తామమ్మా? అంతా దైవలీల! భూభారాన్ని తగ్గించటానికి, పాప పంకిలాన్ని కడిగేయటానికి భగవానుడు ఈలా చేస్తుంటాడు. యుద్ధాలు - కరువులు మొదలైనవాటి పరమార్థం అదే. తెలియని వాళ్లు అంతా తామే చేస్తున్నా మనుకొంటారు. పిచ్చి! సర్వం భగవానుని లీల.

భూదేవి

ఆపండి! భగవానుడు! లీల ... ఎక్కడున్నాడు ఆ భగవానుడు... చూపండి!...

స్వాములవారు

ఇందుగల డందులేడని సందేహము వలదు...

భూదేవి

అడగండి... ఆ భగవాన్నుణ్ణి అడగండి... తాగటానికి నీళ్ళ యినా యివ్వమని అడగండి...

స్వాములవారు

అడిగితే తప్పక యిస్తాడు. అందుకే కృతువులు, యజ్ఞాలు, అన్నారు, విరాటపర్వం చదివిస్తే వెంటనే కుంభవర్షం కురవదూ...

భూదేవి

కురుస్తుందా?

స్వాములవారు

కూడిసి తీరాలి...

భూదేవి

అయితే చదవండి... స్వామీ! ఈ జనాన్ని కాపాడండి...

స్వాములవారు

ఖచ్చలవృతవిమరి... కాంచనం కర్మవిమోచనం...అన్నారు...

భూదేవి

(కంగారు పడుతూ) డబ్బు! దేవుడికే డబ్బే కావాలి...

(సుబ్బయ్య వచ్చాడు పైనుంచి)

భూదేవి

సుబ్బయ్యా! పెద్దవాడేంచేస్తున్నాడు?

సుబ్బయ్య

నిద్రిపోతున్నారమ్మా.

భూదేవి

తాళంచెవ్వు లెక్కడుంటాయి?

సుబ్బయ్య

అయ్యగారి తలగడకిందేమ్మా.

భూదేవి

(అటు యిటు చూచి, మెల్లగా పేడదీయకెళ్ళింది)

స్వాములవారు

(బుద్ధావతారంలా కూచున్నాడు)

సుబ్బయ్య

స్వామీ! ఒక్క సందేహం!

స్వాములవారు

ఏమిటోయ్?

సుబ్బయ్య

ఇంతవూరూ ఇట్టా మల మల మాడిపోతావుంటే, మీరు మాత్రం నిగ నిగా నిమ్మపండులా వుండాడే - ఏంటి స్వామి అందులో కిటుకు?

స్వాములవారు

అది కేవలం తపోబలం లేవోయ్!

సుబ్బయ్య

అట్టాగా!

(ఇంతలో భూదేవి గబ గబ దిగివచ్చింది. దొంగలావచ్చి స్వాములవారిని సమీపించి)

భూదేవి

ఇదిగో స్వామీ వందరూపాయలు - విరాటపర్వం చదివించండి...

(పైనుంచి పెద్దవాడి కేక) ఆగు...

పెద్దాడు

(గబ గబ వచ్చి భూదేవిని పట్టుకున్నాడు)

భూదేవి

(వణికి పోతూంది)

పెద్దాడు

దొంగిలించావా! ఛీ!

స్వర్ణలతవారు

దొంగిలించినసొమ్మా ఇది... పాపం! మా హస్తాలు అపవిత్ర మైపోయినయి... ఇదిగో పుచ్చుకోండి...

పెద్దమ్మ

ఫర్వాలేదు పుచ్చుకోండి.

స్వాములవారు

అవును. మీరు తలపెట్టినకార్యం నిర్విఘ్నంగా సాగటానికి శ్రీ ఆంజనేయ కవచం ఇస్తానన్నానుగా, అందులోకి జపం కట్టుకుం టాను.

భూదేవి

(తెల్ల బోయింది)

స్వాములవారు

వస్తా (వెళ్తున్నాడు)

సుమిత

(పరుగెత్తు కొచ్చింది) అమ్మా! అమ్మా! పాపం...పాప ఏడుస్తూ) చచ్చిపోయిందే...

భూదేవి

ఆఁ...

(ఇంతలో అమరయ్య ఒకమోపు చివికి ఎండినగడ్డితో వచ్చాడు)

అమరయ్య

ఇదిగో తల్లీ మన పశువులకు వేయించండి.

భూదేవి

ఎక్కడిది నాయనా?

అమరయ్య

నా గుడిసెమీద కప్పివుంటే వూడబీకి తీసుకొచ్చా...

పెద్దాడు

(నవ్వాడు) త్యాగపురుషుడు...

అమరయ్య

లేకుంటే నీలాగా... నీళ్ళబోయటానికొచ్చిన లారీకి నిప్పు పెట్టి కాల్చిస్తానా రాక్షసుడా!

భూదెవి

అ... అవునా!

అమరయ్య

ఛీ! నీ బతుకు చెడ...

పెద్దాడు

ఏమన్నావురా!

భూదెవి

ఒక్కో...

పెద్దాడు

సుబ్బయ్యా! రెక్కలు విరిచికట్టి ఆ గదిలో తోయరా మీ అమ్మ గారిని...

సుబ్బయ్య

(తల వంచి వూరుకున్నాడు)

పెద్దాడు

మీరందరూ ఒకటే... నేనే తోస్తాను... రా... (భూదేవిని పట్టి లాగాడు.)

సమత

అమ్మా! అమ్మా! అన్నయ్యా!

పెద్దాయన

ఏ అవతలకి... (విసిరికొట్టాడు. సమత పడింది)

ఆమరయ్య

ఆగు... (పైకిపోయాడు)

పెద్దాయన

(ఒక్కతోపు తోశాడు. అమరయ్య కూలిపోయాడు)

భూదేవి

(కొయ్యబొమ్మలా వుంది)

పెద్దాయన

(ఆవేశం లాక్కొచ్చాడు)

శాస్త్రి

(వచ్చాడు గబ గబా; కిందపడున్న ఎవ్వరినీ, చూడలేదు. మేడమీదికి వెళ్తున్నాడు)

పెద్దాయన

(వచ్చాడు)

శాస్త్రి

విజయం మనదే... రాండి— పైకిరాండి .. అందరూ వలస వెళ్తున్నారు. ఇప్పుడు తిండి చూపించారంటే కుక్కల్లా ఒప్పుకుంటారు... రాండి (ఇద్దరూ పైకి వెళ్లారు)

(పైనుంచి పెద్దాడికంఠం)

పెద్దాయన

(వీధిలో వాళ్ళతో బాల్కనీనుంచి మాట్లాడుతూన్నట్టు) ఆగండి. ఆగండి. ఎక్కడికి కెళ్తారు? ఆభూములివ్వటానికి ఒప్పుకుంటారా ఇప్పటికైనా. మీకు ఈరోజు— ఈక్షణం తిండి, పని – అన్నీ ఇస్తాను. ఎక్కడికెళ్లినా మీగతి ఇంతే. ఎవరుకాని ఎంతకాలం పోషిస్తారు. ఒప్పుకోండి...

అమరయ్య

(లేస్తూ) వద్దు. వప్పుకోకండి. మసం చచ్చినా తన మందు తరంవాళ్ళు సుఖపడతారు. ఒప్పుకోకండి. భూములివ్వకండి.

(లోపలనుంచి భూదేవి కంఠం) ఒప్పుకోకండి. నామాట వినండి. నేను ఏలాగైనా మిమ్మల్ని నా కడుపులో దాచుకొని కాపాడుతా... ఒప్పుకోకండి.

పెద్దాడు

ఏంటి ఒప్పుకోండి... ఊరే అనండి... ఇప్పుడు పెడతా తిండి,

(ఒక్కక్షణం నిశ్శబ్దం)

(పెద్దవాడు, శాస్త్రి చాలా హుషారుగా దిగిపస్తూ)

పెద్దాడు

ఒప్పుకోక ఏంచేస్తారు?

శాస్త్రి

నేను చెప్పానుగా తప్పదని...

అమరయ్య

ఒప్పుకున్నారా?

పెద్దాడు

(పెద్దగా నవ్వాడు)

తెర వెనుకనుంచి ఒక కంఠం:

రైతులు భూములివ్వడానికి ఒప్పుకున్నారు. రిజర్వాయరు కట్టాలనుకొన్న స్థలంలో ఫ్యాక్టరీ నిర్మాణం చక చక సాగింది. ఫ్యాక్టరీలో చాలామందికి ఫ్యాక్టరీలో కూలిపని దొరకింది. ఆ పరిస్థితుల్లో చాలా తక్కువ కూలికి కూడా ఒప్పుకున్నారు. పెద్దవాడింతవరకు దాచిన ధాన్యాన్నే తోడి తోడిగా విముడలచేసి, చాలాప్రియంగా అమ్మటం మొదలెట్టాడు. ఇచ్చేకూలీ పట్టెడన్నాల తిండికి కూడా చాలని విధంగా సమాళించాడు. సాధ్యమైనంతవరకు జనాన్ని సగం కడుపుకూటితో వుంచాడు. జనం కూడా మెల్లమెల్లగా అలవాటు పడిపోయారు ఇలా ఫ్యాక్టరీపని సాగిపోతోంది. కొంతకాలం వరకు ఫ్యాక్టరీలో ఏం తయారవుతు దో ఎవరికీ తెలియదు. ఆ తరువాత పింగాణీతోపాటు ఇంకా ఏదో తయారుచేయటానికి ప్రయత్నాలు సాగుతున్నాయని కొందరికి తెలిసింది. భారంతా పాకింది. కాని అదేమిటో తెలుసుకోవాల్సిన అవసరం ఎవరికీ కలగలేదు. ఎవరూ పట్టించుకోలేదు. జనం ఆకలికి చాకిరికి అలవాటుపడిపోయారు.

తెర విడిపోయింది...

(భూదేవియిల్లు. యధాప్రకారముంది. మంచంమీద నమత పడుకోనుంది.

నుస్తిగావుంది. తెరయెత్తిన కాస్సేపటికంతా మంచంమీదలేచి కూచొని, నీరసంగా ''అమ్మా, అమ్మా'' అని పిలిచింది భూదేవి వచ్చింది.)

భూదేవి

(వసుపక్కనకూర్చొని) ఏమమ్మా! నిద్రరాలే!

సమత

ఎప్పుడమ్మా! నేను మళ్ళా బడికిపోయేది... ఆడుకునేది?

భూదేవి

సుస్తీసయమ్మైందే పోదువులే తల్లీ.

సమత

నాకు సుస్తీయేంటమ్మా? నేను బాగానే ఉన్నాను...

భూదేవి

సరేలే! రేపు పోదువుగాని. పడుకో...

సమత

అమ్మా! చిన్నన్నయ్య చెప్తాడు— ''మళ్ళా యుద్ధం వచ్చేటట్టుంది, మనమంతా శాంతికోసం పాటుపడాలి''అని- యుద్ధం వస్తుందా అమ్మా!

భూదేవి

వచ్చినా మనవూరికి రాలేదులే అమ్మా.

సమత

అమ్మా! శాంతొదిన రాలా... రమ్మనమ్మా... కథలు, పాటలు చెప్తుంది.

మాధవి

పిలిపిస్తాలే... నువ్వు కాసేపు కళ్ళుమూసుకొని పడుకో...డుఁ

సమత

(పడుకుంటుంది)

మాధవి

(వెళ్ళింది.)

సమత

(తనలోతాను) యుద్ధం విచిత్రమైన పుండు. యుద్ధం ఎప్పుడూ వెధవదే. మనుషులందరూ ఒకటే. (చిన్నాడు వచ్చాడు. సమత మాటలు విన్నాడు. పక్కనకెళ్ళి)

చిన్నాడు

సమా! సమా! ఏమిటమ్మా?

సమత

ఏమీ లేదన్నయ్యా. ఒదినెక్కడ?

చిన్నాడు.

వస్తాందమ్మా... గంజితాగా-వా?

సమత

గంజి ఎందుకన్నయ్యా? మళ్ళా కడుపొచ్చిందా?

చిన్నాడు

(నవ్వి) కాదమ్మా! జ్వరం వచ్చినా గంజితాగాలి. అమ్మెక్కడ?

సమత

లోపలున్నాడు... నాకేదో భయంగా ఉందన్నయ్యా.

చిన్నాడు

కళ్లుమూసుకొని పడుకోమ్మా... ఏం భయంలేదు...

(లోపలికెళ్ళాడు)

సమత

(లేచి కూర్చొని బల్లమీదున్న పరుపులను, ఏరోప్లేను, అలాగే కళ్ళప్ప గించి చూస్తూంది. మనిషి ఏదో కపలిపోతూంది. ఆమెలో ఏదో భయోత్పాతం కలు గుతూంది. ఫిరంగులు తనవైపుకుతిరిగి పేలినట్లు, ఏరోప్లేను తన తల మీదుగా పచ్చి బాంబులు వేసినట్లు ఊహించుకొంటుంది. పిచ్చిగాకేకలుపెట్టి అరచింది.)

అమ్మా! అమ్మా! అన్నయ్యా!

(ఆ కేకలువిని, చిన్నాడు, భూదేవి పరుగెత్తుకొచ్చారు.)

చిన్నాడు

సమా! సమా! ఏంటమ్మా?

సమత

అన్నయ్యా! ఫిరంగులు, ఫిరంగులన్నయ్యా! తిరిగి నా వైపు పేల్తున్నాయి...

అదిగో విమానం... తలమీద బాంబులు వేస్తున్నాది... (అరచింది ఏడుస్తూంది)

(చిన్నాడు, భూదేవి వాటివంక చూచారు. భూదేవి చుర చుర బల్లవగ్గరకెళ్లి వాటినితీసి కిటికీనుంచి అవతల పారేసింది. చిన్నాడు సమును ఓదారుస్తున్నాడు.)

చిన్నాడు

లేదమ్మా! ఏంలేదు... చూడు... నేనిక్కడే ఉన్నానుగా... పిచ్చిపిల్లా... ఆఁ... అదిగో, పోయిందిలే... అవన్నీతీసి పారేసిందిగా అమ్మ... ఇంకేం... పడుకో...

నమత

(మెల్లగా వర్ధుకొని పడుకుంది. ఇంతలో అమరయ్య ఒక కార్మికుడు వచ్చాడు.)

చిన్నాడు

(అమరయ్యనుజూచి) అమరయ్యా: శాంతి రాలేదూ!

అమరయ్య

రాలేదు బాబూ!

చిన్నాడు

ఏం?

అమరయ్య

మాతోపాటు వస్తానంది, వాళ్ళనాన్నగారు చూచి నానా మాటలన్నారండీ.

దూదేకు

ఎవర్నీ?

అమరయ్య

నన్ను, ఆమెను, మిమ్మల్ని, అందర్ని కలిపి. శాంతిని మనం పాడుచేస్తున్నామట. నన్నింకా అనరాని మాటలన్నీ అన్నారు.

చిన్నాడు

శాంతి వూళ్ళోకొందా?

అమరయ్య

నాన్నగార్ని ఎదిరించింది. దాంతో అయిన మరీ రెచ్చిపోయారు.

భూదేవి

శాంతిమీద చేయి జేసుకున్నారా?

అమరయ్య

ఆ కాఫీకొచ్చారమ్మా. కానీ, తనూయించుకొని ఆమెను బలవంతాన లాక్కెళ్ళాడు. మనింటికే వెళ్లకూడదన్నారు.

(భూదేవి బాధగా వెళ్ళింది)

చిన్నాడు

(ఒక క్షణం నేపు ఆలోచించి) ఊఁ... పోనీలే...

నమత

అన్నయ్యా! శాంతోదిన రాదూ అయితే?

చిన్నాడు

వస్తుందమ్మా. ఎక్కడపోతుంది రాకుండా? అంతగా అయితే నువ్వూ, నేను, అమ్మా, తాత, అందరం కలిసి వెళ్ళి తీసుకొద్దాంతే... ఏం అమరయ్యా! ఎన్ని సంతకాలైనయ్!

అమరయ్య

ఫ్యాక్టరీకెళ్లా బాబూ.

చిన్నాడు

ఊఁ—

ఆమరయ్య

ఒకరైనా సంతకం చెయ్యాలా.

చిన్నాడు

ఏఁ?

(ఇంతపరకు ఊర్కొన్న కార్మికుడు తటాలున ఉద్రేకంతో)

కార్మికుడు

ఏమంటే! కడుపుమంట... అందరు నాలాంటి ఎదవలు కావద్దూ, మీరు చెప్పినట్టనటానికి చేయించారులేవయ్యా, మా లావుసంతకాలు... శాంతంట... యుద్ధమంట ఏదెట్టా పోతే మాకేమో... రేపటినుంచి నా పెళ్ళాం బిడ్డలు కడుపులో కాళ్ళెట్టుకొని తొంగోవాల... ఓరు పెడతారుకూడు... ఎదవ సంతకం ఎంత పనిచేసింది... ఇది తెలిసుంటే సస్తే శేశేవోణ్ణిగాను. (ఒక్కగుక్కను దమ్ముపట్టి ఆసేశాడు. చిన్నాడు విస్తుపోయి వింటున్నాడు. భూదేవి కూడా లోపల్నుంచి ద్వారంచాకావచ్చి నిలబడి వింటూంది.)

చిన్నాడు.

(కాస్త ఆలోచించి) ఊఁ— ఇప్పుడేంటావ్!

భూదేవి

అసలేమిటాఁ చిన్నాడా! ఇదంతా?

అమరయ్య

ఏంలేదమ్మా... పెద్దయ్య గారి కొత్త ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. మొన్న చిన్నయ్యగారు వెళ్ళి శాంతి పత్రం మీద సంతకం చేయమని అడిగారు. చిన్నయ్యగారు చెప్పిందంతా విని ఒప్పుకొని, నచ్చిన తరువాతే వేలుముద్దేశాడు. ఈ సంగతి తెలిసి, పెద్దయ్యగారు వీణ్ణి నౌకరీనుంచి బర్తరఫ్ చేశాడు. ఇప్పుడేమన్తున్నాడు. మేం వాణ్ణి మోసంచేశామని...

చిన్నాడు

ఏం వీడాయ్...

వీరాయి

వీరు మోసంచేశారో, ఏం చేశారో, ఆమాటలు నేనలా...
నాలోటికాడ కూడుపోయింది. అంతే.

భూదేవి

నిజమేకదూ పాపం! గంపెడు పిల్లలూ వాడు, ఏంజేస్తాడు?

అమరయ్య

కాదమ్మా! ముందు సుకపడాలంటే, ఇపుడుకొన్ని కష్టాలు పడాలి తప్పకుండా.

వీరాయి

కలిగినోళ్లు పడొచ్చునయ్యా, ఎన్నికష్టాలైనా, పీనుగు పడుకున్నా గుట్టమెత్తు, మాకేంది బిక్కాకోళ్ళం. కడుపులో చల్లకదలని మారాజులు ఎన్నైనా శెప్తారు కబుర్లు.

భూదేవి

వీరాయి! నువ్వూ, పిల్లలు అందరూ ఇప్పట్నుంచి ఇక్కడే ఉండండిరా. మళ్ళానాకరిదొరికేదాక నాకున్న అంబలో గంజో పోసి మిమ్మల్ని కాపాడుతాను. చిన్నాడు చేసింది పొరబాటే.

వీరాయి

(సిగ్గుతో తలవంచాడు.)

చిన్నాడు

(నవ్వి) అదికాదమ్మా! నీ పిచ్చిగాకుంటే ఎందర్నని నువ్వు పోషిస్తావ్? సమిష్టి సమస్యల వ్యష్టిగా ఎట్లా పరిష్కరిస్తావ్?

భూదేవి

నాకో రాజకీయాలన్నీ తెలియవురా. వాళ్ళను నేనాకలితో

చూడలేను, అంతే...

చిన్నాడు

వీరయ్యా! శాంతి పర్వంలో సంతకం చేయడం నీ సొంత వ్యవహారం. మిల్లుకూ దానికి ఏమీ సంబంధంలేదు. నిన్ను బర్తరఫ్ చెయ్యడం కొర్రస్యం. దీన్ని కూలీలందరూ కలిసి ఎదుర్కోవాలి.

వీరయ్య

ఒక్కనాయాలూ పలకలే. ఓరికేం పట్టిందయ్యా ఎవరి బదుకు వాళ్ళదై తేనూ!

చిన్నాడు

భయపడకు వీరాయ్. మళ్ళా నీ సొకరి నీకొస్తుందిలే. (అతని వీపుతట్టి) వెళ్ళి భోంచెయ్. (అమరయ్యతో) రా తాతా పోదాం: (అమరయ్య చిన్నాడు వెళ్ళారు.)

భూదేవి

రా నాయనా నీవు తిని, పిల్లలకు తీసుకుపోదువుగులే.

వీరయ్య

ఈ పూటకు ఫర్వాలేదమ్మా.

భూదేవి

అట్లాకాదు రాచెప్తా... రా...

(వీరాయి- భూదెవి వెంబడే నడిచాడు లోపలికెళ్లారు, వాళ్ళు ఆలావెళ్ళగానే శాంతి బయటనుంచి వచ్చింది, చాల దీర్ఘాలోచనలోవుంది. తలవంచుకొనివచ్చి హాల్లో ఆగింది. ఒక్క క్షణం తలెత్తిచూచింది. నము ప్రక్కమీద కన్పించింది. మెల్లగా దగ్గరకెళ్ళి, నము నిద్రపోతూందని తెలిసి ప్రక్కన్నే కూర్చుంది. లోపలి నుంచి భూదేవి వీరాయి మాట్లాడడం వినపడ్తుంది)

విష్ణుశాంతి

భూదేవి

కడుపునిండా తిన్నాక... అన్నం ఉందిలే. ఎందుకురా ఏడుస్తున్నావ్?

వీరాయి

ఎన్నాళ్ళయిందమ్మా! మీ చేతుల్తో మీరు సద్దికలిపి పోస్తే తాగి... చిన్నతనంలో మా నాన్నతోపాటు మనింటికొచ్చేవాణ్ణి... చిన్నయ్యగారు, పెద్దయ్యగారు అందరితోపాటు నాకు కలిపేసే వారు... ఆ కాలం మళ్ళా వస్తదాతల్లీ!

భూదేవి

ఎందుకు రాదురా! నేను ఆ కాలంకోసమే ఎదురుచూస్తూ బ్రతికున్నాను.

వీరాయి

ప్చ్! ఇంకేడొస్తుందమ్మా! ఆ మనుషులు, ఆకాలం ఏదీ! ఇప్పుడందరికీ తలలు శెడినయ్ - మనసులు శెడినయ్, బంగారంటి భూములు దారబోసి ఇట్టా చెడ్డాం, లేకుంటే యీ యెదవబతుకేంటి? దర్జాగా ఆపొలాల్లో, గనుములమీద, తాటిమానులమీద, బండికాడి మీద కూకుంటే మనిల్ని మించిన రాజులెవరని మీసం తిప్పేవోళ్లం. ఏంటో బానిసబతుకు ఎప్పుడెందుకు వూడబెరుకుతారో ఎటుకలా రూకలుంటే నూకలొస్తాయనుకున్నాం పండించేవోళ్ళు లేకుంటే తిండెడనుంచి వస్తది?

భూదేవి

వీరాయ్! నా మాట ఒక్కటి వింటావా?

వీరాయి

ఏంటమ్మా?

భూదేవి

చేసిన సంతకం కాగితం మాత్రం తెప్పితీసుకోకు ..

విరాయ్

ఏం తల్లీ!

భూదేవి

శాంతి రావాలి నాయనా! శాంతివస్తే మనకీ బాధలు, భేదాలూ ఏమీ వుండవురా. నామాట నమ్మవే!

విరాయ్

అమ్మా, మన్నించండమ్మా! తెలవని ఎదవను... ఏదో కూసాను... మన్నించండమ్మా!

(శాంతి ఈ మాటలు వింటూ మెల్లగా నవ్వుగా పాట మొదలెట్టింది. చల్లగా శాంతి గీతం పాడుతూంది)

(ఒక్క నిమిషం తర్వాత వీరాయ్ ఒక పాత్రలో అన్నం పెట్టుకొని వచ్చాడు. శాంతి పాట ఆగింది. భూదేవి వెనకకు పోతుంది)

భూదేవి

వీరాయ్! రాత్రికి అన్నానికీరా.

విరాయ్

(ఏమి బదులు చెప్పకుండా వెళ్తూంటాడు)

(కారుహారన్ వినబడ్డది. పెద్దవాడు వస్తున్న నవ్వుతూ. మొదట ఒక బంతో్తు చిన్నపెట్టె మోసుకొచ్చాడు. పెద్దవాడొస్తున్నాడనగానే శాంతి కొంచం కంగారుగా వీరయ్యవైపు వెళ్ళి)

శాంతి

వీరయ్యా! నువ్వీదారిన వెళ్ళు ...ఊ...

భూదేవి

ఎందుకమ్మా!

శాంతి

అయినొస్తే అన్నం దక్కుతుందాఁ నా మాటవిను నువ్వెళ్లు చెప్తా ... (కంగారుగా వాడిని దొడ్డిదారిని పంపటానికి ప్రయత్నిస్తూంది.)

పెద్దాడు

(నిశ్చేష్టంగా వచ్చి వాకిటనిలబడ్డాడు. జరుగుతూన్న దృశ్యం చిరునవ్వుతో చూస్తున్నాడు)

భూదేవి

ఏం ఫర్వాలేదులే. దొడ్డిదారిని పోవాల్సిన కర్మేమొచ్చింది. వాడేం దొంగిలించాడా, దోచాడా? చూస్తే ఏమంటాము! అన్నం పెట్టకుండా చంపమంటాడా మనుష్యుల్ని? నువ్వీదారినే వెళ్ళరా?

శాంతి

అత్తయ్యా! ఇప్పట్లోమనంకూడా కాస్త ఎత్తుకు ఎత్తుగా పోవాలి. వుత్త అమాయకులుగావుంటే ప్రమాదం...

భూదేవి

ప్రమాదాలేమీ లేవు. నిజానికి ప్రమాదం ఎన్నడూ లేదు. పడరా నువ్వు...

పెద్దాడు

(సౌమ్యంగా) ఒదే వీరాయ్...

(అందరూ వులిక్కిపడి ఇటు తిరిగారు. పెద్దాబ్బిమూచి తెల్లబోయారు.)

పెద్దాడు

పోరా... ఇటెపో... ఏంఫర్వాలేదులే! నేనూ మనిషినే! పోరా! అన్నం తీసుకునేపో!

(విరయ్య మెల్లగా అడుగులో అడుగేస్తూ నడుస్తున్నాడు.)

పెద్దాడు

మిమ్మల్ని అన్నం తినొద్దన్నానటా? నేను మాత్రం? బాగా తినండి... బాగాపనిచేయండి... హాయిగా నిదరిపొండి. మీ రక్త డిత్తో ఆగతే ఇంకేం? ఏ రప్పాబాడో అన్నాడని ఎవరో వెధవలు మీ చెవుల్లో ఫూదుతారు. దాంతో మీరూ నాలుగు ఎంగిలి ముక్కలు ఏరుకొని, వాళ్ళునూపించే అరచేతి వైకుంఠాన్ని నమ్మి కొని తలలిగికిస్తారు. అక్కడే లంటూ అది కాదురా ఇప్పుడు శాంతి లేకుండా మీ నెత్తినే పడుతున్నాయా యుద్ధాలు... ఏంరా? పోండిరా పిచ్చి వెధవల్లారా! పోండి! గుట్టుగా కూలిరాళ్ళు తెచ్చి వేసుకొని, పెళ్లాంబిడ్డలకంత కూడుపెట్టి మీరంత తిని, కృష్ణా రామా అనుకోండి... పో...పో...

(వీరయ్య ఈ మాటలు వింటూ మెల్లగా జారుకొన్నాడు)

పెద్దాడు

(భూదేవి, శాంతివంకచూచి) చూడండి... మీరదరూ వన్నొక రాక్షసుడిలా ఎందుకు చూస్తున్నారో నా కర్థంకాదు. నేనేం మనుషుల్ని పీక్కుతినే జంతువునా? ఈ అస్తి పాస్తినంతా నేనేం నెత్తిని కట్టుకపోతానా? మీకు నా కష్టాలేమీ అర్థంకావు. ఇన్ని ఫ్యాక్టరీలు, ఇందరికి జీతాలివ్వాలం, యీ ఇన్ కంటాక్స్ బాధలు. ఇన్నీ నేనెం దుకు కట్టుకేడవాలి! ఏంకర్మని! ఏదో నలుగురు బతుకుతారని కాకుంటే... (దూరంగా నిలబడివున్న పంపోతుని చూచి) ఒరే! అన్నీతీసి టేబిల్ మీద పెట్టరా. అమ్మా! నీదృష్టిలో చిన్నకొడుకెంత బంగారు కొండైనా, పెద్ద వాడెంతి పెద్దవైనా... ఇదిగో వాడు తయారు

చేయించింది. శాంతీ! చూడు, నీకు అందమైన వస్తువులంటే చాలా ఇష్టంకదూ! (బంట్రోతు పెట్టెలోంచి చాలా అందమైన పింగాణీ సామాగ్రితీసి బల్లమీద పుంచాడు) ఇవన్నీ మనూళ్లో! మన ఫ్యాక్టరీలో, మన జనం తయారుచేసింది... రైతుల దగ్గర భూమిలాక్కొని నేనేంభావుకున్నానో ఆలోచించండి. ఈ సామాన్లు పరదేశాలకు వెళ్తే మన దేశం ఆర్థికంగా ఎంత అభివృద్ధి పొందుతుందో మనకెంత గౌరవం పర్పడుతుందో మీరిప్పుడూహించుకోలేరు. అమెరికాలో (అంటూ బల్లవైపు తిరిగి) అరె! ఇక్కడున్న మరఫిరంగులు. విమానం ఎక్కడ?

భూదేవి

నే నే తీసిపారేశాను.

పెద్దాడు

ఏం? మీ శాంతి వ్యవస్థానికి అడ్డుతగులుతుందా?

భూదేవి

ఎందుకా వెధవ బొమ్మలు? కసాయి దుకాణంలా వుంది ఇల్లు.

పెద్దాడు

(నవ్వి) మీకంతా పిచ్చిపడుతూందమ్మా! ప్రపంచంలో యెక్కడన్నా యుద్ధంరావచ్చు - మన దేశంలో మాత్రంరాదు. మనది తటస్థ దేశ, కాకుంటే మంచి యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని మన దేశాన్ని ఆర్థికంగా బలపరచుకోవాలి. ప్రపంచ వ్యాపారంలో మనమూ ఒక స్థానాన్ని పొందాలి.

శాంతి

అదేగా మీరు చేస్తూవున్నది. అమెరికాకు తొత్తులై...

పెద్దాడు

శాంతీ!

శాంతి

(ఆవేశంతో) నాకంతా తెలుసు, మీరా ఫ్యాక్టరీ గుట్టంతా మీరింక ప్రజల్ని మోసంచేయటానికే వీల్లేదు.

పెద్దాడు

శాంతీ!

ఘంటసాల

శాంతీ! ఏమిటమ్మా! ఎందుకలా వణికిపోతున్నావు? ఏం జరిగింది?

శాంతి

యుద్ధోన్మాదులు ... హంతకులు రాక్షసులు... అత్తయ్యా! ఫ్యాక్టరీలో రహస్యంగా...

పెద్దాడు

శాంతీ! (లాగి లెంపకాయ యిచ్చాడు)

భూదేవి

పెద్దాడా! ఏమిటీ! (నమత మొత్తుకుంది)

పెద్దాడు

శాంతీ; నీ ఆటలింకైనా కట్టిపెట్టు. నీ తెల్ల పావురాయి యీ పాటికి చచ్చి పడుంటుంది - తెలిసిందా? (నవ్వాడు)

శాంతి

ఆఁ...

పెద్దాడు

నువ్వు రాసిపంపినకబురు విశ్వానికి అందుతుందనుకున్నావు

పాపం! పిచ్చిపిల్లా ఒకవేళ అందినా మీ శాంతిప్రభ్యమం వట్టి సంత కాలతో ట్రైప్తపడాల్సిందే! ఆటంబాంబులను సంతకాలు వేలిముద్ర లాలా ఆపేది! (నవ్వుతూ వెళ్లాడు)

శాంతి

(తెల్లబోయి నిలబడ్డది.)

భూదేవి

(కంగారు పడుతూంది,

శాంతి

పావురాయి చచ్చిపోయిందా! అత్తయ్యా, నా శాంతిని చంపేశారా! (ఏడుస్తుంది)

(ఇంతలో చిన్నాడు గజ గజా వచ్చాడు. చేతిలో పావురాయి వుంది.)

చిన్నాడు

శాంతీ!

శాంతి

విశ్వం... పావురాయి ఇలానాగావుందా! (అత్రింతో చేతిలో తీసుకొని చూచింది.)

చిన్నాడు

తుపాకీతో కాల్చాలని చూచాడు. కొద్దిలో తప్పింది.

శాంతి

కబురందిందా?

చిన్నాడు

అందింది. కాని ఏమిలాభం లేదు. ప్రజలు వట్టి మాటింగులతో వుపన్యాసాలతో శాంతికాముకులుకారు. వాళ్ళకు యుద్ధంయెక్క భయంకరరూపం కనపడాలి. అంతే... మనం కాస్తగట్టిగా పనిచేయాలి. యుద్ధోన్మాదులు చల్లే మత్తుమందు చాలా బలంగావుంది...

శాంతి

ఇక నే నింటికి వెళ్ళను.

చిన్నాడు

ఏం ! మీ నాన్నేమన్నా అన్నాకా !

శాంత్

నాన్న ! నాకు నాన్నా అమ్మా ఎవ్వరూ లేరు...

భూదేవి

వూరోక్కమ్మా ! నేనున్నాగా !

సమత

ఒదినా ! వెళ్ళొద్దొదినా ! ఇక్కడేవుండు... నాతోనే వుండొదినా...

శాంతి

(సము నెత్తుకుంది)

(తెర)

(ఓ చిన్న ఓపన్‌ఏర్ థియేటర్. వూళ్ళో జనమంతా నాటకం చూట్టానికివచ్చారు. ముందువరుసలో స్వాములవారు, భూదేవి కూచున్నారు. గమనింపు : అసలు రంగస్థలాన్నే ఓపన్‌ఏర్ థియేటరుగాను, అప్పటి ప్రేక్షకులనే వూళ్ళోజనంగాను భావించుకోవచ్చు. ప్రేక్షకులనుంచి వినిపించాల్సిన మాటలకు కొందరు నటుల్ని ప్రేక్షకులమధ్య కూచోపెట్టవచ్చు. తెర ఎత్తకపూర్వం ప్రేక్షకులలోనుంచి స్వాములవారు రంగస్థలం మీదికొచ్చి)

స్వాములవారు

తోబుట్టలకు ఆశిస్సులు. ఇప్పుడు మన దొరగారి సోదరుడు విశ్వం, శాస్త్రిగారి కుమార్తె శాంతి మనకు "యుద్ధం" అనే చిన్న నాటకాన్ని ఆడి చూపుతారు. మీరందరూ చూచి ఆనందించి, వారి నాశీర్వదించండి.

(చిగి వెళ్ళి కూచున్నాడు)

(తెర లేచింది)

సమత

(పమత ఇటు అటు పచారుచేస్తూంది) యుద్ధం విచిత్రమైన వుండు. యుద్ధం ఎప్పుడూ వెధవదే! మనుషులందరూ ఒకటే....

(అమరయ్యవచ్చాడు)

పమత

అతా! వచ్చావా? చెప్పతాత! యుద్ధాన్నిగురించి.

అమరయ్య

ఆఁ, అనగనగా ఒకదేశంలో.... ఒక పూళ్ళో....

సమత

ఏ దేశంలో – ఏ పూళ్లో?

అమరయ్య

మనదేశం కాకుండా ఇంకేదో ఒక దేశం. ఏ దేశమయినా ఫర్వాలేదు. ఎంచేతంటే యుద్ధంవల్ల నేరుగా దెబ్బతిన్న దేశాలన్నిటిలో – జర్మనీ, జపాను, ఇంగ్లాండు, ఇటలీ ... యిలాంటి అన్ని దేశాలలో యీలాంటి కథలు జరిగినయి. కనుక అందులో ఏదో ఒక దేశం – ఏదో పూరు. ఆ పూళ్ళో ఒక అబ్బాయి ఒక అమ్మాయి వుంటే వాళ్లు. ఎవరుంటేవాళ్ళు?

సమత

ఒక అబ్బాయి, ఒక అమ్మాయి.

అమరయ్య

ఆఁ. వాళ్ళిద్దరూ ఎంతో అందంగా ఉంటేవాళ్ళు. వాళ్ళిద్దరూ ప్రేమించుకున్నారు. చిలకా గోరువంకల్లా ఎంతో ముద్దుగా ఉండేది వాళ్ళజంట. పెళ్ళి చేసుకోవాలని ముహూర్తంకూడా నిశ్చయించు కున్నారు. రేపు పెళ్లనగా యీ రోజు కార్లో అలా బీచివైపు — షికార్లుకొట్టి — సముద్రం ఒడ్డుననేవున్న ఓ పెద్ద హోటల్లోకెళ్లి కూర్చున్నారు. అక్కడ....

(చిన్న తెర విడిపోయింది. స్వీట్‌హైటు వెల్లుల్లో వాళ్ళిద్దరూ కూర్చున్నారు. ముందు టేబిల్‌మీద ఏవేవో ఫలహారాలున్నాయి. బీచిగాలికి వాళ్ళ వుడుపులు రెప రెప లాడుతున్నాయి. సముద్రఘోష వినిపిస్తూంది. రేడియోలో ఇంగ్లీషు సంగీతం ఆ ఘోషలో కలిసి పోతూంది. అటు నుదుటిమీద ముంగురులు ఇసుకమీద ఆట్లాడుకునే పిల్లల్లా గెంతుతున్నాయి. అతడు సిగరెట్ పీల్చి వదుల్తూన్న పొగ గాలికి పత్తాలేకుండా పోతూంది.)

అతడు

బేబి! సముద్రం వెన్నెలలో తళ తళ మెరసిపోతూంది.

బేబీ

అవును జాన్! చందమామ సముద్రపుటలలు వుయ్యాల కట్టుక వూగుతు న్నాడు. వెండి నురుగులు చితెకి పొస్తున్నాడు. కదూ?

జాన్

బేబీ! మనం ఎంత అదృష్టవంతులం.

బేబీ

ఏం?

జాన్

ఈ వెన్నెల, ఈ సముద్ర సంగీతం, ఈ చల్లని బీచిగాలి, అనుభవించలేని వాళ్ళెంపరుంటారు? ఈ చారిని పాతాళంలా ఈ పూలవైపు కన్నెత్తిచూచే తీరికలేని వాళ్ళెందరుంటారు? బేబీ మనం ఎప్పటకీ యిలాగే వుండిపోతాం. మనకీ పాపం చంతో ఏలాటి సంబంధం వద్దు బేబీ!

బేబీ

నేను కావాలన్నానా జాన్! నాక్కావలసిందల్లా ఏమిటోచెప్పు చూద్దాం.

జాన్

నేను. కదూ?

బేబీ

అవును జాన్! నా జాన్

జాన్

బేబీ! ఆందం ఎలాగుంటుందని ఎవరన్నా అడిగితే నేను ఏంచెపుతానో తెలుసా?

బేబీ

ఏం చెపుతావ్?

జాన్

వా బేబీలా వుంటుందని చెప్తా.

బేబీ

(నవ్వింది) ములగచెట్టెక్కించే పొగడ్తలెలాగుంటాయి అని ఎవరయినా అడిగితే నేనేం చెప్తానో తెలుసా?

జాన్

ఏం చెప్తావు?

బేబీ

నా జాన్‌ను చూపెడతా !

(ఇద్దరూ నవ్వారు)

జాన్

ఔను! రేపుపొటికంతా మనం....

బేబీ

ఏమైపోతాం ...

జాన్

ఒకటైపోతాం.

బేబీ

ఎలా....

జాన్

ఈలా....

బేబీ

ఇదిగో.... ఏమిటిది.... మరీ కుర్రతనం....

జాన్

బేబీ: (ఆవేశంతో చూచాడు)

బేబీ

ఏం? కవిత్వం వస్తుందా?

జాన్

నిన్ను చూస్తుంటే రాకేమవుతుంది!....కవిత్వం నీ కళ్ళల్లోంచి వుట్టి పడుతుంది బేబీ.

బేబీ

పోపోండు... నువ్వెప్పుడూయిలా కవిత్వం మాట్లాడుతావు.మామూలు మని షిలా మాట్లాడవేం? నాకేంటోలాగుంటుంది.

జాన్

బేబి (కాలిపోయిన సిగరెట్ కాలికిందవేసి నలిపి. కుర్చీనుంచిలేచి) నా ప్లాన్ ఏమిటో చెప్పమన్నావా?

బేబీ

చెప్పు

జాన్

ఈరాత్రిచెప్తా.... రామరి.... ఊఁ

బేబీ

(వచ్చింది. పక్కన నిలబడ్డది.)

జాన్

(ఆమె రం భుజంమీద ఆనించుకొని) ఏయ్! అదిగో!.... అలా చూడు.... అక్కడ.... ఆ మబ్బుల చాటున.... ఆ కొండమీద ఓచిన్న బంగ్లాకడదాం....రేపు పెళ్ళయిన వెంటనే కట్టిస్తా. ఆ బంగ్లాలో హాయిగా నువ్వూ నేను మాత్రం.... ప్రశాంతంగా.... పాడుకుంటూ ఆడుకొంటూ....

బేబీ

అబ్బ! ఎంత తీయనికలలు కంటున్నావోయ్?

జాన్

కలలు కావుబేబీ! నిజంగానే.... ప్రపంచం ఏమైపోయినాసరే మనకక్కర్లేదు.... నాక్కావలసింది నువ్వు, నీ ప్రేమ, నీ అందం, నీ చిరునవ్వు....

బేబీ

ఆగాగు.... నన్నూపిరి పీల్చుకోనీయ్! (కిల కిల నవ్వింది.)

జాన్

(పరవశుడైపోయాడు.) ఓహ్! ఎంత కమ్మగా నవ్వుతావు బేబీ....

బేబీ

ఓహ! ఎంత తియ్యగా పిలుస్తావు...అమ్మ, నాన్న, అందరూ నన్ను బేబీ అనే పిలుస్తారు.కానీ యీతీపి లేదెందువల్లోయె?

జాన్

అంతా నీలోంచి వచ్చిందేబేబీ! బేబీ! ఏదీపాడు.... ఒక్క పాట.... తియ్యగా.... హాయిగా.... పాడు బేబీ....

బేబీ

నువ్వూ కలవాలి....

జాన్

నేను వేరేగా ఇక వుండలేను బేబీ!

(పాట మొదలెట్టిండి. ఇద్దరూ కలిసి పాడుతున్నారు. పాట మంచి పట్టులో వుండగా వైరన్ కూత, విమానాల మోత. ఇద్దరి పాట తటాలున ఆగిపోయింది. ఒక్క క్షణం అలా మాన్పడీ నిలుచున్నారు.)

బేబీ

జాన్ (గట్టిగా కౌగలించుకొంది.) యుద్ధం.... బాంబుల్లు జాన్....

జాన్

బేబీ! (ఆమెను సముదాయిస్తూ విమానాలవైపు చూస్తున్నాడు. విమానాల నను సరించి అతని దృష్టితిరుగుతుంది.)

బేబీ

జాన్.... లేవు మనపెళ్ళి.... లేవు పెళ్ళి.... ఆపేస్తావా జాన్.... ఆగదు కదూ? యుద్ధం లేని ఏ దేశానికైనా వెళ్ళి పోదాం జాన్.

(ఆమె ఏడుస్తూంది అతడు ఆమెను సముదాయిస్తున్నాడు.)

(రంగస్థలం చీకటయి పోయింది.)

వాళ్ళిద్దరూ ఎన్నో తీయ తీయని కలలుకన్నారు. పెళ్ళిచేసుకొని ఎంతో హాయిగా, ఈ ప్రపంచాన్ని మరచి తమకు తామొక కొత్తప్రపంచాన్నే కట్టుకు పోవాలనుకున్నారు. కానీ వాళ్ళ కలలన్నీ ఎగిరిపోయాయి. యుద్ధం వచ్చింది. మరునటిరోజే అతను యుద్ధంలోకి వెళ్ళాలి. పెళ్ళి ఆగిపోయింది. పెళ్ళికానుగ్గా

చాలా ఖరీదయిన డ్రెస్‌కొన్నాడు బేబీకిజాన్. ఆ డ్రెస్ బెబీవేసుకుంటే చూడాలని వువ్విళ్లూరేవాడు. ఆ డ్రెస్ తీసుకొని చివరిసారిగా తన ప్రియురాల్ని తన బేబీని కలుసుకొన్నాడు

(మళ్లా తెరవిడిపోయింది- బేబీ. జాన్ ఉన్నారు. బాంబులుపడి కూలిపోయిన పెద్దభవనం. దూరంగా ఇంకా కాలుతూన్నఇళ్లు. ఆ సిధిలాలలో నిలబడివున్నారు. మాడిపోయిన చెట్టు ఒకటి ఉంది.)

జాన్

బేబీ!

బేబీ

ఆఁ (వంచివున్న తలయెత్తి అతనివంక చూచింది. కన్నీటికాల్వ ఆమె చెక్కిళ్ళనుంచి రొమ్ములమీద పడింది)

జాన్

ఏడుస్తున్నావా?

బేబీ

అవును....

జాన్

నేను యుద్ధంలోకివెళ్తున్నాననేకదూ?

బేబీ

కాదు.

జాన్

చచ్చిపోతానని భయమా?

బేబీ

లేదు.

జాన్

తిరిగొచ్చి పెళ్ళిచేసుకుంటానో చేసుకోనో అనా బేబీ?

బేబీ

అవేవీకావు జాన్!

జాన్

మరి.

బేబీ

ఎందుకొప్పుకొన్నాడ జాన్ యుద్ధానికివెళ్లటానికి....నన్ను మరచి పోయావు కదూ?

జాన్

కాదు బేబీ.... కాని కాదు. ప్రభుత్వ ఆజ్ఞ....

బేబీ

ప్రభుత్వం.... ప్రభుత్వంతో చెప్పలేకపోయావా బేబీని పెళ్ళిమన్నున్నానని.

జాన్

పిచ్చిబేబీ! పూర్ణ.... యుద్ధం తొందరగా ఆయిపోతుంది. వచ్చేస్తాగా.

బేబీ

పోనీ నన్నుకూడా తీసుకెళ్ళు జాన్....

జాన్

నిన్నా!. ..

బేబీ

ఏం!

జాన్

కాదుబేబీ! నువ్వికక్కడేవుండు.... నెలొక్కనెలలోవచ్చేస్తా....

బేబీ

ఒక్కనెలే! జాన్....

జాన్

రోజూ ఉత్తరం వ్రాస్తుంటాగా.... ఇవిగో నీకని కొన్నానిగవును.... బేబీ.... వీడీ ఒక్కసారి యా డ్రెస్సేసుకురా.... చూచివెళ్తాను.... వేసుకోవూ?

బేబీ

వేసుకుంటా జాన్.... (వెళ్ళింది)

జాన్

(ఆలోచిస్తూ నిలబడి వున్నాడు. ఆతని చెవుల్లో మిలటరీ డ్రిల్లుఆర్డర్లు మోగు

తున్నాయి. రైట్, లెఫ్ట్, క్విక్ మార్చి, లెఫ్టలర్న్, అటాక్ రిట్రీట్ .... చార్జ్ .... ఈలాంటివి. తలపట్టుకుని కూలబడ్డాడు. (బేబీ కొత్తడ్రెస్ వేసుకొని వచ్చింది.)

బేబీ

(వచ్చి నిలబడ్డది.)

జాన్

(తలెత్తిచూచి) బేబీ ! మై బేబీ !

బేబీ

బాగున్నానా?

జాన్

మాట్లాడకు బేబీ అలాగే చూస్తుంటని ... బేబీ....

(తనచేతి ఉంగరం ఆమె వేలికి పెట్టాడు. ఆమె తన ఉంగరం అతనివేలికి పెట్టింది.)

ఈరోజే మనపెళ్లిరోజు. (స్టీమరుకూత) బ్రైమైంది.... నవ్వుబేబీ.... ఏడీనవ్వు!

బేబీ

(నవ్వింది.)

జాన్

బాగా....

బేబీ

(బలవంతాన నవ్వింది.)

జాన్

అలాగే నవ్వుతూండు బేబీ.... స్టీమరు కనుచూపుదాటిపోయేవరకు అలాగే నవ్వుతూండు.... బేబీ ! (ఆమె నవ్వుతూంది అతడు ఆమెనుచూస్తూ వెనక్కివెళ్తున్నాడు. ఆమె వక్షంలో ఏదో అశాంతి పొంగుతూంది.)

బేబీ

(వున్నట్లుండి) జాన్ ! (అతనిదగ్గరకు పరుగెత్తి గట్టిగా కౌగలించుకుంది. ఆతడామె నుదుటిమీద ముద్దెట్టుకున్నాడు ఆమె జాన్ అంటూ అతని వక్షస్థలం మీద ముఖంపెట్టి ఏడుస్తూంది. వెక్కిళ్ళనుంచి ఒక బలమైనచేయి అతన్ని లాగేసింది.

ఆమె అతని వెంబడి పరుగెత్తబోయింది. గేట్ మూయబడింది. ఆమె ఆగి ఆలాగే చూస్తుంది కొయ్యబొమ్మలా. చీకటి పడింది.)

అమరయ్య

ఆలా ఆ రెండు హృదయాలను యీ పాడు యుద్ధం వేరుచేసింది తల్లీ. బలత్కారంగా విడదీసి దూరంచేసింది. వాళ్లిద్దరే కాదు.... ఈలా దేశంలో ఎందరో విడిపోయారు. లేతబాలింతరాల్ని, కావుకావను పసికందును వదలివెళ్లారు. పెళ్లయి మూడురోజులయినా కాకపూర్వమే భార్యలను వదలివెళ్ళారు..... ఎందరి జీవితాలో తలకిందులయినయి. అపమానాలకూ, అపవాదులనూ, అనుమానాలకూ గురిఅయ్యారు... ఒకరయించ్లో.... సరిగ్గా పగినవసమయం. గడిలో ఇల్లాలు నొప్పులు పడుతూంది. ఐయ్ ఓ భర్తహృదయం తుళ్లిపడుతూంది. కొడుకో కూతురో అన్న ఆపుర్తా— దుప్పరమైన బాధతో ఇల్లాలు హృదయవిదారకంగా పెడుతోన్న మూల్గులు— చావుబ్రతుకులమధ్య ఆ యిల్లాలుచేస్తున్న పోరాటం.... యుద్ధం వచ్చిపడింది... కడుపో కూతురో తెలియకుండానే.... భార్య బ్రతికిందా.... లేక.... ఏమీతెలియకుండానే వెళ్లాడు ఆ భర్త.... యిల్లా ఎన్నోగుండెలుచీల్చే ఘట్టాలు.... అలాగా అతనూ వెళ్ళాడు.... యుద్ధరంగంలో....

(చిన్న తెర విడిపోయింది. ఒక మిలిటరీ క్యాంపు. చిన్నగుడారం నడుగురైదుగురు పైనికులు పడుకొనిఉన్నారు రాత్రి. గాఢాంధకారం. జాన్ కూర్చున్నాడు. సిగరెట్ మీద సిగరెట్ కాల్చేస్తున్నాడు. తనలో)

జాన్

ఏమిటీ బ్రతుకు?... ఎందుకీయుద్ధం? ఎందరు అంబమయిన ఆడవాళ్లు చచ్చిపోయారు? ఎందరుపాపలు పాలులేక నోరెండి పోయారు? ... ఎన్నిచక్కని సౌధాలు, పూలతోటలు నాశనమయినాయి? ఎన్ని సంపత్సరాల కష్టం బూడి పాలయింది? ఎందుకీయుద్ధం? దేశంకొసమా? ఏమిటి దేశమంటె? ఎక్కడుంది దేశం?... ఇదంతా నాశనమయిన తరువాత దేశం ఏమయింటుంది?

(రేడియో ప్రకటన : ఒక కల్పిం.)

పర్యికటన

శత్రుసైన్యాలు పరాజయం పొందుతున్నాయి. మన సైన్యాలు ముందుకు పోతున్నాయి. రాజధానికి నలభైమైళ్ళలో వున్నామనం. దేవుడాత్రికి రాజధానిని నాలుగువైపులనుంచీ ముట్టడించాలి మనం.

జాన్

ఏం ముట్టడించకపోతే?

పర్యికటన

శత్రుసైనికులు 200 మంది పట్టుబడ్డారు. నాలుగుగ్రామాలు మన వశమయినాయి.

జాన్

గ్రామాలుకావు శ్మశానాలు.

పర్యికటన

విజయం మనదే. తప్పదు. సైనికులారా! ధైర్యం వహించండి.? మీ సర్వస్వం ధారపోసి పోరాడండి.

జాన్

ఇంకేముంది ధారపోయటానికి మాఒగ్గర.

పర్యికటన

ఈసారి శత్రుపక్షంనుండి తీవ్రప్రతిఘటన వుంటుంది. ప్రతి శత్రువూ ఒక బలమైన కోటగా తయారవుతున్నాడు. ప్రతి యిల్లూ ఒక యుద్ధరంగమవుతుంది. శత్రువులు చివరి నెత్తురుబొట్టువరకూ పోరాడుతారు. కాని జడవకండి. ధైర్యంగా ముందుకురండి. దయాదాక్షిణ్యరహితంగా పోరాడండి. విజయంమనదే.

జాన్

(పిచ్చిగాఅరుస్తూ) ఆపండి! యుద్ధం ఆపండి!! ఆపండి యుద్ధం. ఎవరు కావాలన్నారు? ఎవరికోసం? ఎందుకీచంపటం? చావటం? ఆపండి.... వద్దు యుద్ధంవద్దు.

సైనికుడు

(వచ్చుకున్నసైనికుడు లేచాడు) జాన్!

జాన్

(పిస్తుకాని పట్టుకొని) ఎవరికొచ్చాలే యుద్ధం. నీకొచ్చాలా. చెప్పు- నువ్వు కావాలన్నావా చెప్పు.

సైనికుడు

జాన్ ఏమిటిది.

జాన్

ఏయ్! అడిగిందానికి చెప్పవే! నువ్వుయుద్ధం కావాలన్నావా?

సైనికుడు

లేదు.

జాన్

మరి చెప్పవేం? గట్టిగా అరవ్వేం. దోపుపడిపోయిందా. యుద్ధం వద్దని అరవ్వేం.

సైనికుడు

జాన్.... కూచో.

జాన్

బేబీ... బేబీ (ఏడుస్తున్నాడు)

సైనికుడు

(అతన్ని వీపుమీద తడుతూ) నీ పిచ్చుకుమందు నాకు తెలుసు. రేపు నాతో రా ఇస్తాను!

జాన్

(ఏమీ అర్థంగాక అతనివైపు చూచాడు.)

సైనికుడు

(పెద్దగా నవ్వాడు. అంతా చీ: టయిపోయింది.)

ఉమరదస్య

అక్కడ అతనలా జరుగుతూన్న హైశ్వికమారణానికి మనసును నచ్చచెప్పుకోలేక, బేబీమీద ప్రేమపొక, అంతస్యుద్ధం చేస్తున్నాడు. ఇక్కడ దేశంలో-యుద్ధం మూలాన ఆహారోత్పత్తి తగ్గిపోయింది. పండినవానిలో చాలా భాగం మిలటరీకి

నరపరా అయిపోతోంది. మిగలినకాస్త వెంగబజార్లోకవెళ్ళి దాగింది. ఫ లి త ం. కసువు - కొటకం - తింపిలేకసామాన్యజ నం పులమల మాపిపోతున్నారు ఎక్కడ చూచినా శవాలు - తికలి - వెన్నుకంపిన డొక్కలు.... మనుమల్ని మనుపులు తిన్నారు.... ఎంగిలాకులకోసం కుక్కలతో పోట్లాడారు.... ఎంపరోమానవతులు....

(చిస్నతెక విడిపోయింది. అంతా చీకటి. ఎక్కడో ఒకటిరెండు మేడల్లో దీపాలు మినుకు మినుకు మంటున్నాయి. చిక్కి శల్యావశిష్టమైన కుక్కలు దారి పక్కన పడివున్న శవాలను రుచిమూచుకుంటూ లిరుగాడుతున్నాయి. ఎండిపోయిన చెట్టు ఎముకలగూడులా నిలబడివుంది. ఆ చెట్టుమీద ఒకపక్షిగూడు. అందులో రెండు పిల్లలు, ఒక తల్లిపక్షి చచ్చిపోలాడుతున్నాయి. ఒక పక్కగా ఒక పంపువుంది ఒక శవంచేతిలో సగం పగిలిన బొచ్చవుంది — మూల్గాలు — దేహాన్ని విడిచిపోతూన్న ప్రాణాలబాధలు — బేబీ వచ్చింది భుజంమీద తమ్ముని మోసుకొని. చాలా నీరసించిపోయివుంది. ఏడ్చి ఏడ్చి కాబోలు కళ్ళువుబ్బి ఎర్రిబారివున్నయ్. ముఖం పాలిపోయివుంది వచ్చి ట్యాప్యమంతా ఒకసారి కలయజూచింది. గుండెలాపుకోడానికేమో తమ్ముని గట్టిగా అదుముకుంది. ఇంతలో పంపు కనిపించింది. చాలా ఆశతో ఆత్రంగా పంపుదగ్గరకెళ్ళి — తమ్ముడి కాళ్ళుమీద పడుకోబెట్టుకొని. నిద్రిపోతూన్నవాళ్లిలేపుతూన్నట్లు వూపుతూ) తమ్మా! తమ్మా! మంచినీళ్లు — (అంటూ కుళాయి తిప్పింది. వీటిచుక్కలేదు. మనిషి ఒక్కసారిగా కుంగిపోయింది. తమ్ము ఒక్కసారి కాళ్ళు చేతులు గిజ గిజ తన్నుకున్నాడు మిరీ ఆవర్టాగా అన్ని పక్కలావెతికింది. శవంచేతిలో బొచ్చకనుపించింది — ఒక్కగింపులో అబొచ్చఅందుకుంది. ఆత్రంతో బొచ్చెవంచింది. అందులో మంచినీళ్ళుకాదు. — రక్తం పారింది. మనిషి కంగారు పడి కెవ్వుమంది. తమ్ము మరొక్కసారి చేతులు కాళ్ళు తన్నుకుని తలవాల్చాడు. బేబీ వాడిమీదపడి వెక్కివెక్కి ఏడుస్తూంది. ఒక పెద్దమనిషి — చాలావర్టాగా —చుట్టి పీడస్తూ చేతికర్ర ఆడించుకుంటూ వచ్చాడు. ఒక శవం అతని కాళ్ళకు తగిలింది చూచి విసిరితన్నాడు ఇంతలో బేబీఏడ్పు విసిపించింది. కాస్త విదానించి విన్నాడు. మెల్లగా దగ్గర కొచ్చాడు. బేబీని ఎగాదిగా చూచాడు. ఏమనుకున్నాడోకాని.)

పెద్దమనిషి -

ఎయ్ !

దేవి

(ఏడుస్తూనే వుంది)

పెద్దమనిషి

(చేతికర్ర) వేలకేసి కొడుతూ) ఏమే! నిన్నే!

దేవి

(తలెత్తి చూచింది)

పెద్దమనిషి

ఎందుకేడుస్తున్నావిప్పుడు.

దేవి

తమ్ముడు.... తమ్ముడు చచ్చిపోయాడూ....

పెద్దమనిషి

చచ్చిపోయాడా.... పోనిలే

దేవి

ఆఁ

పెద్దమనిషి

చచ్చిపోయినవాళ్ళను పోనీకుండా ఏడ్చి బతికిస్తావా! బ్రతికిగాకుంటే.... చూడు.... దేశంలో చాలామందిపోయారు

దేవి

అవును.... అన్నంలేక.... ఆకలితో....

పెద్దమనిషి

ఆఁ అదంతా వట్టిది. కాలంతీరిపోయింది పోయాడు. కారణం ఏదోఒకటి ఉండాలిగా. అంతే! ఇదిగో.... నీకు ఆకలిగాలేదూ!

దేవి

లేదు.

పెద్దమనిషి

ఆఁ!

బేబీ

బాబం నాలక పిడిచకట్టుకు పోతూంది.

పెద్దమనిషి

ఆన్నంతిని ఎన్నిరోజులయింది.

బేబీ

జ్ఞాపకం లేదు.

పెద్దమనిషి

నీళ్ళుతాగి—

బేబీ

నిన్నట్నుంచి నీళ్ళుకూడాలేవు.... తమ్ముి బాహంతోనే చచ్చిపోయాడు....
అంత నీళ్ళుపోసుంటే బతికేవాడు—

పెద్దమనిషి

అవంతా పట్టిభ్రమగాని..... నువ్వు పాతగలపే.

బేబీ

పాట.

పెద్దమనిషి

అఁ!

బేబీ

హుఁ!

పెద్దమనిషి

చెప్పు!

బేబీ

ఒకప్పుడు బాగా పాడేదాన్ని ఇప్పుడు గొంతు పోయింది.

పెద్దమనిషి

డాన్సు చేస్తావ్. (చేయగలవ్.)

బేబీ

రాదు. నేర్పిస్తే నేర్చుకుంటా...

పెద్దమనిషి

ఊఁ. నాతోవస్తా.... నీకు ఉద్యోగం యిప్పిస్తా.

బేబీ

నాకా.

పెద్దమనిషి

అఁ! వందరూపాయలు జీతం!

బేబీ

వందరూపాయలే?

పెద్దమనిషి

అవును.

బేబీ

వస్తానండి. బాగా వండుతా, — బట్టలు కుడుతా, — వ్రతుకుతా, — ఇస్త్రీచేస్తా....

పెద్దమనిషి

అవన్నీ ఏమీ చెయ్యనక్కర్లేదులే.

బేబీ

లెక్కలువొస్తా. కొద్దిగా చదువుకున్నా....

పెద్దమనిషి

చదువువద్దు ఏమీవద్దు.... నీకు పెళ్ళయిందా,

బేబీ

అయింది. (చేతులో వుంగరం లేకపోటంచూచి) లేదు.

పెద్దమనిషి

నిజంచెప్పు. పెళ్ళయివుంటే వందరూపాయలు. కాకుంటే నూటయేభై.

బేబీ

ఊరుకో. కాలేపంతి.

పెద్దమనిషి

(నవ్వి) ఊఁ– సరే,– నాతోరా,

బేబీ

తమ్ముడ్ని

పెద్దమనిషి

చచ్చిపోయినవాణ్ణేంచేస్తావు ఆ శవాల్లో వాడూ ఒకడు.... అలాపారే....

బేబీ

ఆఁ. తమ్ముడ్ని.... (మళ్ళా ఏడుస్తూంది.)

పెద్దమనిషి

(కాస్సేపుండి చేతకర్రతిప్పుతూ) ఇదిగో! క్రైమ్ అయింది, ఊఁ. ఊఁ.

బేబీ

(తమాయించుకుంది. లేచి నాలుగడుగులేసి తడబడుతుంది.)

పెద్దమనిషి

జాగర్త.... దగ్గరేలే.... మిలటరీక్యాంపు.... రారా!

బేబీ

(ఆతన్ని వెంబడిస్తుంది. చీకటి పడింది)

అమరయ్య

ఇలా ఎందరో మానవతులు తమ శీలాన్నమ్ముకున్నారు. ఆకలి, మనిషిని ఎంతకయినా దిగజారుస్తుంది. ఇక్కడ ఈలా ఉండగా అక్కడ యుద్ధరంగంలో అతను — మనసు నిలకడలేక — లోపలి ఆవేదన అణచుకునే మార్గంలేక, ఉండలేక బైటపడలేక, అవస్థపడుచున్నాడు. అతని అవస్థ గమనించాడా స్నేహి

తుడు. మెల్లగా అతని బాధనంతా మరచిపోటానికి తాగుడుమరిపాడు. మనిషి ఒకమెట్టు దిగాడు. ఇక ఆ స్నేహితునితోబాటు వ్యభిచారగృహాలు తిరిగాడు. చదువు పాడేసి ఆడదాన్ని కొంటున్నాడు. ఇన్నాళ్ళూ [illegible] ఎంతో గౌరవంగాబతుకు ఇప్పుడు స్త్రీని కేవలం తన కామంతీర్చే [illegible] ప్రేమమీద విశ్వాసంకల మనిషి ఇప్పుడు [illegible] శారీరక సౌఖ్యమే నమ్ముతున్నాడు అతనిలో అనురాగం చచ్చిపోయింది హృదయం బీడువారిపోయింది అతనిప్పుడు మనిషికాడు. కేవల తుపాకిని మోస్తూ పెరుగుతున్న, ఒక మర మనిషి అలా అతనొక వ్యభిచార గృహానికి వెళ్ళాడు — ఉర్కుతూ..

(చిన్నతెర విడిపోయింది. ఒక సామాన్య గృహం. అందులో ఒకమంచం— ఒకటద్దం — టేబిల్ — వొకచిన్నకుర్చీ — దానిమీద బుట్టలు)

(అటు అలసిన స్నేహితుడు బాగా తాగివున్నాడు)

సైనికుడు

ఏం బ్రదర్.... వీడికావాలి నీకు.... పట్టివా.... పాడుగువా.

జాన్

పట్టివే బెటర్ — గుడ్....

సైనికుడు

వెరిగుడ్ .. హా విట్ ... మేక్ ఎ హాప్పైవ్.... గుప్పైవ్.. చీరియో.... చీరియో.... టా.... ట.... టా... టా టాటటా .. టా.... ట.... టా. (వేపు ఇద్దరూ డాన్సుచేస్తారు.) వైకో.... వస్తాబ్రదర్.... (వాలిగతుగుడా పడిచి తిరిగి) బ్రదర్ సిగరెట్!

జాన్

(సిగరెట్‌పాకట్‌తీసి ఓ యస్ హావిట్.)

(సిగరెట్‌తీసి నోట్లోపెట్టుకొని అగ్గిపెట్టెలెరచి సైనికునికి చూపిస్తాడు, సైనికుడు కొక పుల్లతీసి నోట్లోపెట్టుకుంటాడు, అతడు అగ్గిపుల్లగీసి వెలిగిస్తాడు. అగ్గిపుల్ల ఖర్చు మంటుంది, సైనికుడు ఎగిరిపడతాడు, అక్కోశకంకొద్దీ అతనికొక దెబ్బయిస్తాడు, అతడు

తిప్పియిస్తాము ఇద్దరూ కాస్సేపు దెబ్బలాడుతారు. ఇంతలో వున్నట్టుండి సైనికుడు తెల్లగుడ్డతీసి వూపుతాడు. అతడాగుతాడు)

సైనికుడు

టేక్ బ్యాచర్ పీక్.

జాన్

రైటో.... మనం ఫెర్రింట్సు.... సెకాండ్ బ్యాచర్ సేకాండ్.

సైనికుడు

సిగరెట్ పారెయ్.....

(సేకాండయి, ఇద్దరూ సిగరెట్ కాల్చుకుంటారు; వొకేసారి వొకే అగ్గిపుల్లతో గుడ్‌నైట్ ! (కొంతదూరంవెళ్ళి తిరిగివచ్చి) బ్యాచర్ ! నీ బేబీ.... బేబీ జ్ఞాపకముందా ?

జాన్

బేబీ ! (గుర్తు తెచ్చుకొంటూన్న వ్యక్తిస్తాడు.)

సైనికుడు

వెరిగుడ్.... మరిచిపోయావు.... దటీజ్ నైస్.... చీరియో.... (వెళ్ళాడు).

జాన్

(కూలబడి) బేబీ.... బేబీ.... (గొణుక్కొంటున్నాడు.)

బేబీ

(బేబీ మెల్లగా అతని వెనకాలేవచ్చింది. చాలా కృత్రిమంగా దెబ్బతిన్నవేను కుబడి. ఎంతసేపుండారంగే ఆ కళ్ళల్లో మునుపటివెలుగులేదు. వెనకాలేవచ్చి అతని కళ్ళుమూసింది. ఆతనేం పెద్దగా చలించలేదు.)

జాన్

ఊఁ— తీ.... తీ....

బేబీ

ఎవరో చెప్పుకోవాలి.

జాక్

ఎవరా! డబ్బుకు శరీరాన్నమ్ముకునే దొగండి.

బెబీ

ఆఁ! అయితే నువ్వే?

జాన్

నేనా! పట్టుచ్చి ఒక ఆడదాని శరీరాన్ని కొనేవెధవను.

బెబీ

(నవ్వి) అంత అసహ్యమయితే ఎందుకు రావాలి?

జాక్

కారణాలు చెప్పుకోవాలా.

బెబీ

పోని నన్ను పెళ్ళిమిస్తావా?

జాన్

పెళ్ళిమ! నిన్నా!!

బెబీ

ఏం అందంగా లేనా.

జాన్

అందం! (నవ్వుతాడు)

బెబీ

చూస్తుంటే నువ్వెవ్వరినో పెళ్ళిమిస్తూ పుట్టినట్లున్నావు, అవునా?

జాన్

నేను లక్షమందిని పెళ్ళిమిస్తాను నీకెందుకు? (అంటూ విసురుగా ఆవిరిమ వెనుకనుంచిలాగి పక్కమీద పడేసుకున్నాడు. బెబీ జాన్‌ను చూచింది, గుర్తించింది)

బెబీ

జాన్!....

జాన్

(కొస్తవిదావించిచూచి) బెబీ!

బేబీ

నువ్వా !....

జాన్

నువ్వా ?— (మొత్తం వొక్కసారి చూచాడు) బేబీ ! (ఆమెను పక్కమీద నుంచి లేవదీశాడు. భుజాలు పట్టుకున్నాడు. ముఖంలోకి చూచాడు. బేబీ చెప్పలేని కంగారు—సంతోషం దుఃఖం అన్నీ అనుభవిస్తూంది) బేబీ! బేబీ! (అంటూ ఆమెను వూపాడు) బేబీ!— ఛీ. (వొక్కసారి విసరికొట్టాడు పక్కమీదికి)

బేబీ

(పక్కమీద మూటకట్టుగా పడ్డది. వొక్కక్షణంలో సహస్రమని లేచింది) జాన్ !

జాన్

పదిచ.

బేబీ

జాన్! (అతనివైపు నడిచించి)

జాన్

జాన్! ఎలా నోరాడింది పిలవటానికి ఎలాముఖం చూపగల్గుతున్నావు ఛీ! వెధవబ్రతుకు! ఇంతకన్నా ఈ భోగంబ్రతుకుకన్నా చావకూడదూ ?

బేబీ

జాన్!

జాన్

ముయ్యినోరు! నేను ని జాన్నికాను నువ్వు నా బెబీవికావు. నాబేబీ ఏనాడో చచ్చింది.

బేబీ

జాన్ (అంటూ అతని చేయిపట్టుకుంది.)

జాన్

గెటౌట్ (అంటూ మళ్ళీ విసురుగాతోశాడు.)

బేబీ

(ఈసారి పడకుండా నిలదొక్కుకున్నది)

జాన్

(పెట్టాన్నాడు)

బేబీ

(పొట్టక్షణం ఆలోచించింది. ఆవేశంవచ్చింది. వొక నిర్ణయానికివచ్చింది. గంభీరంగా అన్నది.) జాన్!

జాన్

(ఆ కంఠంలో మార్పు గుర్తించాడు. అగాడు. ఏదో అధికార స్వరంలా ఆ పిలుపు అతన్ని ఆపింది.)

బేబీ

(దాపిగా అతనిదగ్గరకు వెళ్తూ చేయిచాచి చాలా విదానంగా. ఆవేశరహితంగా. కేవలం వ్యాపార స్వరంతో) మనీ ప్లీజ్! మనీ!....

జాన్

(పిడుగుపాటుతిన్నాడు. ఒక్కనిమిషం తెల్లబోయాడు. ఏంచేయాలో తోచలేదు. అంతా ఒక్కసారిగా క్రోధంగా మారింది. తటాలున బేబీని లాగి లెంపకాయ కొట్టాడు) మనీప్లీజ్! మనీ!....

బేబీ

(తిరిగి లెంపకాయ యిచ్చింది.)

జాన్

(స్తంభించిపోయాడు.)

బేబీ

(తాపీగానే) జాగ్రత్త. నన్ను కొట్టేఅధికారం నీకులేదు.

జాన్

ఆఁ!

బేబీ

అవును!

జాన్

లేదూ! నా కధికారంలేదూ? నేన్నిన్ను ప్రాణానికి ప్రాణంగా ప్రేమించానే! నీవే నా సర్వస్వం అనుకున్నానే! నీ కోసమే బతికున్నానే!

బేబీ

నేనూ నీ కోసమే బతికున్నాను.

జాన్

యిలా కలుగురికీ శరీరాన్నమ్ముకుంటూనా ?

బేబీ

నువ్వు! డబ్బిచ్చి కలుగురినికొని అనుభవిస్తూనా!

జాన్

నేను మగవాణ్ణి

బేబీ

నేనాడదాన్ని.

జాన్

(బాగా దెబ్బతిన్నాడు. బేబీని గొంతుపిసికి పారేద్దామన్నంతకోపం వచ్చింది. కాని ధైర్యంలేదు. వేరే దారిలేని ఆ వెర్రికోపం ఒక్కసారిగా వేరే రూపంలో విరుచుకు పడింది) గెటౌట్! యు నాస్టీక్రిచర్! యు బిచ్ — యు రెచ్ — గెటౌట్— ఔట్ — గెటౌట్ (అరుస్తూ తానే వెళుతున్నాడు.)

బేబీ

(కోపంగా, గంభీరంగా, అధికారస్వరంతో) జాన్! ఆగు!

జాన్

(విజంగానే ఆగాడు)

బేబీ

(అతనివైపు నడుస్తూ) నేను బిచ్‌నే — బోగందాన్నే డబ్బుకు శరీరాన్నమ్ముకుంటున్నాను. నువ్వన్నదంతా నిజమే కానీ నేను చెప్పే నిజాన్నికూడా కాస్త వినిపో. నువు నన్ను కనికరించాలనికాదు. నామీదజాలిపడి నన్ను మన్నించాలనికాదు. నా తప్పేమీలేదని రుజువుచేయటానికీకాదు. నువ్వు నన్నింక ప్రేమించనక్కర్లేదు. నేనూ నిన్ను ప్రేమించలేను. ప్రేమ! మరచిపోయి చాలా రోజులైంది. అయినా నా కథ కాస్తవిను. ఇది నా కథమాత్రంకాదు. నువ్వెలా

ఎందరినో దబ్బిచ్చికొనివుంటావు. వాళ్లందరి కథ యిది. నాలా కొన్ని వేలమంది కడుపు కక్కుర్తికొద్దీ పడుపువృత్తిలో దిగున్నారు. వాళ్ళందరికథ యిది. నువ్వు చాలా దేశాలు తిరిగుంటావు. అన్నిదేశాల్లో జరిగింది. జరుగుతున్న, కథే యిది జాన్! నరిగ్గా జ్ఞాపకంలేదు! బీచ్ ఒడ్డులో ఏదో హోటల్లో — రాత్రి నను కుంటా, వెన్నెలరాత్రి, డాబామీదో ఎక్కడో కూడ్చున్నాం.... అవును మరునటి రోజే నువ్వు యుద్ధంలోచేరి వెళ్లావు. నేను వద్దన్నా నువ్వు వినలేదు.... వెళ్లావు.... తరువాత కొన్నిరోజులకు జర్మనీవాళ్ళో, జపానువాళ్ళో, ఎవరో మొత్తంమీద శత్రువులట వచ్చారు. ఈ యేడు బాగా పండించాలని నాన్న పొలంమీద రాత్రింబవళ్లు కష్టపడుతున్నాడు. తుపాకితో కాల్చేశారు. నాగలి చేతిలోనేవుంది. చచ్చిపోయాడు. పొలం పోయింది. వాళ్ళు వెళ్ళారు. ఇంకెవరో వచ్చారు. అందరూ శత్రువులే.... ఏడ్చాను.... రోజులు నెలలు ఏడ్చాను. ఎందుకోతెలుసా? ఏమిటీ శత్రువులగుంపు! అందరూ శత్రువులే.... వీళ్ళకంతా నేనేంచేశాను.... ప్రపంచంలో మనకు మిత్రులనేవాళ్ళు లేరా అని ఏడ్చాను ఏడుస్తూనేవున్నాను. అమ్మపోయింది.... ఏడవటం మానేశాను.... ఒక్కసారి కళ్ళుతెరచి చూచాను. దేశమంతటా కరువులు, ఆకలి.... అన్నయ్య అర్ధరాత్రిలో అంతర్ధానమయ్యాడు.... చెల్లీ తమ్ముళ్ళు నేనూ మిగిలాం. జాన్.... జాన్.... అబ్బ అందరూ పోయారు— నువ్వూ పోయావు. తమ్ముళ్ళు అయినా బతుకుతాడనుకున్నాపోయాడు. మంచినీళ్ళులేకపోయాడు ఈ వృత్తిలోకి దిగాను.... జాన్!.... ఏడుపు రావటంలేదు.... ప్రేమను మరచిన నాడే ఏడుపుమరిచాను.... నాన్నగారనేవారు "మనుషులు వట్టి పూర్ణ....భూదేవి తెలివైంది.. జర్మనీవాళ్ళొచ్చినా, జపానువాళ్ళొచ్చినా, ఎవరొచ్చినా ఒకతీరుగావుంటుంది. అందరినీ ఆదరిస్తుంది. ఈ యుద్ధాలతో భూదేవికి అనవసరం .... అలాగే నేనూ....పొలముంది నేనున్నా. పొలమున్నంతవరకూ నేనున్నా" అనేవారు అలాగే నేను! ఎవరొచ్చినా నా కొకటే.... అందరికీ నేనిప్పుడు ఆనందాన్నిస్తాను. కనీనం కష్టాల్ని మరిపిస్తాను.... జాన్! నిన్ను నేను కోరేదొక్కటే జాన్! ఒకప్పుడు నువ్వు నీ బేబీని మనసారా ప్రేమించివుంటే ఈ సహాయంచేయి. నీవు మనిషిగా పుట్టినందుకు కనీనం ఈ సహాయంచేయి. జాన్! నాలా ఇంకెందరో ఆడవాళ్ళిలా కాకుండావుండేందుకు యీ పనిచేయి జాన్! వెళ్ళు.... మీ కమాండర్లందరితో చెప్పు — యుద్ధంవద్దని చెప్పు. మేమందరం — మనుషులందరూ యుద్ధం వద్దంటున్నారని చెప్పు- జాన్! ప్రపంచానికి నువ్వు చేయగలిగించేదయినావుంటే ఇదే.... ఆపేజాన్! యుద్ధాన్ని ఆపేయ్ జాన్!.... చచ్చిపోయిన నీ బేబీకోసం ఆపేజాన్ (పక్క మీదవడి ఏడుస్తూంది)

జాన్

(ఇక అక్కడ నిలవలేక వెళ్ళాడు)

బేబీ

జాన్— జాన్— (తలెత్తి చూచింది. అతనులేడు) జాన్!

(మళ్ళీపక్కమీద పడింది)

అమరయ్య

ఆ నాటితో మనిషి పూర్తి గా మారిపోయాడు. మనసు విరిగిపోయింది. కేవలం పిచ్చాడులా తయారయాడు. తనెందుకు బ్రతికున్నాడో, ఏం చేస్తున్నాడో ఆతనికే తెలియదు మిలిటరీ భాషతప్ప వేరే యింకేమి జ్ఞాపకంలేదతనికి బ్రతి కుండటం చావటం ఈ రెండింటిలో తేడాలేమీ కనిపించటంలేదు. ఆలా....

(అంతా చీకటిగా వుంది. ఒక ఏర్ రైడ్. షెల్టర్ గోడకు అమర్చబడిన ఒక శవం శల్యావశిష్టంగా వుంది. అతడొచ్చాడు. మనిషి చాలా నీరసంగా, కాళ్ళీడ్చు కుంటూ నడుస్తున్నాడు. యుద్ధం ఆతని మూపుమీద మోపిన బరువును మోయలే నట్లు నడుస్తున్నాడు. గడ్డం ఎదిగుంది. లోపలికొచ్చి వీపుమీద వున్న బరువునంతా కింద పడవేస్తాడు. పంచిలోంచి ఎండిపోయిన రొట్టెముక్కను తీసి పీక్కుతింటూ ఇటూ అటూ పచారుచేస్తున్నాడు. దారిలో ఉన్న తుపాకి కాలికి తగిలింది. ఒక్క క్షణం దానివంక చూచి బలంగా తన్నాడు. మళ్ళీ ఇటు అటు తిరుగాడు తున్నాడు. ఎదురుగావున్న శవం కనుపించింది. తటాలున ఆగాడు)

జాన్

ఎవరు?

శవం

(వికటాట్టహాసం చేసింది)

జాన్

(కోపంగా) ఏయ్! ఎవరునువ్వు? నవ్వుతావేం?

శవం

(పెద్దగా నవ్వింది.)

జాన్

(కంగారు పడ్డాడు) ఎవరు నువ్వు? చెప్తావా లేదా? (కంగారుగా తుపాకి కోసం చూచాడు.)

శవం

తమ్ముడూ!

జాన్

(నిర్ఘాంతపోయి) ఆగి శవంవంక చూచాడు.

శవం

ఏమిటి తమ్ముడూ నువ్వడిగింది? నే నెవర్ననా? నేను ఒకప్పుడు సిపాయినే— ఇప్పుడు శవాన్ని.

జాన్

శవం? శవం అయితే అలా నవ్వుతావేం? మాట్లాడుతావేం?

శవం

ఎవరు తమ్ముడూ మాట్లాడుతున్నది? నవ్వుతున్నది; నేనా?

జాన్

ఇంకెవరు?

శవం

నీలో నీవె మాట్లాడుకుంటున్నావు! నిన్ను చూచి నువ్వే నవ్వుకుంటున్నావు.

జాన్

నాన్నెస్స! నవ్వుచెప్పేదంతా అబద్ధం! నన్ను మోసంచేదామని చూస్తున్నావు. ఎనిమీ! ఎనిమీ! (అని అరచాడు. పర్సులోని తుపాకీతీసి ఎక్కుపెట్టాడు)

హాండ్సప్!

శవం

(మళ్ళీ పెద్దగానవ్వింది) ఎంత పిచ్చివాడివోయ్! శవాన్ని చంపుతావా? మనుషుల్నిచంపి శవాల్ని చేశావు, ఇప్పుడు శవాల్ని చంపి ఏంచేయాలని?

జాన్

నువ్వు వట్టి శవంకావు. యిదంతా దగా — గారడీ. నువ్వు శతృవువి — శవం రూపంలో వచ్చి దగా చేస్తున్న శతృవువి.

శవం

ఆవును. ఒకప్పుడు నీ శతృవునే. మీ దేశంలో నాలాంటి మనుషుల్ని చాలామందిని చంపాను, వాళ్ళందరు నాకు నా దేశానికి శతృవులని చెప్పారు-కాని ఇప్పుడాలోచించుకుంటే ఎవరు ఎవరికి శతృవులయ్యారో ఏమీతెలీదు. ఆసలు మనుషులు మనుషులు కెందుకు శతృవులు కావాలో, అవుతున్నారో విచిత్రంగా ఉంది— కానీ అప్పట్లో ఎంతో ఆవేశంతో, నగర్వంగా యుద్ధంలో చేరాను. ఎందర్ని చంపగల్గితే అంత గర్వించాను. యుద్ధంలో చస్తే వీరస్వర్గం వస్తుందనుకున్నాను. ఒకనాడున్నట్లుండి తుపాకిగుండు దూసుకుపోయింది. చచ్చిపోయాను నేను చచ్చిపోయానని ఎవ్వరికీ చాలాకాలం వరకు తెలీదు. చాలా కాలం వరకు నేను కనపడక పోయేటప్పటికి, మా వాళ్ళందరూ నేను చచ్చిపోయాననుకున్నారు. ఆంతే. వీరమూలేదు— స్వర్గమూలేదు. ఇక్కడే పడిఉన్నాను. ఇప్పుడు నాకెవ్వరూ శతృవులు లేరు. చచ్చిన తరువాత శతృవులెంటి నాయనా ?

జాన్

ఆవు నీ ఉపన్యాసం! నువ్వు చచ్చినా నేను బతికున్నాను. నువ్వునాకు శతృవువి — హాండ్సప్.

శవం

(నవ్వి) తమ్ముడూ! సిగరెట్టుంటే ఇవ్వు.

జాన్

ఇవ్వను.

శవం

పోనీ నేనిస్తా కాల్చు తమ్ముడూ.

శవం

అక్కర్లేదు. ఇదేదో కుట్ర. నన్ను సిగరెట్టిచ్చి చంపాలనుకున్నావు. శతృవులు అటంబాంబుల్లాగే సిగరెట్టు బాంబులేవో కనిపెట్టుంటారు.

శవం

(నవ్వి) అబ్బ! ఎంత అపనమ్మకమోయ్ మనిషిమీద మనిషికి — సోని నేను కాల్చుకుంటా—

(సిగరెట్‌లోని అగ్గిపుల్ల వెలిగించ బోతూంది)

జాన్

షటప్! వీల్లేదు — నువ్ సిగరెట్ కాల్చటానికి వీల్లేదు. హాంట్స్‌కె. కది లావా తల చేలుతుంది.

శవం

పోనీ కాల్చనులే! — తమ్ముడూ యుద్ధం నిన్నెలా చేసిందో చూడగలుగు తున్నావు. తమ్ముడూ.... నేను తొందరగా వెళ్ళాలి. ఇక్కడుంటానికి వీల్లేదు. వెళ్ళేముందు నిన్నొక్కటే సహాయం కోరతా. నీకు నచ్చితేనే చేయి. చూడు తమ్ముడూ! యుద్ధాలను ఆపేయ్. వీలయినంత త్వరగా ఆపేయటానికి ప్రయత్నించి ప్రపంచంలో యుద్ధాలే లేకుండా చేసేయ్. యిక యుద్ధాలనవసరం తమ్ముడూ! తర తరాలుగా యుద్ధాలు చేశాం. కానీ ఏమీ లాభంలేదు. యుద్ధాల వల్ల ఎప్పుడూ ఏమీ జరగదు. సత్యశవం చెప్పించని చులకన చేయకు మనిషిగా నువ్వు నేయగలిగిన మంచికార్యం అదొక్కటే. వస్తా తమ్ముడూ, గుడ్ నైట్.

జాన్

ఆగు — ఎక్కడికి పోతావ్. ఆగు .... (అంటూ ఆవేశంతో బాయొనెట్‌తో శవాన్ని పొడిచాడు. వెర్రిగా పొడిచాడు శవం కింద పడింది. ఇంకా పొడుస్తూనే ఉన్నాడు. కాస్సేపటికి ఆగి చూచాడు, తాను చేసినపని గుర్తించాడు నవ్వుకున్నాడు నేనేం చేశాను. నేను చేసిన పనేంటి? ఎంతవెర్రివాణ్ణయిపోయాను.... ఓ యుద్ధం, యుద్ధం!.... (అంటూ బయటకు పరుగెత్తాడు. చీకటి పడింది.)

అమరయ్య

అదంతా నిజంకాదు. మతిభ్రమ. అంతే ఆతనలా పూర్తిగా పిచ్చివాడయ్యాడు. పిచ్చిగా పలవరిస్తున్నాడు.

యుద్ధం ఆగిపోయింది. కాని మనం కోరిన విధంగా ఆగలేదు. భయంకరంగా ఆగింది. మరో యుద్ధానికి బీజంవేసే ఆగింది. హిరోషిమాలో ఆటం బాంబు పడింది. మానవుడు కనిపెట్టిన మారణాయుధాల్లోకి ఆటంబాంబును మించింది లేదు. ఆది ఘోరం! భయంకరం అమానుషం!

యుద్ధం ఆగిపోయింది. అతన్నింటికి పంపేశారు. ఇక్కడ నిరుద్యోగం జీవిత సమస్య. ఏం చేయాలో తోచకుండా వీధుల్లో తిరుగుతున్నాడు. నీటినుంచి బైటపడ్డ చేపలా అల్లాడుతున్నాడు ఒక నాడు —

(తెర విడిపోయింది. అదొక టీ షాపు. షాపు ముందు ఆమె టేబిల్ దగ్గర కూచుంది. కొందరు టీ తాగుతున్నారు. కొందరు తాగి దబ్బిచ్చిపోతున్నారు. ఒక గ్రామఫోను ఇంగ్లీషు రికార్డులు— అతడు వచ్చాడు. తాగినవాడి హుషారుందతవిలో. మనిషి ముఖం చాలా మారిపోయి వుంది. బాగా దగ్గర కెళ్ళితేగాని గుర్తుపట్టలేం.

జాన్

(‘జాక్ అండ్ జిల్ వెంటప్ ది హిల్’ అని పాడుకుంటూ షాపులోకి తిన్నగావెళ్ళి కూర్చున్నాడు.— కాస్సేపటికల్లా షాపులో కుర్రాడు అతని దగ్గరకు వచ్చి.)

కుర్రవాడు

ఏమి కావాలి సార్?

జాన్

వుద్యోగం.

కుర్రవాడు

ఇక్కడది లేదు సార్;

జాన్

ఏమన్నావ్! నాకుద్యోగం లేదంటావూ. నే నెవరో తెలుసా? మిలిటరీ ఆఫీసర్ని. నాకు మీరు చచ్చినట్లు వుద్యోగం ఇవ్వాలి. నేను విమానాల్ని నడిపాను. 90 మైళ్ల స్పీడులో కారు నడిపాను. ఎన్నోరోజులు తిండిలేక బతికాను. నాకు మీరుద్యోగం ఇవ్వాలి. ఇస్తారాలేదా?

కుర్రవాడు

ఇది టీ షాపు సార్— టీ షాప్.

జాస్

టీ షావ్—! టీ షావ్—! ఆల్ రైట్!— ఒక టీ తీసుకురా — స్ట్రాంగ్ — ఎక్స్‌ట్రా స్ట్రాంగ్.

కుర్రివాడు

రైటో రైట్ (వెళ్ళాడు)

జాన్

టీ షావ్ ? ఏం టీ షాపిది; పూర్వం బీచ్ వొడ్డునే ఓ హోటలుండేది. ఇప్పి డెల్లిచూస్తే లేదు. ఎంత అందంగా ఉండేది. ఆ హోటలు ఇదే వీధి ఏదో వీధి— పేరుతో ఏంపని — ఇక్కడ ఓ పార్కు — దేశంలోకల్లా అందమైనపార్కు ఉండేది.... ఏదీ ఇప్పుడు.... ఏమైపోయింది జాక్ అండ్ జిల్ వెంటప్ ది హిల్—

కుర్రివాడు

(టీ తెచ్చిపెట్టాడు.)

జాన్

పాడుతూ యీలవేస్తూ టీ తాగేశాడు : లేచాడు. (ఇటు దేనికోసమో వెతుకు తున్నాడు) నా తుపాకి — తుపాకి. ఓ నేను ఎక్స్‌మిలిటరీ వాణ్ణిగా.... యస్.... (జాక్ అండ్ జిల్ పాడుతూ వెళుతున్నాడు.)

ఆమె

ఏయ్ ! మిస్టర్ (బల్లమీద పెన్సిలుతో కొడుతూ పిలిచింది).

జాన్

ఏం ? ఏం మిస్టర్ ?

ఆమె

డబ్బు.

జాన్

దేనికి ?

ఆమె

దేనికి ? తాగిన టీకి.

జాన్

టీ తాగితే డబ్బివ్వాలా.

ఆమె

ఆవును.

జాన్

ఎందుకివ్వాలి.

ఆమె

ఎందుకంటే — ఇది టీ షాప్ — ఇక్కడ టీ అమ్ముతాం— మీరు డబ్బు లివ్వాలి....

జాన్

ఇవ్వకుంటే ఏం? ఏమవుతుంది.... ఇంకో యుద్ధం వస్తుందా?

ఆమె

ఇవ్వకుంటే సువ్వికక్కడనుంచి కదలటానికి వీల్లేదు.

జాన్

ఓయస్! దానికేం ఇక్కడే కూకుంటా!.... అరగంటకొకసారి అయ్యగారి కరగాలన్ టీ ఇస్తూంటు చాలు.

ఆమె

డబ్బులిస్తావా? ఇవ్వవా?....

జాన్

వుంటే ఇచ్చేవాన్నే.... వున్నరోజుల్లో చాలా మందికిచ్చాను వెధవ డబ్బులు

ఆమె

అరే ఆ కోటుతీసి వుంచరా.

జాన్

ఆఁ— ఏమన్నావ్ నాకోటు తీసివుంచుతావా?.... నాకోటు నేనెవరో తెలుసా? మిలిటరీ ఆఫీసర్ని.... ఓ పెద్ద బెటాలియన్ నడిపాను.... కొన్ని వేలమంది శత్రువుల్ని చంపాను మిమ్మల్ని మీ పిల్లల్ని కాపాడాను నా కోటు తీసివుంచుతారా చివ

రకి నాకొక్క టీ యివ్వానంటారా? మీరంతా యిక్కడ హాయిగా యిళ్ళల్లో భోంచేసి కూచుంటే— నే నక్కడ ఎండలో — వానలో చీకటిలో — రాళ్ళల్లో గుళ్ళల్లో — తిండిలేక, నీళ్ళులేక, నిప్పులేక తిరిగాను. మీరిక్కడ హాయ్గా ప్రాసే చెసుకుని అలు మగలు టింగురంగా అని డాన్సులకూ టీపార్టీలకూ పో తే, నే నక్కడ చెమటకంపు కొట్టుకుంటూ, వెధవ ముతక కాఫిగుడ్డలు వేసుకుని గాడిదబట్టువును మోస్తూ. ఒంటరిగా అర్ధ రాత్రిలో దెయ్యాంలా బ్రతికాను. తెగి పోయిన జేతులు, కాళ్ళు, తలలు, మొండాలు— శవాలు, చిటిమధ్య శ్మశానంలో నక్కలా తిండికోసం దేవులాడె గద్దలా తిరిగాను. మీరిక్కడ సినిమాలు డ్రామాలు, సంగీతాలు, రేడియోలు చూస్తూ ఏంటాంటే నే నక్కడ అనుక్షణం చావునోట్లో పడుతున్నవాళ్ళ మూల్గులు, కేకలు, ఏడుపులు ఒకవైపు. ఇంకొకవైపు డాం డాం డాం — హూహూ హూ (పెర్రికేక వేళాడు) యీ లాంటివి వింటున్నాను. నేను మిమ్మల్ని మి పిల్లల్ని, మొగుళ్ళని, భార్యల్ని కాపాట్టానికి యుద్ధానికి వెళ్ళాను. నా యిల్లూ వాకిలీ అన్నీ వదులుకున్నాను. నా ప్రేమను బలియిచ్చాను చివరికి నాకొక్క కప్పుటీ ఇవ్వనంటారా! ఛీ కృతఘ్నులూ! నేను మీ కోసం చేసిన త్యాగమంతా వేష్టు వేష్టు....

లామె

ఆగు. మీమిటి నువ్వు చేసినత్యాగం? ఎవరు చేయమన్నారు? ఎందుకి త్యాగం మేమీ యుద్ధం కావాలన్నామా ఎందుకీయుద్ధం ఎవరి కోసం యీ యుద్ధం. నువ్వు మమ్మల్ని మాపిల్లల్ని కాపాడావా మమ్మల్ని రక్షించటంకోసం యుద్ధంచేశావా అంతా ఆబద్ధం. మేం యుద్ధం కావాలనలేదు. మాకుశతృవులులేరు. యుద్ధంవల్ల లాభపడ్డ వాళ్లనడుగు. మేమే మీకోసం చాలా త్యాగాలు చేశాం. పండింది పండినట్టు పంపించాం. కరువు, కాటకాలు, తెచ్చుకున్నాం. పిల్లల్ని, తల్లుల్ని, భర్తల్ని పోగొట్టుకున్నాం కావురాలు నాశనం చేసుకున్నాం. మేం సివిలియన్సు కాని మా నరకం మీకెం తెలుసు. అనవసరంగా అర్ధరహితంగా పడ్డాం బాధలు. నేను నా ప్రేమను పోగొట్టుకున్నా, నా శీలాన్ని అమ్ముకున్నా. నా ఆనందం, అందం, అంతా నాశనం చేసుకున్నాను. నే నిప్పుడు జీవచ్ఛవాన్ని. ఇదంతా దేనివల్లో తెలుసా? మీ యుద్ధంవల్ల మా జీవితాన్నంతా నాశనం జేసిన మీకు ఇంకా టీ యివ్వాలా. కృతజ్ఞత కూడానా? వెళ్ళండి! రాక్షసులు— వెళ్ళు! .... వెళ్ళు....

జాన్

ఏయ్! ఏం కూశావ్. నే నెవరోతెలుసా మిలటరీవాణ్ణి — నాకు చంపటమంటే చాలా తేలిక. ప్రాణాలంటే ఎక్కడన్నా విలువుందేమోగాని ఇక్కడ లేదు. నిన్నిక్కడే — ఇప్పుడె గొంతు పిసికి పారేయగలను.... జాగ్రత్త!

ఆమె

పిసికి పారేయ్ చూద్దాం! చావడమంటే ఎక్కడన్నా భయముందేమోగాని ఇక్కడకాదు. బ్రతికుంటానికి విలువే లేనప్పుడు చావటానికి అర్థమేముంది. చంపే....

జాన్

(ఆవేశంకొద్దీ ఒక్కసారి ఆమె మీదకురికి గొంతు నులుముతూ) ఏయ్! చావు!— చావు....

ఆమె

(అతన్ని నిదానించిచూచి) జాన్.... జాన్....

జాన్

(బాగా గొంతు నులిమేశాడు. మించిపోయింది. తన బేబీ అనిగుర్తించాడు.) బే....బీ....

చేయిపట్టు తప్పింది. ఆమె కిందపడిపోయింది అతడూ ఆ పక్కనే కూలాడు బేబీ....బుబీ....)

బేబీ

చంపేజాన్..... బాగా నులిమే గొంతు.... కనినం నిచేతిలో చచ్చానన్న సంతోషం మిగలనీ జాన్.... హాయిగా చచ్చిపోతా.... చంపేజాన్....

జాన్

బేబీ.... బేబీ....

బేబీ

జాన్.....

జాన్

బేబీ బేబీ (అమె మీదపడి ఏడుస్తూన్నాడు.)

(చీకటి పడింది.)

సమత

(తాతా వెర్రికేక వేసింది.)

అమరయ్య

ఊర్కో తల్లీ.... ఊర్కో.

సమత

తాతా (వెక్కి వెక్కి ఏడుస్తూంది.)

అమరయ్య

ఏడవకమ్మా.... ఏడవకు.

సమత

బేబీ, బేబీ ఏమయింది తాతా?

అమరయ్య

చచ్చిపోయిందమ్మా.

సమత

(ఇంకా వెక్కి వెక్కి ఏడుస్తూనే వుంది.) జాన్ ఎమయ్యాడు తాతా?

అమరయ్య

ఏడవకమ్మా, ఏడ్చి ఏం లాభం.... జాన్ కూడా ఇక బతకలేక ఆత్మ హత్య చేసుకున్నాడు- ఈలా ఎందరో పోయారు.... ఎందరి గుండెలో బ్ర ద్ద ల యినయి..., ఎందరి కన్నీరో పారింది.... కాని ప్రపంచం ఏమీ మారలేదు. ప్రపంచం అలాగే వుంది.

సమత

యుద్ధం అంటే ఇదా తాతా?

అమరయ్య

ఇదేనమ్మా ! ఇది యుద్ధంలో వెయ్యోవంతులేదు. ఈలా ఎన్నోకథలున్నాయి

నమత

తాతా....అయితే పెద్దన్నయ్య ఇంకా యుద్ధం కావాలంటున్నాడేం తాతా.

(ఉన్నట్లుండి ప్రేక్షకులలో పెద్ద గల్లంతు అందరూ లేచాడు. ఒక ఆతను పెద్దగా అరుస్తున్నాడు.)

ఒక ప్రేక్షకుడు

అవును పెదబాబు యుద్ధమే కావాలంటాడు పదండి అందరూ పదండి— ఆది పింగాణి ఫ్యాక్టరికాదు.... మందు గుండ్లు తయారుచేసేది.... పదండి ఫ్యాక్టరీ పడగొట్టండి.

(ఇంతలో సుబ్బయ్య స్టేజీమీదికి పరుగెత్తుకొచ్చి ప్రేక్షకులనుద్దేశించి) అవును నేనిప్పుడే వస్తుండా ఫాక్టరినుంచి. పెద్దయ్యగారు శాస్త్రిగారు కలిసి పెద్ద మందు గుండు తయారు చేసినారంట పెచీలు పడుతుండారు లాభాలకాడ... నేనంతా సాటునుంచి ఇన్నాను....

(భూదేవి చివాలునలేచి స్టేజిమీదికొచ్చింది.)

భూదేవి

సుబ్బయ్యా ఏమిటా?— నువ్వు ఆంటున్నది నిజమేనా ?

సుబ్బయ్య

సత్తె పెమానకరంగానమ్మా....

భూదేవి

ఆఁ....

(ఇంతలో శాంతి, విశ్వం వచ్చి నిలబడ్డారు.)

భూదేవి

(మొఖం ఎర్రబారింది.) పదండి — యుద్ధం ఎక్కడికొచ్చినా, ఏ దేశంమనుషులు చచ్చినా — మనం పూర్కాలేం పడంది.

సమత

శాంతి కావాలని ఆరవండి....

అందరూ

ఫ్యాక్టరీ పతగొట్టండి (అందరూ గట్టిగా చెప్పారు.)

అమరయ్య

పదమ్మా.... పద

సమత

(లేచి వెళ్ళింది.)

అమరయ్య

(ఇంకోవైపు వెళ్ళాడు.)

(చీకటి పడింది.)

సలహా

*

మామూలు పక్కకు వెళ్లేతెరనే ఒకవైపు మూత బిడితే, ఇంకోవైపు తెరచుకొనే విధంగా ఏర్పాటు చేయండి. ఒక భాగం అమరయ్యది. మరొకటి బేబీ జాన్‌ది నాటకం జరుగు తూండగా అమరయ్య సమూ కనిపించరు.

[ఫ్యాక్టరీలో ఒకభాగం. ఒకపెద్దగది. ప్రదర్శకుల అనుకూలాన్నిబట్టి గది లోని సామగ్రి అమర్చుకోవచ్చు. వీలైతే పెద్ద పరిశోధనల కుపకరించే సాధన సామగ్రి, గొప్ప సైంటిస్టుల చిత్రాలు. ఆటంబాంబుకు సంబంధించిన చిత్రాలు ఈలాంటి వింకెన్నైనా. లేదా, కొన్ని కుర్చీలు, ఒక గుండ్రనిబల్ల చాలు. ముఖ్యంగా వుండవలసినవి - ఆది ఒక పాతాళగృహం. ఆ వాతావరణం కనుపించాలి. ఒక వైపునుంచి మెట్లు దిగుతుంటాయి. గదిలో ఒక ప్రక్కగా టెలిఫోనుంది. ఒకబల్ల మీద చిన్నబాంబులాంటిదివుంది కుడిచేతివైపు మాత్రం ఒక ద్వారంవుంది. ఆది గోడలో ఇమిడిపోయి సామాన్యంగా కనుపించదు. ఇంకొక బల్లమీద ఏవేవో పుస్తకాలు, కాగితాలు. గమనింపు: ఈ సీనులో వెనుకవైపువాడే తెర ముందే తీసివేయటానికి వీలుగా వుండాలి. దాని వెనకాలె ఒక తెల్లటి తెరవుండాలి. దాని తరువాత స్టేజి చివర (లోవైపు) ఒక నల్లటి తెరవుంచండి. సీను చివరికి స్టేజి లోపలికి ఎంత స్థలం వుంటే అంతా వాడటం మంచిది. ఈ సీనులో లైట్లు కాస్త జాగ్రత్తగా వాడు. కుంటే బాగుంటుంది. స్టేజంతా వెలుతురు ప్రసారించకుండా, వ్యక్తుల మీద మాత్రం వాడటం కొంత మెరుగు. వీలుకాని పక్షంలో స్టేజిలో దీపాలన్నీ ఆర్పేసి సైడువింగ్స్‌లో కొద్ది దూరంలో దీపాలుంచి వాటివెలుగు రంగస్థలం మీదికి కొద్దిగా ప్రసరించేటట్లు చేయండి సరిపోతుందేమో! మొత్తంమీద కొంచెం భయానకంగా తయారు కావాలి రంగస్థలం. ప్రదర్శకుల వీలు, మూహలకు వదిలేస్తానింక.]

(తెర ఎత్తేటప్పటికి శాస్త్రి, పెద్దవాడు వున్నాడు. ఇద్దరూ కొంచం బిగువుగా. అప్పుడే దెబ్బలాడిన వాళ్లలా వున్నారు. శాస్త్రి బాంబువైపు వున్నాడు. పెద్దవాడు ఫోనువైపు వున్నాడు. పెద్దవాడివైపే మెట్లుకూడా వున్నాయి.

తెర ఎత్తిన ఒక్కక్షణం నిశ్శబ్దం శాస్త్రి, పెద్దాడు ఎవరి లోకంలో వాళ్లు న్నారు. కాని కళ్లలో క్రోధం: కారంగా కనిపిస్తూంది.

పెద్దవాడు అలాగే ఒక్కక్షణం చ్రేషకులవైపు రెప్పవాల్చకుండా చూస్తూ న్నాడు. అంతా నిశ్శబ్దంగా వుండటంవల్ల ఆ చూపు మరీ భయంకరంగావుంది.

శాస్త్రి ఒకసారి పెద్దాడివైపు, బల్లమీదవున్న బాంబువైపు చూచాడు. మళ్లా పెద్దాడివైపు తిరిగాడు: ఇంతలో పెద్దవాడు శాస్త్రివైపు తిరిగాడు.)

పెద్దాడు

ఊఁ– (రిస్టువాచి చూచి) శాస్త్రిగారూ! నాటకం ముగిసే సైమయింది! కానీండి. నిర్ణయించండి...

శాస్త్రి

నేనిర్ణయించే దేముంది? ఏమీలేదు.

పెద్దాడు

అయితే హక్కులన్నీ మీకే వుండాలంటారు.

శాస్త్రి

అవును.

పెద్దాడు

తెలియకడుగుతా– ఏంచేస్తారండీ హక్కులుంచుకొని...

శాస్త్రి

హక్కులుంచుకొని మీరేంచేస్తారు?

పెద్దాయన

(నవ్వి) మేం చేయగలిగినదంతా మీరుచేస్తే ఇంక బాధే ముంది. అసలు ఒక్కవిషయం మరిచిపోయారు. శాస్త్రిగారూ! మన దేశం తటస్థదేశం. జ్ఞాపకముంచుకోండి...

శాస్త్రి

నా కొక్కడికే కాదుగా!

పెద్దాయన

కానీ మీకూ నాకూ కొన్ని తేడాలున్నాయి. అవి మీరు గుర్తించాలి. మీరు మెదడుతోగానీ శరీరంతోగానీ చాకిరీచేయగలరంతే. మీ చాకిరీకి విలువ గట్టి, కొని, అమ్మి, దాన్ని డబ్బు గా మార్చేశక్తి మా దగ్గరుంది.

శాస్త్రి

అలాగనే మన్మల్ని దోపిడి చేస్తున్నారు.

పెద్దాయన

(నవ్వి) పెద్దమాట వాడుతున్నారే శాస్త్రిగారూ! ఏమండీ మూడు సంవత్సరాల పూర్వం పెళ్లాం బిడ్డలతో అల్లోరామచంద్రి అని పిడికెడు కూటికోసం టికెట్టు లేకుండా రైలెక్కివస్తూన్న ప్పుడు తెలుసా మీకీ దోపిడిమాట?

శాస్త్రి

ఆపండి! పిడికెడు కూటికోసం మేమెప్పుడూ బయల్దేర లేదు. తెలివితేటలుండటంవల్ల, ఎక్కడా బానిస చాకిరీ చేయలేక ఏదో

గొప్ప పరిశోధనలు చేయాలని, ఏదో సాధించాలని, లోపలున్న ఆవేశంతోద్దీ...

పెద్దాయన

అప్పట్లో నేను మీకు తటస్థపడకుంటే ఏమయ్యేవారు...

శాస్త్రి

దేశంలో మీలాంటివారు మీరొక్కరే లేరు.

పెద్దాయన

ఊఁ— శాస్త్రిగారూ! మళ్ళీ ఇంకొకసారి చెప్తున్నాను. మనది తటస్థ దేశం.

శాస్త్రి

నాకూ తెలుసు ఆ తాటస్థ్యం ఏమిటో! అమెరికాతో చేతులు కలిపి వ్యాపారం చేయటానికి మనవాళ్ళకేమీ అభ్యంతరం లేదు.

పెద్దాయన

ఓ... హక్కులన్నీ మీరుంచుకొని అమెరికాతో బేరాలు పెట్టవచ్చని కలలు కంటున్నారా పాపం!

శాస్త్రి

ఏం! ఆ మాత్రం కలలైనా కనడానికి నోచుకోలేదా మేము! నోచుకోకేం! చివరికి సద్దికూటి కమ్ముకుంటారు. కృతఘ్నులు! పస్తులుపడి చస్తూన్నవాళ్ళను మూడు సంవత్సరాలు మేపాను... అన్ని సౌకర్యాలు కలిగించాను ..

శాస్త్రి

దానికి పరిహారం మా ప్రాణాలతోపాటు వూడ్చుకపోవాలంటారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి, యీ పరిశోధనకు మీ రెంత బాధ్యులో నేనూ అంతే బాధ్యుణ్ణి.

పెద్దాడు

శాస్త్రీ! నా ఫ్యాక్టరీ అంతా నాశనమైనాసరే మీరు చేసిన యీ దొంగచాటు వ్యాపారం గవర్నమెంటుకు తెలియజేస్తే మీ గతి ఏమవుతుందో తెలుసా?

శాస్త్రి

ఈ బెదరింపులేమీ అక్కర్లేదు! మీ గతి తేలిన తర్వాతే నాది. మర్యాదగా అన్నమాట నిలబెట్టుకోండి.

పెద్దాడు

ఏమన్నాం,

శాస్త్రి

లాభాలలో సగం భాగం ఇస్తామన్నారు.

పెద్దాడు

వచ్చిన తర్వాతనా రాకముందా?

శాస్త్రి

తర్వాతేగానీ, ముందు రాతలో తేల్చండి!

పెద్దాడు

మామీద అంత నమ్మకం లేదన్నమాట.

శాస్త్రి

గొర్రె కసాయివాణ్ణి నమ్మినట్టే.

పెద్దాపు

శాస్త్రి : (పిస్టల్ తాగి గురిపెట్టాడు.)

కాపు

(బెదరలేదు) పిస్టల్ పేల్చావా నీ ఫ్యాక్టరీ మొత్తం పేలిపోతుంది. ఇది చాలా సున్నితమైన బాంబు!

(వున్నట్టుండి ఒక మూలవున్న రేడియోలాంటి పరికరంలో జనం గుంపులు గుంపులుగా కేకలుపెడుతూ పరుగెత్తుతూన్న శబ్దం ఒక్కసారిగా ఇద్దరూ మెట్లవైపు చూచారు. ఇంతలో రేడియోలో కేకలు — " యుద్ధఫ్యాక్టరీ పడగొట్టండి! శాంతిని స్థాపించండి " అని. పెద్దాపు గబ గబ మెట్లెక్కిపోతున్నాడు. ఎదురుగా కాపలావాడు దిగి వచ్చాడు.)

కాపలావాడు

ఊళ్ళోజనం అంతా విరుచుకుపడి వస్తున్నారు బాబూ!

పెద్దాపు

ఆఁ... సుబ్బయ్య వున్నాడా వాళ్ళల్లో?

కాపలావాడు

అగుపించ లేదండి?

పెద్దాపు

ఊఁ— (ఇటుచూచాడు) పై తలుపు బంద్ చెయ్యి. నువ్వు గేట్ దగ్గరే నిలబడు... ఇదిగో— (దాపున్నే వున్న తుపాకి అందించాడు) అవసరమైతే పేల్చు— ఏం ఫర్వాలేదు...పో...

కాపలావాడు

(పరుగెత్తాడు)

(రేడియోలో శబ్దం ఇంకా దాపున కొస్తూన్నట్లు)

పెద్దాడు

(గబ గబ దిగి ఫోనుతీసి) హల్లో పోలీస్ సేషన్... ఆఁ... కూలీలందరూ ఫ్యాక్టరీముందర పడ్డారు... దొమ్మి... వెంటనే... అర్జంట్... థాంక్స్...

(ఇకమీదట పెద్దవాడి నడక, మాట అతి వేగంగాను, భయంకరంగాను వుంటుంది. అడివినుంచి అప్పుడే పట్టుకొచ్చి బోనులో పెట్టిన పులిలా)

పెద్దాడు

(శాస్త్రివైపు వెళ్తూ) చెప్పండి... మీకొంప నాకొంప అన్నీ ఒక్కసారిగా మునుగుతాయి. ఏమంటారు?

శాస్త్రి

నేను చెప్పాల్సిం దిదివరకే చెప్పాను. ఇప్పుడు నీకు తప్పించుకోటానికి మార్గంకూడాలేదు. నువ్వే చెప్పాలి... తప్పించుకునే దారి నా చేతుల్లో వుంది...

పెద్దాడు

ఆఁ... మనం తరువాత మాట్లాడుకుందాం... మన తగదాలతో తలలు వాళ్ళ చేతికిస్తామా? కానీండి... ఈ సరంజామా అంతా ఇక్కడినుంచి కదపండి...

శాస్త్రి

కదపటానికేం, క్షణంలో కదుపుతా. ఒక్కసారిగా యీ గదంతా మాయమైపోయి ఇక్కడ యథాప్రకారం భూమి వస్తుంది. మనజాడే కనపడదు. కానీ...

పెద్దాపు

ఓ... ఇప్పుడా కానీ గీనీ...

శాస్త్రి

(పెద్దగానవ్వి) మొదటుబలం ఇప్పటికైనా తెలిసిందా?

పెద్దాపు

(నిప్పులు కక్కుతున్నాడు అనహాయుక్వంలో)

(ఇంతలో రేడియో లో)

సుబ్బయ్య

ఇదేనమ్మా! ఇదే భూ గృహానికి దారి...

కాపలావాడు

ఆగండి... హాండ్సప్... అడుగు ముందుకుపడ్డదా తలలు పేల్తాయి.

భూదెవి

ఎవర్రా అది...

సుబ్బయ్య

మన కావలికోడు — గుండయ్యమ్మా!

భూదేవి

ఏంరాగుండయ్యా? నామీదే తుపాకి ఎత్తావట్రా! నేనెవరో నీకు జ్ఞాపక మందారా? ఈరోజు యీ కాకీ గుడ్డలు వేసుకొని బానిస బతుకులో నాలుగు రూకలు సంపాయించేటప్పటికి మరిచి పోయావారా చిన్నతనమంతా? నీ తల్లి తరువాత తల్లినిరా. పసి కందుగా నిన్ను ప్రపంచంలో పడేసిపోయింది నీ తల్లి. నిన్ను పాలు

పోసి పెంచానురా ! కళ్లల్లో పెట్టుకొని కాపాడానురా ! నేను భూదేవినిరా నాయనా ! చూడు బాగాచూడు. నామీదే తుపాకి పేలుస్తావా ? పేల్చరా ! పేల్చు !

గుంతయ్య

అమ్మా ! (వెర్రిగా ఏడుస్తున్నాడు) పెదయ్యగారి ప్రుప్పతిన్నాను. తయనాడ్డరు. ఎట్టామ్మా ! అమ్మా !

భూదేవి

పెదయ్యగారు — నువ్వూ— అందరూ నారక్తం పరిచుకోలేదారా ?

గుంతయ్య

మన్నించండమ్మా ! మీ పాదాలట్టుకుంటా. ముందు నన్ను మీ చేతులారా కాల్చేయండి. తరువాత మీ రేమన్నా చేయండి...

భూదేవి

నువ్వే నన్ను కాల్చేరా ఫర్వాలేదు. సుబ్బయ్యా...ఇదేనా దారి... తలుపిదేగా... గుండా... తలుపుతీస్తున్నాను .. కాల్చరా !

(తలుపు తెరచిన శబ్దంతోపాటు తుపాకి ఢాం అన్నది. ఒక్కక్షణంతర్వాత భూదేవి గబగబ మెట్లుదిగి వచ్చింది. ఆమె వెనకాలె " అమ్మా అమ్మా " అంటూ గుండయ్య తడబడుతూ ఒకటిరెండు మెట్లుదిగి ఇక నిలబడలేక పడిపోయాడు. మెట్లమీద నుంచి అతని శవం దొర్లివచ్చి భూదేవి పెద్దాడు మధ్యన నిలిచింది. పెద్దాడు భూదేవిని శవాన్ని చూచాడు. భూదేవి పెద్దాణి శాస్త్రిని చూచి)

భూదేవి

ఏంచేస్తున్నారిక్కడ !

పెద్దాడు

ఎవరీహత్య చేసింది ?

భూదేవి

నువ్వు! బానిసత్వపు మత్తుమందు బాగా తినిపించి, యజమాని వుప్పు తిన్నామనే భయంతో, అధర్మానికికూడా ఎదురు తిరగలేని పిరికిపందను చేశావు. లోపల అంతరాత్మ అరుస్తూంటే, బైట బానిసత్వం పీక నొక్కేస్తూంటే, రెంటిమధ్య నలగలేక తన్నుతానే చంపుకున్నాడు—విశ్వాసఘాతుకుడనే చెడ్డపేరు తప్పించుకోవాలని.

పెద్దాడు

ఊఁ—బాగానేవుంది వుపన్యాసం! ఇప్పుడు ఇక్కడి కెందుకొచ్చినట్టు... బైటవేమిటా అల్లరి! నువ్వేనా ఆ జనాన్నంతా తోలుకొచ్చింది? అమ్మా! అనవసరంగా నువ్వీవిషయాల్లో తల దూరుస్తున్నావు కన్నకొడుకును ఛీకొంటున్నావు. బాగా ఆలోచించుకో. అందాకావస్తే నాకు తల్లీ తండ్రీ అనే అభిమానం లవలేశంకూడా వుండదు.

భూదేవి

పెద్దాడా!

పెద్దాడు

అసలు నీకేం తెలుసు చెప్పు యీలాంటి విషయాలన్నీ? ఎవరో వుక్కిటిపురాణాలు. కాకమ్మకథలుచెప్పి రెచ్చగొడితే, ఏడిపిస్తే, నువ్వీలా వురకటమేనా! నెమ్మదిగావెళ్లు- ఆ మూకనంతా ఇళ్లకు పంపించు- లేదా...

భూదేవి

నన్నే బెదిరిస్తున్నావారా? నిన్ను నవమాసాలుమోసి నీకు జీవంపోసి, నీకీ రూపు ఇచ్చినదాన్నిరా? నన్నే బెదిరిస్తావు!

పెద్దాడు

మరి యీ మూకనంతా వెంటవేసుకొనివచ్చి నువ్వు నన్ను

బెదిరించాలనా ?

భూదేవి

(నవ్వి) పిచ్చివాడా ! కన్నబిడ్డలను బెదిరిస్తుందా తల్లి ? బెదిరించినా ప్రేమకొద్దీ, మంచికోరేగా ! పెద్దాడా ! నామాట వినరా ఈ ఫ్యాక్టరీని ఆ ఏట్లో విరగదోసేరా ! మనకెందుకురా ఈ రాక్షస వ్యాపారం ? మనుషులను చంపే మందుగుండ్లు తయారుచేసి మహా రాజనిపించుకోవలసిన కర్మ మొచ్చిందిరా మనకు ! మనం ఎన్నడూ చూడలేదా సిరిసంపదలు ? మన వంశానికి, మనుష్య జాతికే తలవంపులురా ! శాస్త్రిగారూ ! నమ్మి మిమ్మల్ని పంచన చేర్చినందుకు ఇదేనా మీరు చేసింది ? ఇదేనా మీ విజ్ఞానం ? ఇన్నాళ్లూ రాత్రింబగళ్ళు కష్టపడి మీ తెలివితేటలంతా వుపయోగించి మనుషులనెలా సులభంగా చంపటం అన్నదా మీరు కని పెట్టింది ? సిగ్గు పట్టంలేదూ మీరు ! మీ తల నెరసిన పెద్దరికం తగలేయనా ? ఇట్లా గడ్డితిని గడించకపోతే అడుక్కుతినరాదూ !

పెద్దాడు

అమ్మా ! (తపీమని చెంపకాయ యిచ్చాడు. తల్లి స్తంభించిపోయింది. ఇంతవరకు బైటకేకలు వినపడుతూనే వున్నాయి. ఫ్యాక్టరీలో అద్దాల కిటికీలు అవీ విరగగొడుతూన్న ధ్వనులు. మధ్య మధ్య శాంతి, చిన్నాడు, సమతల గొంతులు. రెచ్చిపోయిన జనాన్ని శాంతపరుస్తూ "ఆగండి తొందరపడకండి !" "ఒరే కొండయ్యా ఏమిటా ? అది ? చెప్తుంటే వినవూ" "నిజం తేలేదాకా శాంతంగా వుండండి!" ఈలాంటివి. భూదేవికి దెబ్బ తగలగానే ఈగోలంతా వున్నట్లుండి ఒక్కసారిగా ఆగిపోయింది. ఒక్కక్షణం అంతా నిశ్శబ్దం. పోలీసు విజిల్స్. "పోలీస్ పోలీస్" అని కొన్ని గొంతులు. తరువాత పోలీసువారి బెదిరింపులు— "ఎయ్ వెళ్లండి వెళ్లండి". భూదేవి విన్నది. పోలీసులొచ్చారని తెలుసుకుంది. కంగారుపడుతూంది.... పెద్దవాడు విజయవంతంగా ఆ మై వైపు మూవాడు)

భూదేవి

పోలీసుల్ని పిలిపించావా రాత్రి?

పెద్దాడు

(పెద్దగా నవ్వి) ఇక వెళ్లి కాపాడుకో సి బిడ్డలను. తెలివితక్కువగా ప్రవర్తించారా నిలువునా పలపల రాలిపోతాడు. ...

(మళ్లీనవ్వి రేడియో ను రెక్కిస్తాడు)

భూదేవి

ఆఁ... ఒక్కే...ఒక్కే... (గబగబ మెట్లెక్కి వెళ్తుంది. టపటప తుపాకులు పేలిన చప్పుడు. ఒక్కక్షణం ఆగి పరుగెత్తింది. భూదేవి.....శాస్త్రి మళ్లీ రేడియో తిప్పాడు. రేడియోలో తుపాకుల కాల్పులు, హాహాకారాలు. అప్పుడప్పుడు "అమ్మా, అన్నయ్యా ఒదినా" అని సమత అరుపులు....)

భూదేవి

(కఠం) ఆగండర్రా! నా బిడ్డల్ని చంపకండర్రా!

(ఇక్కడ)

పెద్దాడు

శాస్త్రిగారూ! కానీండి. సమయం మించిపోతుంది. తర్వాత విచారిస్తాం. దింపండి- గదిని కిందికి దింపండి.

శాస్త్రి

(ఒక కాగితాన్ని పెద్దాడిముందుపెట్టి) సంతకం చేయండి...

పెద్దాడు

శాస్త్రి! ఇన్నాళ్లూ చేసిన కృషంతా బూదిపాలవుతుంది. సాధించటానికిదా సమయం!

(తుపాకి కాల్పులు కేకలు వినబడుతూనే వున్నాయి.)

భూదేవి

(ఉబగబ మెట్లుదిగి వచ్చింది పెద్దాడి దగ్గరకు) పెద్దాడా! ఆపరా! యీ అన్యాయపు కాల్పులు ఆపరా! నాయనా! నామాట వినరా! ఈ మహాపాతకాన్నిందుకురా మనవెత్తినకట్టుకోటం, మన బిడ్డలురావాళ్లు! అమాయకులు. నీకోసం వాళ్లరక్తాన్ని ధార పోశారు! నీకు చాకిరి చేశాడు. లాభాలు సంపాయించిపెట్టారు, వాళ్ళతాతలు ముత్తాతలు మనపంచలో బిడ్డల్లా పెరిగారురా తండ్రీ!

పెద్దాడు

అమ్మా! ఈ ఆడంగి ఏడుపులు నాదగ్గరేం లాభంలేదు. ఫ్యాక్టరీ పడగొడుతారూ! పడగొట్టనీ-

భూదేవి

శాస్త్రిగారూ! మీరన్నా చెప్పరూ! అన్యాయంగా అనవసరంగా ఎన్ని అమాయక ప్రాణాలు బలి అవ్వతున్నాయి! ఆపండి- మనలో తకరార్లు మనమే తీర్చుకుందా. మధ్య యీ పోలీసుల కాల్పులు ఎందుకు చెప్పండి? శాస్త్రిగారు! ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి? మిమ్మల్నెంత గౌరవంగా చూచారో నా బిడ్డలు. మీకు కరువురోజుల్లోకూడా తిండిగింజలిచ్చారు. దొడ్లోకాచిన కూరగాయలు ప్రేమతొడ్డి, మీరు గొప్పవారని. విజ్ఞాని అని తీసుకొచ్చి సమర్పించారు, ఈనాడు మీరే వాళ్ల ప్రాణాలు తీస్తారా?

(మళ్లా కాల్పులు ప్రారంభం. సమత అమ్మా అని కేక)

భూదేవి

తల్లీ ! (పరుగెత్తింది. ఎదురుగా శాంతి వచ్చింది.)

శాంతి

అత్తయ్యా ! నమతకు మెబ్బతగిలింద త్తయ్యా !

(భూదేవి పరుగెత్తి వెళ్లింది. శాంతి నాన్నదగ్గరకు వచ్చింది.)

శాంతి

నాన్నా ! నాన్నా ! ఆపండి నాన్నా ! ఈ కాల్పులు ఆపలడి !

శాస్త్రి

శాంతీ ! నువ్వెళ్లు... ఇంటికి వెళ్లు...

శాంతి

వెళ్లను ! వీళ్ళతోపాటే వ్రుంటాను.

శాస్త్రి

శాంతీ వెళ్తావా వెళ్లవా ?

శాంతి

నాన్నా ! ఒక్కసారి గుర్తు మెచ్చుకోనాన్నా ! అన్నయ్య ఎలా చచ్చిపోయాడో- ఎంత బాధపడ్డాడో- విష బాంబుకు ఎలా బలి అయ్యాడో- అప్పుడు అమ్మా నువ్వూ కొన్ని నెలలు ఎలా కుంగి కుమిలి కృశించారో ! నాన్నా ! నువ్వు నీ విజ్ఞానాన్నంతా వెచ్చించి యీ బాంబు సృష్టించావు. నీ బిడ్డలాటి బిడ్డలు ఎందరు బలిఅవు తారో- అమ్మలాంటి అమ్మలెందరు కుమిలిపోతారో- ఎందరునిన్ను, నీ వంశాన్ని శపిస్తారో- నాన్నా-

పెద్దాయన

శాంతీ!

శాస్త్రి

శాంతీ! శాంతీ! అవునమ్మా! అన్నయ్య చచ్చిపోయాడమ్మా! విషవాయువు పీలుస్తూ- సరకం అనుభవిస్తూ- అన్నాయంగా పోయాడు తల్లీ! ...శాంతీ

పెద్దాయన

శాస్త్రిగారూ! ఏమిటీ వెర్రి! ఏడుస్తూ కూచోటానికి కిదా సమయం.

శాంతి

ఏడవకుండా నీలానవ్వుతూండడానికి మేమేం రాక్షసులమూ ఛీ! నీ బ్రతుకు చెడ! అత్తయ్య కడుపు చెడబుట్టావు. ఆ తల్లి కడుపులో నీలాంటి-

పెద్దాయన

ఏయ్ (లాగి గెంటాడు)

శాస్త్రి

శాంతీ!

పెద్దాయన

శాస్త్రీ దింపు గదిని...

శాస్త్రి

దింపను!

పెద్దాయన

ఆఁ...

శాస్త్రి

తల్లీ శాంతీ! పాపినమ్మా! మహాపాపిని మేధస్సును దుర్వి

నియోగం చేశాను తల్లీ! మూడు సంవత్సరాలు కృషిచేసి మానవు
లను చంపటానికి సులభమార్గం కనిపెట్టానమ్మా! అయ్యయ్యో
విజ్ఞానం నన్ను వెక్కిరిస్తూంది తల్లీ!

పెద్దాడు

శాస్త్రీ గదిని కిందికి దిగుతావా లేదా!

శాస్త్రి

లేదు!

పెద్దాడు

పోనీ ఏలా దింపాలా చెప్పు... ఎక్కడుంది దాని కిటుకు?

శాస్త్రి

చెప్పను...

పెద్దాడు

చెప్పకుంటే నువ్వూ నీ విజ్ఞానం నీ శాంతి అందరూ నాశనమై
పోతారు...

భూదేవి

(ఇంతలో గబగబ దిగిపచ్చింది. అంతా రక్తమయంగావుంది. తెల్లటి
చీర పూర్తిగా రక్తంలో ముంచి ఎత్తినట్లుంది. కళ్లు నిప్పులు చెరుగుతూన్నాయి!
ముఖం ఎర్రబారింది. చేతిలో తుపాకి వుంది.) కాకుసుడా! ఆపుతావా
లేదా యీ కాల్పులు!

పెద్దాడు

ఆపను. శాస్త్రీ! (బల్లమీదవున్న బాంబు చేతికి తీసుకొన్నాడు.
గోడలోవున్న ఒక స్విచ్ నొక్కాడు. గొంతులోవున్న తలుపు తెరుచుకుంది.
శాస్త్రీ! వస్తావా! ఇక్కడేచస్తావా!

(వెళ్లబోతున్నాడు.)

భూదేవి

(వణికిపోతూ) పెద్దాడా! (తుపాకి పేల్చింది. పెద్దాడు దెబ్బ తిన్నాడు. రెండవసారి పేల్చింది. గురితప్పి అక్కడున్న సామగ్రికి తగిలింది. నిప్పంటుకుంది.)

శాస్త్రి

(కంగారుగా) వెళ్లండి...తల్లీ, అందరూ వెళ్ళండి. ఇక కొద్ది నేపటిలో ఆ బాంబు పేలుతుంది. ఫ్యాక్టరీ అంతా కూలిపోతుంది. వెళ్లండి. భూదేవీ! (కాళ్లట్టుకున్నాడు) వెళ్ళండి...

శాంతి

నాన్నా!

శాస్త్రి

నేను యిలాగే నశించాలిలేమ్మా! ఇదిగో - యీ కాగితాలు తీసుకెళ్లు. ఈ బాంబు చేయటానికి వుపయోగించిన విజ్ఞానం, శక్తి, మానవకళ్యాణానికి, సుఖానికి వుపయోగించవచ్చు. ముందుతరంవాళ్లు వుపయోగించుకుంటారు. భద్రంగా దాచు. వెళ్ళమ్మా... వెళ్లండి. (మైక్‌లాంటిది అందుకొని) అందరూ వెళ్లండి. పోలీసులు అందరూ వెళ్లండి. ఇది పింగాణీ ఫ్యాక్టరీ కాదు. బాంబుల ఫ్యాక్టరీ. బాంబుపేలి అంతా కూలిపోతుంది. వెళ్లండి. వెళ్లండి... అందరూ వెళ్లండి. (అని అరిచి చెబుతున్నాడు.)

(భూదేవి శాంతి వెళ్లారు. పెద్దాడు మూలుగుతున్నాడు. నిప్పు గదంతా అలముకొంటూంది. బాంబు పేలింది.)

(ఫ్యాక్టరీ కూలిపోవడం నీడలో చూపండి. అట్టముక్కలతో ఫ్యాక్టరీలాంటిది చేసి లోపల ఒక టపాయికాయిపెట్టి పేల్చండి. తెల్లటితెర వెనకపెట్టి నీడను

పెద్దదిచేస్తే ఫ్యాక్టరీ పేలినట్లనిపిస్తుంది. తదనుగుణ్యమైన శబ్దాలు కల్పించటానికి యత్నించండి.)

(తెల్లటి తెరవెనుక మంటలగుపిస్తూనే వున్నాయి. కూలిపోయిన ఫ్యాక్టరీ కనుపిస్తూంది. చిన్నవాడు తలకు కట్టుకట్టుకొని, నమతను చేతులమీద మోసుకొచ్చాడు. వెంబడే భూదేవి శాంతి ఇంకా జనం వచ్చారు. అందరూ ఒక్కసారి కాలిపోతూన్న ఫ్యాక్టరీవైపు చూచారు. నమతను కింద పడుకోబెట్టి శైత్యోపచారాలు చేశారు. నమత మెల్లగా కళ్లు తెరిచింది. లేచి కూర్చుంది. జనాన్నంతా ఒక్కసారి కలయచూచింది. బిగించిన పిడికిలితో లేచింది.)

నమత

ఇంతాచూచి ఇంకా వూర్కుంటారా! అరవండ్రా! శాంతి కావాలని అరవండ్రా!

(జనంలో కొందరు అరుస్తారు)

నమత

(అరచని వాళ్లనుద్దేశించి వాళ్లవైపువెళ్లి) శాంతి కావాలని అడగటానికి సిగ్గవ్రా! అరవండి శాంతి కావాలని అడగండి! (అందరూ అరిచారు.)

అమరయ్య

అడగటం కాదు – శాంతిని స్థాపిస్తాం! యుద్ధాలను నిర్మూలిస్తాం!

అందరు

రిజర్వాయరు కడదాం! బంగారు పంటలు పుడ్దిద్దాం! పాడుతూ ఆడుతూ హాయిగా అందరం బతుకుదాం!

—[అయిపోయింది]—

www.vaaradhionline.com

www.vaaradhionline.com



ఆ ప్రేయసి

www.vaaradhionline.com